జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 14 మార్చి 2026 | సంపుటి: 19 | 01 | పేజీలు: 16 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఫల్గుణం, తిథి: ద్వాదశి - 20:45:45 వరకు నక్షత్రం: పునర్వసు - 09:35:50 వరకు కరణం: బవ - 09:38:55 వరకు, బాల: వ - 20:45:45 వరకు పక్షం: శుక్ల యోగం: సౌభాగ్య - 17:01:49 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

**డిమాండ్లతో కూడిన నోటీస్ ఇచ్చిన జేఏసీ**

హైదరాబాద్,మార్చి13(ప్రజాజ్యోతి): తెలంగాణ ఆర్టీసీలో మరోసారి సమ్మె సైరన్ మోగింది. టీజీఎస్ ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. శుక్రవారం నాడు బస్ భవన్‌లో ఆర్టీసీ ఉన్నతాధికారులకు జేఏసీ నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. అనంతరం లేబర్ కమిషనర్ కార్యాలయంలో సమ్మె నోటీసు

మిగతా1 2లో..

### భారీ జీఎస్టీ కుంభకోణం బట్టబయలు

**రూ.84.15కోట్ల మోసం జరిగినట్లు గుర్తింపు**

హైదరాబాద్,మార్చి13(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ భారీ జీఎస్టీ కుంభకోణాన్ని బయటపెట్టింది. సుమారు రూ.84.15 కోట్ల విలువైన ఐటీసీ మోసం జరిగినట్లు గుర్తించింది. ప్రధాన నిందితుడు,

మిగతా 2లో..



# మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం

**20 టిఎంసిల గోదావరి జలాలు తరలిస్తాం**

- అద్భుత నగరాన్ని కాపాడుకునే బాధ్యత మనది
- ఎవరు సూచనలు ఇచ్చినా తీసుకునేందుకు సిద్ధం
- వరదలు వస్తే ప్రజలు నిరాశ్రయులు అవుతున్నారు
- నదులను ఆక్రమించుకోవడం వల్లనే వరదలు
- మూసీ ప్రాజెక్టును విమర్శిస్తున్న వారు అక్కడ ఉండగలరా?
- మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి13(ప్రజాజ్యోతి): మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విదేశాల్లో పలు నదులను సందర్శించి అధ్యయనం చేశారని, ఇప్పటికీ బృహత్కార్యాచరణ చేపట్టకపోతే భవిష్యత్ తరాలు క్షమించవన్నారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండేళ్లుగా నిపుణులు, అధికారులతో క్షుణ్ణంగా ప్రతి అంశం పరిశీలించామని చెప్పారు. నిజాంలు, బ్రిటీషర్లు సికింద్రాబాద్ నగరాన్ని నిర్మించారు. ఈసీ, మూసీ వరదల నియంత్రణకు మిగతా 12లో..




# ఇరాన్ వ్యూహాత్మక అడుగులు

- అమెరికాపై పట్టుకు వేగంగా కదులుతున్న పావులు
- గల్ఫ్ దేశాలకు ప్రాణసంకటంగా ఇరాన్ దాడులు
- కూలిన అమెరికా ఈప్యూయలింగ్ విమానం
- ఇరాక్‌లో కూలినట్లు ప్రకటించిన అమెరికా

**తామే కూల్చామన్న ఇరాక్ రెబల్స్.. తోసిపుచ్చిన అగ్రరాజ్యం**

న్యూఢిల్లీ,మార్చి13(ప్రజాజ్యోతి): అమెరికా, ఇజ్రాయిల్ కలసి చేస్తున్న యుద్ధంతో ఇప్పుడు ప్రపంచం యావత్తూ అతలాకుతలం అవుతోంది. ప్రధానంగా ఇంధన సంక్షోభంలోకి నెట్టబడ్డాయి. ఈ యుద్ధం నుంచి వెన్నక్కి తగ్గలేక, ముందుకు వెళ్లలేక గింజుకుంటున్నాయి. ఈ యుద్ధంతో ఇజ్రాయిల్ పెద్దగా నష్టపోకున్నా, అమెరికా మాత్రం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. అలాగే ఇరాన్‌ను దెబ్బతీయాలన్న లక్ష్యం నెరవేరలేదు. అంతేగాకుండా ప్రజల మద్దతుతో ఇరాన్ మరింత బలంగా దాడులను తిప్పికొట్టడానికి సిద్ధం అవుతోంది. ఇది ఓ రకంగా అమెరికాకు పెద్ద నష్టం కానుంది. రష్యా ఉక్రెయిన్‌పై మిగతా 2లో..

## అమెరికా సుప్రీం లీడర్‌కు గాయాలు

- గుర్తు పట్టలేనంతగా గాయాలయ్యాయన్న అమెరికా
- అమెరికా విమాన వాహకనౌక అబ్రహం లింకన్‌పై దాడి
- ప్రకటించిన ఇరాన్.. తిప్పి కొట్టిన అమెరికా
- ఒమన్ సోహార్ నగరంలో డ్రోన్ దాడి

వాషింగ్టన్,మార్చి13(ప్రజాజ్యోతి): అమెరికా, ఇజ్రాయెల్‌లపై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ నూతన సుప్రీం లీడర్ ఆయతుల్లా మొజ్తాబా ఖమేనీ ప్రకటించిన నేపథ్యంలో అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కీలక వ్యాఖ్యలు చేశారు. సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ తీవ్రంగా గాయపడ్డారని, గుర్తుపట్టలేని విధంగా మారినట్లు భావిస్తున్నామన్నారు. అయితే, వీటికి సంబంధించి ఎటువంటి ఆధారాలు చూపించలేదు. పెంటగాన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన.. ఇరాన్ అణ్వాయుధ మిగతా 2లో..

## మూసీ ప్రక్షాళనకు ముందే పేదలను ఖాళీ చేయిస్తారా

- మూసీ పేరిట రేవంత్ లూటిఫికేషన్‌కు వ్యతిరేకం
- సిఎం రేవంత్‌కు హరీష్ రావు ప్రశ్నలు

హైదరాబాద్,మార్చి13(ప్రజాజ్యోతి): బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు మూసి బ్యూటిఫికేషన్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 8 సూటి ప్రశ్నలు సంధించారు. వీటికి సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి మూసి బ్యూటిఫికేషన్‌పై ప్రెజంటేషన్ ఇస్తున్న సందర్భంగా మొదట తన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలన్నారు. మూసీ మిగతా 12లో..

## మూసీ ప్రక్షాళలను ఎప్పుడూ వ్యతిరేకించలే

- ఇళ్లను కూలగొట్టడంపైనే మా అభ్యంతరం
- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు

హైదరాబాద్,మార్చి13(ప్రజాజ్యోతి): మూసీ ప్రాజెక్ట్‌పై బీజేపీకి వ్యతిరేకత లేదని.. కాని పేదల ఇళ్లు కూల్చడాన్ని మాత్రం వ్యతిరేకిస్తామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా రాంచందర్ రావు శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడారు. మూసీపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పట్ల బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మిగతా 2లో..

**భారతి బిల్డర్స్ సంస్థకు రూ. 4,74,17,729కోట్ల**

# భారీ జరిమానా

- చట్టవ్యతిరేక ప్రీ-లాంచ్ స్కీమ్ పేరుతో డబ్బు వసూలు
- పలు నిబంధనలు ఉల్లంఘన కారణంగా డిఫాల్టర్ ప్రమోటర్‌గా ప్రకటన
- కొనుగోలుదారులకు 60 రోజుల్లో నగదు వాపసు చేయాలని ఆదేశాలు
- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రెరా అథారిటీ



హైదరాబాద్,మార్చి13(ప్రజాజ్యోతి): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కొంపల్లిలోని 'భారతీ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్' ప్రాజెక్టుకు సంబంధించి భారతీ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ కఠిన చర్యలు తీసుకుంది. కొనుగోలుదారులు దాఖలు చేసిన ఫిర్యాదులను విచారించిన అథారిటీ, బిల్డర్ తీరును తీవ్రంగా తప్పుబట్టింది. 2021లో ప్రీ-లాంచ్ ఆఫర్ల ద్వారా కొనుగోలుదారుల నుండి భారీ మొత్తంలో నిధులు వసూలు చేసిన ప్రమోటర్, 24 నెలల్లో ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చి విఫలమయ్యారు. కనీస చట్టబద్ధమైన అనుమతులు గానీ, రెరా రిజిస్ట్రేషన్ గానీ లేకుండానే నిధులు సేకరించడం మరియు ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై అథారిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. క్రమంలో, ప్రాజెక్టు పూర్తి అయ్యే సూచనలు కనిపించని నేపథ్యంలో, కొనుగోలుదారులు ఆ ప్రాజెక్టులో కొనసాగాల్సిన మిగతా 12లో..

**గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరా**

ఇక్కట్లు లేకుండా.. బ్లాక్ మార్కెట్ జరక్కుండా చర్యలు

పెట్రో డీలర్లతో సిఎస్ రామకృష్ణారావు సమీక్ష 12లో

## నేటినుంచి పదో తరగతి పరీక్షలు

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- హాల్ టిక్కెట్ చూపిస్తే ఉచిత బస్సు ప్రయాణం
- సకాలంలో సెంటర్‌కు చేరుకోవాలన్న అధికారులు



హైదరాబాద్,మార్చి13(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ భారీగా ఏర్పాట్లు చేసింది. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. హాల్ టిక్కెట్ చూపిస్తే దిగాల్సిన చోటు వరకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తారు. ఇకపోతే పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అధికారులు సూచించారు. ఐదు నిముషాల ఆలస్యాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, మిగతా 2లో..

## హైదరాబాద్ వాసులకు మరో అర్బన్ పార్క్

- గుర్రంగూడ అటవీ భూములను రిజర్వ్ ఫారెస్ట్‌గా గుర్తింపు
- ఉత్తర్వుల జారీచేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,మార్చి13(ప్రజాజ్యోతి): నగరవాసులకు ప్రభుత్వం ఓ తీపి కబురు అందించింది. నగర శివార్లలో మరో భారీ పచ్చని ప్రదేశం 'అర్బన్ ఫారెస్ట్ పార్క్' రూపంలో అందుబాటులోకి రానుంది.

మిగతా 12లో..

## ట్రిపుల్ ఐటి ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

**మార్చి 16న నోటిఫికేషన్**

**18 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ**


నిర్మల్,మార్చి13(ప్రజాజ్యోతి): తెలంగాణలోని రాజీవ్ గాంధీ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని బాసర, మహబూబ్‌నగర్ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదలైంది. ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్

మిగతా 12లో..

# గ్యాస్ కొరత లేదు

- గ్యాస్ సరఫరాపై భయాందోళనకు గురి కావొద్దు
- బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత లేదు
- అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు
- జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చెయండి
- గ్యాస్ కొరతపై జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలి
- సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలను నమ్మవద్దు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ

**కలెక్టర్లు, ఎస్పి, పోలీస్ కమిషనర్లతో ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్**



హైదరాబాద్,మార్చి13(ప్రజాజ్యోతి): అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మిగతా 12లో..

# సంపాదకీయం

## రాహుల్.. అపరిపక్వ విపక్షనేత !

భారత ప్రజాస్వామ్యంలో విపక్ష నేత అంటే బురదజల్లే నేత అని అర్థం రూఢి అవుతోంది. అధికారంలో ఏ పార్టీ ఉన్నా విపక్షంలో ఉన్నవారు నాలుగు రాళ్లు వేయడం, ఇంత బురద జల్లడం, ప్రభుత్వం ఏం చెబుతుందో తెలుసుకోకుండానే సభనుంచి నిష్క్రమించడం పరిపాటిగా మారింది. సరిగ్గా లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ ఇప్పుడు అదే పాత్రలో ఒదిగి పోయారు. పశ్చిమాసియా యుద్ధంతో ప్రపంచమంతా వణుకుతోంది. అమెరికా, ఇజ్రాయిల్ ఆయుధ బలంతో ఇరాన్‌ను ధ్వంసం చేయడం ద్వారా ప్రపంచంలోని మారుమూల పల్లె కూడా ప్రభావితం అవుతోంది. మనవద్ద గ్యాస్, ఇంధన కొరతలను ఎదుర్కొంటున్నాం. ఇదేమీ మోడీ తెచ్చుకున్న విపత్తు కాదు. లేదా కావాలని కోరుకున్నదీ కాదు. అధికారంలో కాంగ్రెస్ ఉండివుంటే ఇంతకన్నా దారుణంగా ఉండేది. ఎందుకంటే బిజెపి అధికారంలోకి వచ్చిన తరవాతనే క్రూడాయిల్ దిగుమతి పెరిగింది. ఇంధన సామర్థ్యం పెరిగింది. దేశంలో రిఫనరీల సామర్థ్యం పెంచి వ్యాపారం చేసుకునే స్థాయికి ఎదగింది. గ్యాస్ అందరికీ అందుబాటులోకి వచ్చింది. మారుమూల పల్లెలకు సైతం గ్యాస్ చేరుతోంది. ఇతర దేశాలకు కూడా ఇంధనం సరఫరా చేసే స్థాయికి భారత్ ఎదిగింది. వివిధ దేశాలతో సత్సంబంధాలే ఇందుకు నిదర్శనం. ఇంత సంక్షోభంలోనూ ఇరాన్ మనపట్ల సానుకూలంగా ఉందంటే, మనం అనుసరిస్తున్న విదేశాంగ విధానమే కారణం. రాహుల్ చెప్పటినట్లు నడుచుకుంటే దేశం ఏనాడో భ్రష్టు పట్టిపోయేది. ఇకపోతే ఈ సంక్షోభంలోనూ మనం బంగ్లాదేశ్‌కు ఇంధనం సరఫరా చేయగలిగాం. అయితే ఇవేవీ గమనించకుండా పార్లమెంటులో రాహుల్ చేసిన ప్రసంగం చిన్నపిల్లవాడికన్నా అధ్వాన్నంగా ఉంది. విపక్షనేతకు సమస్యలు, పరిస్థితులు తెలిసి ఉండాలి. కానీ దేశంలో ప్రస్తుతం నెలకొన్న వంట గ్యాస్ కొరతకు, ఎప్‌స్టిన్ ఫైల్స్‌లో పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి పేరు ఉండడానికి సంబంధం ఉందంటూ విపక్షనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో గురువారం చేసిన ఆరోపణలు ఆయన అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. రాజకీయ పరిపక్వత లేని నేత విపక్ష నేతగా ఉన్నందుకు సిగ్గుపడాలి. పశ్చిమాసియా లో జరుగుతున్న యుద్ధం కారణంగా వంట గ్యాస్ కొరత ఏర్పడింది. అయినా కేంద్రం దానిని మానిటర్ చేస్తోంది. ఇంధన భద్రతపై ప్రభుత్వం రాజీ పడినందువల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని రాహుల్ చేసిన విమర్శలు దేశం పట్ల ఆయనకున్న అవగాహన ఇదేనని అర్థం చేసుకోవాలి. దేశ ఇంధన అవసరాలపై అమెరికా ఆంక్షలు విధించే స్థితికి తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. మనం ఆయిల్‌ను ఎవరి నుంచి కొనుగోలు చేయాలి, గ్యాస్‌ను ఎక్కడి నుంచి తీసుకురావాలి అన్న నిర్ణయాలను అమెరికాకు విడిచిపెట్టాం అనడంలో అర్థం లేదు. విదేశాల నుంచి వాణిజ్యానికి కూడా కొన్ని పరిమితులు ఉంటాయి. రష్యా నుంచి ఆయిల్ కొనాలా, వద్దా అన్నది కూడా వాణిజ్య ఒపపందాలకు ముడిపడి ఉన్న అంశం. ఈ మాత్రం తెలియని వ్యక్తి విపక్ష నేతగా ఎలా ఉంటున్నారో ప్రజలు తెలుసుకోవాలి. ఇకపోతే మాట్లాడేదంతా మాట్లాడిన అన్నా చెల్లెళ్లు రాహుల్, ప్రియాంకలు ప్రభుత్వం సమాధానం ఇచ్చే వరకు వేచి చూడకుండా సభ నుంచి నిష్క్రమించారు. ఇది చాలు..వారు ఎంత చిత్తశుద్ధిగా ఉన్నారో తెలియడానికి. బయటకు వెళ్లి ధర్నాలు చేయడం తప్ప రాహుల్‌కు తెలిసిందేమీ లేదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇరాన్ మన దేశం పట్ల చాలా సానుకూలంగా ఉండడంతో తొలి చమురు నౌక భారత్ చేరుకోగలిగింది. అలాగే రష్యా నుంచి మనం ఇంధన దిగుమతులకు అమెరికా తలూపింది. ఇవన్నీ కూడా విదేశాంగ నీతిలో ఓ భాగం. ఇకపోతే ఈ యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియదు. అందువల్ల దేశంలో ఉన్న ఇంధన వనరులను జాగ్రత్తగా వాడుకోవాల్సిందే. తమ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ అక్రమంగా సాగిస్తున్న యుద్ధానికి సహకరిస్తున్న స్థావరాలను మూసివేయల్సిందిగా పొరుగున గల గల్ఫ్ అరబ్ దేశాలను ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ కోరారు. లేనిపక్షంలో వాటిపై దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఇరాన్ సుప్రీంనేతగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమంపై తీవ్రంగానే స్పందించారు. పూర్తిగా సాధించేవరకు ప్రతీకారానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. కీలకమైన హార్మూజ్ జలసంధిని గురువారం కూడా మూసివేయాలని ఆదేశించారు. ఇంత జరుగుతున్న ట్రంప్ ఇంకా తన వంకర బుద్ధిని మార్చుకోవడం లేదు. ముడి చమురు ధరల కన్నా కూడా ఇస్లామిక్ రిపబ్లిక్ 'దుష్ట సామ్రాజ్యాన్ని' నిలువరించడమే తమకు మరింత ముఖ్యమని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గాన్ని బయటపెడుతున్నాయి. చమురు ద్వారా లాభాలు ఆర్జించడం కన్నా ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా అడ్డుకోవాలన్నదే ప్రాధాన్యత అని చెప్పారు. ఇరాన్ అణుశక్తిని సమకూర్చుకోవడాన్ని అనుమతించేది లేదంటూ వ్యాఖ్యానించారు. 'పని పూర్తి చేయాలని' అమెరికా కృతనిశ్చయంతో ఉన్నదని ట్రంప్ తెలిపారు. యుద్ధంలో సమర్థవంతంగా విజయాన్ని సాధించామని, అయినప్పటికీ సైనిక చర్యలు కొనసాగుతాయని ఆయన అన్నారు. అయితే తాను ఎప్పుడు అనుకుంటే అప్పుడే యుద్ధం ముగుస్తుం దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనను ఇరాన్ తిప్పికొట్టింది. యుద్ధం ముగింపుపై నిర్ణయం తీసుకోవాల్సింది తామేనని స్పష్టం చేసింది. యుద్ధాన్ని ముగించేందుకు మూడు షరతులు విధించింది. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, చట్టబద్ధమైన హక్కులను గుర్తించాలని, నష్టపరిహారం చెల్లించా లని, భవిష్యత్తులో ఎలాంటి దురాక్రమణలు జరగకుండా అంతర్జాతీయ సమాజం హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆ మూడు షరతులు నెరవేరుస్తామని హామీ ఇస్తేనే యుద్ధాన్ని ముగిస్తామని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అందువల్ల ఇప్పట్లో అ కుంపటి చల్లారదని తేలిపోయింది. మనవరకు మనం ఇంధన అవసరాలు తీర్చుకోవడం ముఖ్యం. దేశంలో ఇంధన సంక్షోభ పెచ్చరిల్లుతున్న సమయంలో భారత్‌కు పెద్ద ఊరట లభించింది. భారత్ పతాకంతో ఉన్న నౌకలను హర్మూజ్ జలసంధిని దాటేందుకు ఇరాన్ అనుమతించింది. భారత్, ఇరాన్ విదేశాంగ మంత్రులు జైశంకర్, అబ్బాస్ అరాగ్చీ ఫోన్లో మాట్లాడిన అనంతరం మన దేశానికి ఈ ఉపశమనం దక్కింది. పుష్పక్, పరిమళ్ అనే రెండు భారతీయ నౌకలు క్షేమంగా హర్మూజ్ జలసంధిని దాటాయి. ఇంకా ఇలాంటి ప్రయత్నాలు ఉండనున్నాయి. ఇది ఓ రకంగా మనం అనుసరిస్తున్న విదేశాంగ విధాన విజయానికి సూచిక.

## అమెరికా సుప్రీం లీడర్‌కు గాయాలు

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమాన్ని అంతం చేయడంపైనే అధ్యక్షుడు ట్రంప్ దృష్టి పెట్టారని అన్నారు. ఇరాన్ అణ్వాయుధాల కార్యక్రమం ముగింపే తమ ప్రధాన లక్ష్యమని అమెరికా రక్షణ మంత్రి పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌తో కలిసి ఇప్పటివరకు 15వేల లక్ష్యాలపై దాడులు చేశామన్నారు. మిగతా అన్ని స్థావరాలను ధ్వంసం చేయాలని యోచిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో దాడులు మరింత తీవ్రంగా ఉంటాయన్నారు. ప్రాథమిక పాఠశాలపై ఎలా దాడి జరిగిందని అడిగిన ప్రశ్నకు సమాధానం దాటవేసిన పీట్ హెగ్సెత్.. అమెరికా ఎన్నడూ పౌరులను లక్ష్యంగా చేసుకోదన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు జరిపేందుకు అమెరికా సెంట్రల్ కమాండ్‌తో సంబంధం లేని ఓ అధికారిని నియమించామన్నారు. వాస్తవాలను తెలుసుకున్న తర్వాత.. ఆ వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. అమెరికా విమాన వాహకనౌక అబ్రహం లింకన్‌పై దాడి చేశామని ఇరాన్ ప్రకటించింది. తమ బాలిస్టిక్ క్షిపణులు ఈ యుద్ధ విమానాన్ని ఢీకొట్టాయని వెల్లడించింది. దాంతో అది పనిచేయడం లేదని, గల్ఫ్ జలాల నుంచి వెనక్కి తగ్గిందని పేర్కొంది. అయితే అమెరికా ఈ ప్రకటనను తోసిపుచ్చింది. ఇరాన్‌పై అమెరికా చేస్తోన్న 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'కి ఈ నౌక మద్దతు ఇస్తూనే ఉందంటూ ఇరాన్ ప్రకటనలను ఖండించింది. ఈమేరకు అమెరికా సెంట్రల్ కమాండ్ 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టింది. అమెరికా మీడియా కథనాల ప్రకారం.. అబ్రహం లింకన్‌కు అతిదగ్గరగా ఓ ఇరాన్ పడవ వచ్చింది. దానిని గుర్తించిన అమెరికా దళాలు కాల్పులు జరిపాయి. అయితే ఈ ఘటనలో యూఎస్ నౌక దెబ్బతిన్నదా, లేదా అని మాత్రం పేర్కొనలేదు. ఇక, ఇరాన్‌తో యుద్ధం ప్రారంభం కావడానికి ముందు ట్రంప్ సేనలు దీనిని దక్షిణ చైనా సముద్రం నుంచి పశ్చిమాసియాకు తరలించాయి. ఇందులో ఎనిమిది స్క్వాడ్రన్ల యుద్ధ విమానాలు ఉంటాయి. అబ్రహం లింకన్‌పై దాడి చేశామని ఇరాన్ ప్రకటించడం ఇదే తొలిసారి కాదు. యుద్ధం ప్రారంభమైన మూడు రోజుల తర్వాత నాలుగు క్షిపణులతో దాడి చేశామని చేసిన ప్రకటన కలకలం సృష్టించింది. అయితే ఆ ప్రకటనలో నిజం లేదని అప్పుడు కూడా అమెరికా తోసిపుచ్చింది. ఇరాన్ వద్ద భారీస్థాయిలో హైపర్‌సోనిక్, నౌకా విధ్వంసక క్షిపణులు ఉన్నప్పటికీ అవి అమెరికన్ విమాన వాహక నౌకను తాకడం దాదాపుగా అసాధ్యమనే చెబుతుంటారు. విమాన వాహక నౌక ప్రధాన బలం దాని మీద ఉండే యుద్ధ విమానాలే. యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌పై ఎఫ్/ఏ-18 సూపర్ హార్నెట్, ఎఫ్-35సి స్టెల్త్ యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, డ్రోన్లు సహా అనేక విమానాలు ఉన్నాయి. ఇవి శత్రువుపై దాడి చేయడంతోపాటు విమాన వాహకనౌకను రక్షించే సామర్థ్యాన్ని కలిగిఉన్నాయి. పోరు సమయంలో విమాన వాహక నౌక సాగరంలో స్థిరంగా ఉండదు. గంటకు 60 కిలోమీటర్ల వేగంతో కదులుతుంటుంది. రియల్‌టైమ్ ఉపగ్రహ నెట్‌వర్క్ లేకుండా దీని జాడను ఎప్పటికప్పుడు పసిగట్టడం కష్టం. యూఎస్ఎస్ అబ్రహం లింకన్ ప్రస్తుతం అరేబియా సముద్రంలో.. ఇరాన్ తీరానికి దూరంలో వ్యూహాత్మక ప్రదేశంలో సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ సమీపంలో మోహరించిన అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ లో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. 'జెరాల్డ్‌లోని లాండ్రీ ప్రదేశాల్లో ఈ మంటలు చెలరేగాయి. అయితే అందుకు యుద్ధం కారణం కాదు. ఆ మంటలను ఆర్పేశాం. నౌకలోని ప్రొపల్షన్ ప్లాంట్‌కు ఎలాంటి డ్యామేజ్ జరగలేదు. గాయపడిన ఇద్దరు నావికులకు చికిత్స అందుతోంది. వారి ఆరోగ్యం నిలకడగా ఉంది. ఈ నౌక ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో భాగంగా ఎర్రసముద్రంలో తన సహకారాన్ని కొనసాగిస్తోందని సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఒమన్‌లోని సోహార్ నగరంలో జరిగిన డ్రోన్ దాడిలో ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. మరో 11 మందికి గాయాలు కాగా.. వీరిలో 10 మంది భారతీయులేనని సమాచారం. ఐదుగురు ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నారని భారత విదేశాంగ వెల్లడించింది. వీరిలో ఎవరికీ ప్రాణాపాయం లేదని పేర్కొంది. మిగతా బాధితులు డిశ్చార్జి అయినట్లు తెలిపింది. సంబంధిత కంపెనీతోపాటు స్థానిక అధికారులతో టచ్‌లో ఉన్నామని, వారికి అవసరమైన సాయం అందిస్తున్నామని తెలిపింది. యుద్ధం మొదలైన తర్వాత పశ్చిమాసియా నుంచి 1.50లక్షల మంది స్వదేశానికి వచ్చినట్లు భారత విదేశాంగ శాఖ సంయుక్త కార్యదర్శి (గల్ఫ్ విభాగం) అసీం మహాజన్ వెల్లడించారు. డ్రోన్ దాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం ఆయన తెలపలేదు. ఒమన్ న్యూస్ ఏజెన్సీ ప్రకారం.. సోహార్‌లో రెండు డ్రోన్ దాడులు జరిగాయి. ఇందులో ఒకటి అల్ అవీ ఇండస్ట్రియల్ జోన్‌ను తాకింది. ఇక్కడ పనిచేసే ప్రవాసుల్లో ఇద్దరు మృతిచెందినట్లు పేర్కొంది. తాజా ఘటనతో పశ్చిమాసియా ఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల సంఖ్య ఐదుకి చేరినట్లయ్యింది. అయితే, ఒమన్‌లో మాత్రం ఇదే తొలిసారి. అంతకుముందు మర్చంట్ నౌకల్లో జరిగిన దాడుల్లో ముగ్గురు భారతీయులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

## తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చారు. ఆర్టీసీ సమ్మె తేదీపై 14 రోజుల తరువాత నిర్ణయం తీసుకుంటామని.. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్లడం ఖాయమని జేఏసీ నేతలు తేల్చి చెప్పారు. తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే చేపట్టాలన్నారు. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలి. మహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.350 కోట్లు కోత లేకుండా ఇవ్వాలి. పాత బకాయిలు రూ.2,500 కోట్లు వెంటనే విడుదల చేయాలి. ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి. అన్ని కేటగిరీల్లో పనిచేసే ఉద్యోగులపై అధిక పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

## భారీ జీఎస్టీ కుంభకోణం బట్టబయలు

మొదటిపేజీ తరువాయి..

ఎస్‌కేజీ ట్రేడింగ్ కంపెనీ ప్రొప్రైటర్ సందీప్‌ను అధికారులు అరెస్టు చేశారు. నిందితుడు నకిలీ ఇన్వాయిస్‌ల ద్వారా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందినట్లు గుర్తించారు. సందీప్‌కు సంబంధమున్న ఇతర సంస్థల్లోనూ అక్రమాలు జరిగినట్లు తేలింది. ఈక్రమంలో వాటి రిజిస్ట్రేషన్లను అధికారులు రద్దు చేశారు. సందీప్‌ను జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

# ఇరాన్ వ్యూహాత్మక అడుగులు



మొదటిపేజీ తరువాయి..

యుద్ధం చేసి కాళ్లూచేతులు కాల్చుకుంటోంది. ఇప్పుడు అమెరికాదీ అదే పరిస్థితి. ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ ప్రస్తుత హెచ్చరికలు అమెరికాకు గుణపాఠం కావాలి. అమెరికా, ఇజ్రాయెల్... ఇరాన్‌ల మధ్య యుద్ధం తీవ్రస్థాయి ప్రాదేశిక రాజకీయ సంక్షోభంగా మారింది. ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకూ, సముద్ర రవాణా మార్గాలకూ, అంతర్జాతీయ ఇంధన మార్కెట్లకూ విస్తరించడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధ వద్ద ఇరాన్ పట్టుతో ప్రపంచ దేశాలకు గమ్యం లేకుండా పోయింది. ఈ పరిస్థితిని అమెరికా అర్థం చేసుకునే స్థితిలో లేదు. ఇరాన్ అధినాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీని అమెరికా, ఇజ్రాయెల్‌లు హతమార్చడం ద్వారా ప్రత్యర్థి దేశపు బలాన్ని అంచనా వేయలేక పోయారు. అధినేతను తొలగిస్తే ఆ దేశాన్ని లొంగదీసుకోవాలన్న ఎత్తుగడలు దెబ్బతిన్నాయి. తమ అధినాయకుడి మరణం లేదా బలిదానం షియా వర్గాన్ని మరింత భీకర ప్రతిఘటనకు పురిగొల్పుతుంది. తమ అధినేత మరణం ప్రజల్లో ప్రతీకారేచ్ఛను పెంచుతుంది. దేశాన్ని బలహీనపరచే బదులు ప్రభుత్వానికి ప్రజల మద్దతును మరింత విస్తృతం చేస్తుంది. సైనిక దాడుల్లో సాధారణ పౌరులు మరణించడం ద్వారా అమెరికా తలనొప్పులు తెచ్చుకుంది. పలుప్రాంతాల్లో ప్రజాగ్రహాన్ని పెంచుతోంది. బాధితుల వివరాలు సామాజిక మాధ్యమాల్లో, పత్రికలూ టీవీ ఛానళ్లలో వేగంగా ప్రసారమవుతూ అంతర్జాతీయ ప్రజాభిప్రాయాన్నీ, దౌత్య సంబంధాలనూ ప్రభావితం చేస్తున్నాయి. మరోవైపు, తనపై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడికి సహకరించిన ఇతర గల్ఫ్ దేశాలపై ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఖతార్, బహ్రెయిన్, కువైట్ తదితరాలపైనా... ముఖ్యంగా అక్కడి అమెరికా సైనిక స్థావరాలపైనా డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. ఇరాన్ నేరుగా అమెరికా భూభాగంపై దాడి చేయలేక పోవచ్చు కానీ, పశ్చిమాసియాలోని అమెరికా సైనిక వసతులను కకావికలం చేయగలదు. అందుకనే గల్ఫ్ దేశాలు ఇప్పుడు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. ఇలా జరుగుతందని అమెరికా ఊహించకపోవడం కూడా యుద్ధ వైఫల్యంగానే భావించాలి. ఓ రకంగా ఇరాన్ తెలివిగా అమెరికాను దెబ్బతీస్తోంది. అనేక గల్ఫ్ దేశాలు తమ విధానాలకు అనుగుణంగా అగ్రరాజ్య స్థావరాలకు ఆతిథ్యమిస్తున్నాయి. ఈ స్థావరాలు పశ్చిమాసియా అంతటా నిఘా కార్యకలాపాలు, నౌకాదళ మోహరింపులు, యుద్ధ విమానాల ప్రయాణాలకు వీలుకల్పిస్తున్నాయి. ప్రస్తుత యుద్ధంలో ఈ స్థావరాలపై ఇరాన్ గురిపెట్టడం ద్వారా అమెరికాను దెబ్బ కొట్టడంలో కృతకృత్యమయ్యిందనే చెప్పాలి. అందుకే ఇరాన్‌పై దాడి ద్వారా అమెరికా సాధించింది సున్నాయే కాక, ఈ యుద్ధంలో విజేత ఇరాన్ అనే చెప్పాలి. ఈ క్రమంలో తటస్థంగా ఉండాలని భావించిన దేశాలు కూడా ఇప్పుడు యుద్ధంలో ఇరుక్కుపోయే పరిస్థితి ఏర్పడింది. ఇంధన సరఫరా గొలుసులకు కేంద్రమైన పశ్చిమాసియా మొదటి నుంచీ అగ్రరాజ్యాల పోటీకి వేదికగా ఉంది. రష్యా, చైనాలకు ఇరాన్‌తో వ్యూహాత్మక సంబంధాలున్నాయి. అవి నేరుగా జోక్యం చేసుకోకున్నా- దౌత్య, ఆర్థిక మద్దతుతో ప్రభావితం చేస్తున్నాయి. హర్మూజ్ జలసంధి ఇరాన్ అదుపులో ఉండటం ఆ దేశానికి వ్యూహాత్మక బలంగా చూడాలి. అదే తమ ట్రంప్ కార్డు అని ఇరాన్ నూతన అధినేత కూడా వ్యాఖ్యానించారు. ఇకపోతే గల్ఫ్ పరిణామాలు భారతదేశంపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతున్నాయి. ఇండియా ముడి చమురు కోసం పశ్చిమాసియాపైనే ఎక్కువగా ఆధారపడుతోంది. హర్మూజ్ జలసంధి ద్వారా నౌకల రాకపోకలకు అంతరాయం కలగడంతో అది భారతదేశ ఇంధన భద్రతను, ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తోంది. అయితే ఇవన్నీ ఇప్పట్లో కలొఇక్కి వస్తాయని అనుకోవడానికి లేదు. ప్రత్యమ్నాయాలు చూసుకోవాల్సిందే. అమెరికా వాయుసేనకు చెందిన రీఫ్యూయలింగ్ విమానం కేసీ-135 ట్యాంకర్ ఉత్తర ఇరాక్‌లో గురువారం కుప్పకూలింది. అయితే ఈ ప్రమాదంలో ఎంతమంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారో అమెరికా అధికారులు ప్రకటించలేదు. సహాయ కార్యక్రమాలు చేపట్టినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై అమెరికా సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. రెండు సైనిక ట్యాంకర్ విమానాలు ల్యాండ్ అవుతుండగా ఈ ఘటన జరిగినట్లు వెల్లడించింది. రెండో విమానం సురక్షితంగా దిగినట్లు పేర్కొంది. మరోవైపు ఇరాక్‌కు చెందిన ఇస్లామిక్ రెసిస్టెన్స్ రెబల్ గ్రూప్ తామే అమెరికా విమానాన్ని కూల్చేసినట్లు ప్రకటించింది. ఈ గ్రూప్ ఇరాన్‌కు అనుకూలంగా పనిచేస్తోంది. ఆ సంస్థ అధికారిక టెలిగ్రామ్ ఛానెల్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. అయితే ఈ ప్రకటనను అమెరికా సెంట్రల్ కమాండ్ తోసిపుచ్చింది. శత్రువుల దాడి లేదా ఫ్రెండ్లీ ఫైర్‌లో ఇది కూలిపోలేదని వెల్లడించింది. ఈ ఘటనలో ఆరుగురు సిబ్బంది చనిపోయినట్లు ఇరాన్ మీడియా చెబుతోంది. కేసీ-135 స్ట్రాటోట్యాంకర్‌లో కనీసం ముగ్గురు సిబ్బంది ఉండాల్సి ఉంటుంది. వీరిలో పైలట్, కోపైలట్, ఆపరేటర్ ఉంటారు. వీరితోపాటు నేవిగేటర్, మిషన్ ఆధారంగా అదనపు సిబ్బందిని తరలిస్తుంటారు. ఇరాన్ యుద్ధంలో తీవ్రమైన పనిఒత్తిడి ఉన్న కార్యక్రమం విమానాలకు గాల్లో ఇంధనం నింపడమే. వందల సంఖ్యలో అమెరికా, ఇజ్రాయెల్ విమానాలు దాడులకు వెళుతుండటంతో ట్యాంకర్ విమానాల అవసరాలు గణనీయంగా పెరిగాయి.

## నేటినుంచి పదో తరగతి పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే అన్ని పాఠశాలకు పంపించామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30వరకు ఉంటాయి. పదవ తరగతి పరీక్షల సమయం సమీపిస్తున్న కొద్ది విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. ఒత్తిడిని జయించడానికి విద్యార్థులు ఏకాగ్రతతో ప్రణాళికబద్ధంగా చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారని నిపుణులు సూచిస్తున్నారు. ఇతర ఆలోచనలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పరీక్షల సమయంలో సెల్‌ఫోన్, టీవీ వైపు మనస్సు మరలకుండా చూసుకోవాలి. ప్రతిరోజూ విద్యార్థి ఏర్పాటు చేసుకున్న టైం టేబుల్ ప్రకారం చదువుకోవాల్సి ఉంటుంది. సందేహాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలి. అందుకోసం తరగతి ఉపాధ్యాయులు లేదా, మంచి స్నేహితులు, సీనియర్ల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవాలి. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇంట్లో చక్కటి వాతావరణం కల్పించాలి. విద్యార్థిలో ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు ప్రతిక్షణం కృషి చేయాలి. అవసరమైన ధైర్యం అందివ్వాలి. పిల్లలు ఎక్కువ సమయం చదువుకే కేటాయిస్తారు కనుక వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. సమయానుకూలంగా విద్యార్థికి తగిన పౌష్టికాహారం అందించే ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. సమయానికి తగినంత నిద్రపోయేలా కూడా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేశాం. ఇప్పటికే రెండు ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహించి విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించాం. గణితం, సైన్స్, ఇంగ్లిష్ స్జబెక్టలలో మంచి మార్కులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మార్చి 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలను నిర్వహిస్తున్నాం అని అధికారులు వివరించారు.

## మూసీ ప్రక్షాళనలను ఎప్పుడూ వ్యతిరేకించలే

మొదటిపేజీ తరువాయి..

మూసీ నది పునరుజ్జీవనానికి కానీ.. మూసీ ప్రాజెక్ట్‌ను కానీ బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. మూసీ నది హైదరాబాద్ నగరం నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని.., అందులో స్వచ్ఛమైన నీరు ప్రవహించాలని.. ఆ నీరు రైతులకు సాగునీటి కోసం ఉపయోగపడాలని తమ పార్టీ కోరుకుంటోందని తెలిపారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి కానీ, మంత్రి పొన్నం ప్రభాకర్ కానీ.. బీజేపీపై రకరకాల వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కానీ మూసీ విషయంలో బీజేపీ వైఖరి మొదటి నుంచీ ఒకటేనని గుర్తు చేశారు. మూసీ నది తప్పకుండా పునరుజ్జీవనం కావాలని తమ పార్టీ ఇప్పటికీ చెబుతుందన్నారు. కానీ 'గాంధీ సరోవర్' పేరుతో అక్కడ నివసిస్తున్న పేద, మధ్య తరగతి కుటుంబాల ఇళ్లను కూల్చడం అంగీకారయోగ్యం కాదన్నారన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించిన ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆ ఇళ్లను కూల్చకుండానే మూసీని శుద్ధి చేయవచ్చునన్నారు. సబర్మతి నదిని ఉదాహరణగా తీసుకునే వారు.. ముందుగా అసలు అక్కడ ప్రాజెక్టు ఎలా ఏర్పాటు చేశారో తెలుసుకోవాలంటూ కీలక సూచన చేశారు. ఒకప్పుడు సబర్మతి సైతం మూసీలా కాలుష్యంతో, దుర్వాసనతో ఉండేదని గుర్తుచేశారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. నర్మదా నది నుంచి నీటిని సబర్మతికి మళ్లించి, నదుల అనుసంధానం చేయడం ద్వారా ఆ నదిని శుభ్రపరిచారని చెప్పారు. అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాలను ముందుగా పునరావాసం కల్పించి.. ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు చేపట్టారని గుర్తు చేశారు. సుమారు 4 వేల కుటుంబాలకు ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రజల జీవితం దెబ్బతినకుండా జరిగేదే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలను నిరాశ్రయులను చేయడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అభివృద్ధి పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లు కూల్చడం అన్యాయమన్నారు. గాంధీ సరోవర్ కోసం భూమి అవసరమైతే ప్రాజెక్టును రియలైన్ చేసుకోవచ్చని సూచించారు. ఒక్క ఇల్లు కూడా దెబ్బతినకుండా ప్రణాళిక రూపొందించాలన్నారు. గాంధీ విగ్రహం నిర్మించాలనుకుంటే వెయ్యి అడుగులైనా, రెండువేల అడుగులైనా ఆకాశాన్ని తాకేలా నిర్మించొచ్చని, దానికి బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. కానీ పేదల ఇళ్లు కూల్చి వారి జీవనాధారాన్ని దెబ్బతీస్తే మాత్రం బీజేపీ తప్పకుండా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. ముందుగా మూసీని శుద్ధిచేసి, ఆ తర్వాత అభివృద్ధి పనులు చేపట్టాలని, దానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. దేశంలో గ్యాస్, ఆయిల్, డీజిల్, పెట్రోల్ దొరకవని ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని అన్నారు. రాహుల్ గాంధీ వంటి కాంగ్రెస్ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో యుద్ధాలు, ఉద్రిక్తతలు ఉన్నప్పుడు వాటి ప్రభావం ప్రపంచవ్యాప్తంగా, భారతదేశంపైనా కనిపించవచ్చని, కానీ అదే పేరుతో దేశంలో కొరత వస్తుందని భయాందోళనలు సృష్టించడం సరికాదన్నారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్, ప్రధాని నరేంద్ర మోదీ.. సంబంధిత దేశాల నాయకులతో మాట్లాడి, భారతదేశానికి రావాల్సిన చమురు, గ్యాస్ సరఫరా హోర్ముజ్ జలసంధి ద్వారా అంతరాయం లేకుండా దేశానికి చేరేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. భారతదేశం ఒకే ప్రాంతంపై ఆధారపడదని, దాదాపు 40 శాతం ముడి చమురు ఇతర దేశాల నుంచీ వస్తోందని చెప్పారు.

## 102 అంబులెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోండి



**బెజ్జూర్ మార్చి 13(ప్రజాజ్యోతి) :** గర్భిణీ మహిళలకు ఇంటి నుండి హాస్పిటల్ వరకు సురక్షితంగా 102 అంబులెన్స్ లో సురక్షిత ప్రయాణం.మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 102 అంబులెన్స్ సేవలు ప్రజలకు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయి. ఈ సేవల ద్వారా గర్భిణీ మహిళలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందుతున్నాయి. సంబంధిత పిహెచ్ పరిధిలోని సబ్ సెంటర్ల గ్రామాల్లో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల సహకారంతో గర్భధారణ నెల నుండి ప్రసవం అనంతరం వరకు గర్భిణీ మహిళలను వారి ఇంటి దగ్గర నుంచే హాస్పిటల్‌కు తీసుకెళ్లి, చెకప్ పూర్తయ్యాక మళ్లీ సురక్షితంగా ఇంటి వద్దకు చేర్చడం జరుగుతోంది. అదేవిధంగా స్కానింగ్ అవసరం ఉన్న వారిని, బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ అవసరమైన గర్భిణీ మహిళలను అవసరాన్ని బట్టి బెల్లంపల్లి మరియు మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి కూడా 102 అంబులెన్స్ ద్వారా తరలిస్తున్నారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం పూర్తయ్యాక మదర్ అండ్ బేబీ ఇద్దరినీ సురక్షితంగా వారి నివాస ప్రాంతానికి చేరవేస్తారు .ఈ సేవల ద్వారా ఇప్పటికే ఎంతోమంది లబ్ధి పొందుతున్నారని, మండల ప్రజలందరూ 102 అంబులెన్స్ సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అధికారులు,ఆరోగ్య సిబ్బంది కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో 102 అంబులెన్స్ పైలట్ మాడావితిరుపతి, డిస్టిక్ మేనేజర్ నరేష్ యాదవ్ నిబద్ధతతో సేవలందిస్తూ ప్రజల ప్రశంసలు పొందుతున్నారు.

## భారత జనాభాగణన సందర్భంగా సోమవారం జరిగే ప్రజావాణి రద్దు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెళ్ళడి



**ఖానాపూర్ మార్చు 13 (ప్రజా జ్యోతి) :** భారత జనాభా గణన-2025 సందర్భంగా జిల్లాలో జరిగే మార్చి 16 సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా జిల్లాలోని ప్రజలు గమనించి మెదులుకోవాలని అన్నారు భారత జనాభా గణన 25నిర్వహణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం, హైదరాబాద్‌లోని జనాభా గణన సంచాలకుల కార్యాలయం ఆదేశాల మేరకు జిల్లాలో కీలక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. జనాభా గణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లాలోని తహసిల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు) కోసం ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ఈ నెల 16 నుండి 18 తేదీ వరకు మూడు రోజులపాటు నిర్వహించబడుతుందని తెలిపారు. జనాభా గణనకు సంబంధించిన విధానాలు, సమాచార సేకరణ, పర్యవేక్షణ తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఈ శిక్షణా తరగతులలో సంబంధిత అధికారులందరూ తప్పనిసరిగా పాల్గొనాల్సి ఉన్నందున సోమవారం అనగా మార్చి 16న జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన 'ప్రజావాణి' కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లావాసులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ కోరారు.

## రాగి నాణెన్ని ఆధునిక పద్ధతిలో తొలగింపు

### -డా.నవీన్ ఆడెపు





**మంచిర్యాలప్రతినిధి మార్చి13(ప్రజాజ్యోతి) :**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రాంతానికి చెందిన అయాన్ అనే నాలుగు సంవత్సరాల బాలుడు అనుకోకుండా రాగి నాణెన్ని నోటిలో పెట్టుకొని మింగిన ఘటనతో తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురయ్యారు.బాలుడు నాణెం మింగిన విషయాన్ని గమనించిన మిగతా కుటుంబ సభ్యులు వెంటనే ఆందోళనకు గురై,మంచిర్యాల పట్టణంలోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్‌కు బాలుడిని తీసుకువచ్చారు. ఆసుపత్రికి చేరుకున్న వెంటనే వైద్యులు బాలుడికి అవసరమైన పరీక్షలు నిర్వహించారు.పరీక్షల్లో బాలుడి కడుపులో రాగి నాణెం ఉన్నట్లు గుర్తించారు.దీంతో ఆసుపత్రి వైద్యుడు డా.నవీన్ ఆడెపు తక్షణమే ఎండోస్కోపీ విధానాన్ని ఉపయోగించి నెట్ సహాయంతో బాలుడి కడుపులో ఉన్న రాగి నాణట్న్ని సురక్షితంగా బయటకు తీశారు.ఈప్రక్రియ విజయవంతంగా పూర్తికావడంతో బాలుడి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.బాలుడు ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నాడని వైద్యులు తెలిపారు. బాలుడి తల్లిదండ్రులు డా.నవీన్ ఆడెపుతో పాటుగా ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈసందర్భంగా డా.నవీన్ ఆడెపు మాట్లాడుతూ చిన్న పిల్లలు అనుకోకుండా చిన్న వస్తువులు నోటిలో పెట్టుకునే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.అందుచేత తల్లిదండ్రులు పిల్లల వద్ద చిన్న నాణేలు,బొమ్మల చిన్న భాగాలు వంటి వస్తువులను ఉంచకూడదని సూచించారు. పిల్లల భద్రత కోసం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

## నిరుపేదల సొంతింటి కల సాకారం

- పేదలకు ఇళ్లు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- ఎన్జీఓ కాలనీలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు: అజ్మీరా శ్యామ్ నాయక్



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 13 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లాలోని జిల్లా కేంద్రంలో శుక్రవారం నిరుపేదల సొంతింటి కల సాకారమైంది. ఎన్జీఓ కాలనీలో లబ్ధిదారులు బాలేరావు రేణుక బాయి-భారత్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటిని ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ అబ్దుల్లా, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు రఫ్ఫు, లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం నిర్వహించారు. అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేయ డానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. త్వరలోనే రెండు, మూడు విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోవింద్, ఎన్ఎస్యూఐ జిల్లా నాయకుడు ఆసిఫ్, కాంగ్రెస్ నాయకులు ఎస్కే అసద్, నిఖిల్, తారీక్, రాజేశ్వర్, షఫీ, సఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్పీజీ కొరతపై రాష్ట్ర ప్రభుత్వ యాక్షన్ ప్లాన్‌ను

# కచ్చితంగా అమలు చేయాలి



- మంత్రి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్
- హాజరైన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**ఖానాపూర్ మార్చ్ 13( ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలో ఏర్పడిన ఎల్పీజీ గ్యాస్ కొరత నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై మంత్రిఉత్తమ్ కుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సి ఎస్ ) రామకృష్ణ రావు ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఇంకా జిల్లా ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్పీజీ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలను కట్టడి చేయాలని అధికారులకు సూచించారు.అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా సక్రమంగా జరిగేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని పని చేయాలని, ఎల్పీజీ కొరత నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యాక్షన్ ప్లాన్‌ను కచ్చితంగా అమలు చేయాలని మత్తులో తుమ్మల నాగేశ్వరరావు ఉత్త కుమార్ రెడ్డి సిఎస్ రామకృష్ణలు తెలియ జేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, మాట్లాడుతూ జిల్లా పరిధిలో ఎల్పీజీ పంపిణీ వ్యవస్థపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ వంటి చర్యలను కట్టడి చేయాలని పోలీసు అధికారులకు సూచించారు ఎవరైనా అక్రమంగా ఎల్పీజీ సిలిండర్లను నిల్వ ఉంచడం లేదా అధిక ధరలకు విక్రయించడం వంటి కార్యకలాపాలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు.

## పేదల సొంతింటి కల నెరవే ర్చడమే ప్రభుత్వ లక్ష్యం







**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 13, (ప్రజా జ్యోతి) :** అర్హులైన ప్రతి పేదవాడికి సొం తింటి కల నెరవేర్చడమే లక్ష్య మని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం పట్టణం లోని హమాలివాడలో స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి ఆయన పలువురు లబ్ధి దారుల ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు, భూమి పూజ కార్య క్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా నిరుపేదల జీవన ప్ర మాణాలు మెరుగు పడతాయ ని తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చే సుకొని నాణ్యతతో ఇళ్లను పూర్తి చేసుకోవాలని సూచిం చారు. అనంతరం కాలనీలో పర్యటించిన ఆయన, పారిశు ధ్య పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చే పట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రతి గల్లీలో పారిశుధ్యం మెరుగు పడాలని, మురుగు కాలువల నిర్వహణలో అలసత్వం వహించరాదని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే పా యల్ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ ప థకాలను ప్రజల్లోకి తీసుకెళ్ల డంలో అధికారులు, కౌన్సిల ర్లు సమన్వయంతో పనిచేయా లని కోరారు. ఈ కార్యక్ర మం లో మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, హౌసింగ్ డి.ఈ భగ వంత్ రావు, ఏ.ఈ నసీర్, కౌ న్సిలర్లు పద్మవర్ రాకేష్, గంట జీవన్, మెస్రం విలాస్, తోకల నరేష్, ఇజ్జగిరి సంజయ్, కాల నీవాసులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 27 ఏళ్లుగా పెన్షన్ సవరణ లేదు...

# బొగ్గు పెన్షనర్లకు న్యాయం ఎప్పుడు?

- జీవితాన్ని పణంగా పెట్టిన బొగ్గు కార్మికులు
- వృద్ధాప్యంలో పెన్షన్ కోసం పోరాటం
- పెన్షన్ పెంపు కోసం బొగ్గు పెన్షనర్ల ఆందోళన
- మార్చి 30న న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా




**మంచిర్యాల13, మార్చి (ప్రజాజ్యోతి) :** దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు రంగ పదవీ విరమణ చేసిన ఉద్యోగులు తమ పెన్షన్ల సవరణ కోసం మరోసారి ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. పదవీ విరమణ చేసినప్పటి నుంచి పెన్షన్ మొత్తాన్ని సవరించకపోవడంతో చాలా మంది మాజీ బొగ్గు కార్మికులు ప్రస్తుతం నెలకు 10 వేల కంటే తక్కువ పెన్షన్‌తో జీవనం సాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్), కోల్ ఇండియా లిమిటెడ్ (సీఐఎల్) మరియు వాటి అనుబంధ సంస్థలలో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులు 1998లో అమల్లోకి వచ్చిన కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్--1998 ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెన్షన్ సవరించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి సవరణ జరగలేదని ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా 1998, 2007, 2017 సంవత్సరాల్లో కోల్ ఎక్స్ గ్యుటివ్ లకు అమలు చేసిన వేతన సవరణలు కూడా పెన్షనర్లకు వర్తించలేదని తెలిపారు.

**ఐదు లక్షల మందికి పైగా పెన్షనర్ల ఆవేదన......!** దేశవ్యాప్తంగా ఐదు లక్షల మందికి పైగా బొగ్గు పెన్షనర్లు ఉన్నారని, వీరిలో చాలామంది పెన్షన్ సవరణ కోసం ఎదురు చూస్తూ మరణించారని రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి వేణు మాధవ్ తెలిపారు. 2024లో ప్రభుత్వం కనీస నెలవారీ పెన్షన్‌ను ఒక వెయ్యికి పెంచినప్పటికీ ద్రవ్యోల్బణం పెరుగుతున్న నేపథ్యంలో ఈ మొత్తం జీవన వ్యయాలకు సరిపోవడం లేదని పెన్షనర్లు అంటున్నారు.

సింగరేణి, కోల్ ఇండియా సంస్థలు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిపాలనా నియంత్రణలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు. అయితే ఇతర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏకీకృత పెన్షన్ విధానంలో పెన్షన్ సవరింపులు జరుగుతున్నప్పటికీ బొగ్గు పెన్షనర్లను విస్మరించారని వారు విమర్శిస్తున్నారు. గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం వంటి ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల పెన్షన్లు కూడా కాలానుగుణంగా పెరిగాయని వారు గుర్తుచేస్తున్నారు.

**"ప్రభుత్వం మా కోసం ఏమీ చేయడం లేదు"......!**

తెలంగాణలోని సింగరేణి సంస్థలో 33 సంవత్సరాలు పనిచేసి 2006లో చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్‌గా పదవీ విరమణ చేసిన రాయన్న పి.బి. ప్రస్తుతం నెలకు 8 వేల 87 పెన్షన్ మాత్రమే పొందుతున్నారు. రెండు దశాబ్దాలుగా పెన్షన్‌లో ఎలాంటి మార్పు లేదని ఆయన వాపోయారు.

"ఉద్యోగ కాలంలో బొగ్గు ధూళి మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేశాం. ఇప్పుడు వృద్ధాప్యంలో వైద్య ఖర్చులు కూడా తీర్చుకోలేని స్థితి ఉంది. అయినప్పటికీ ప్రభుత్వం మా జీవితాలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవడం లేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2002లో సివిల్ ఆపరేషన్స్ జనరల్ మేనేజర్‌గా పదవీ విరమణ చేసిన రామచంద్ర రెడ్డి బి. కూడా ఇదే సమస్యను ప్రస్తావించారు. అప్పట్లో 23 వేల 600 బేసిక్ జీతం పొందిన ఆయనకు నెలకు 4 వేలు మాత్రమే పెన్షన్ లభిస్తోందని తెలిపారు. "ఇప్పటి పరిస్థితుల్లో ఈ 4 వేలతో రోజువారీ ఖర్చులు ఎలా నిర్వహించాలి?" అని ప్రశ్నించారు. రిటైర్డ్ సీఐఎల్ ఎగ్జిక్యూటివ్ ప్రబీర్ కుమార్ ముఖర్జీ కూడా నెలకు 9 వేల 977 మాత్రమే పెన్షన్ పొందుతున్నారు. 2007, 2017 వేతన సవరణల వల్ల కొత్త ఉద్యోగులకు మెరుగైన ప్రయోజనాలు లభించినప్పటికీ గత 27 సంవత్సరాలుగా తమ పెన్షన్‌లో ఎలాంటి మార్పు జరగలేదని ఆయన తెలిపారు.

**నిధుల కొరత ఉందని సిఎంపీఎఫ్ఓ వాదన....!!**

బొగ్గు రంగ ఉద్యోగుల పెన్షన్ నిర్వహణ బాధ్యత ఉన్న కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సిఎంపీఎఫ్ఓ) నిధుల కొరత కారణంగా పెన్షన్ సవరణ చేయలేమని చెబుతోందని పెన్షనర్లు అంటున్నారు.

అయితే ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో ఈ వాదనను వారు ఖండించారు. పెన్షన్ నిధి 2022--23లో 21 వేల 33 కోట్ల నుంచి 2023--24లో 22 వేల 898 కోట్లకు పెరిగిందని, 2025 మార్చి 31 నాటికి 24 వేల 495 కోట్లకు చేరిందని వారు పేర్కొన్నారు.

**పార్లమెంటులో ఇంకా ప్రవేశపెట్టని బిల్లు :** బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ మరియు ఇతర నిబంధనల చట్టం, 1948ను చివరిసారిగా 1996లో సవరించారు. 1971 కుటుంబ పెన్షన్ పథకం స్థానంలో 1998లో కొత్త పెన్షన్ పథకం అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో 2025 అక్టోబర్‌లో కేంద్ర ప్రభుత్వం కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ అండ్ అదర్ ప్రొవిజన్స్ బిల్--2025 అనే ముసాయిదా బిల్లును ప్రతిపాదించింది. అయితే ఈ బిల్లు ఇప్పటికీ పార్లమెంటులో ప్రవేశపెట్టలేదు.

**డియర్‌నెస్ రిలీఫ్ కూడా లేదు...!!!** : ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ (ఏఐఏసీఈ), ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఏఐసీపీఏ) సంస్థలు పెన్షన్ పథకాన్ని పూర్తిగా పునర్వ్యవస్థీకరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి. ఈ పథకంలో డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్) అనే ద్రవ్యోల్బణ సర్దుబాటు లేకపోవడం వల్ల పెన్షన్ విలువ పూర్తిగా తగ్గిపోయిందని సంస్థల కన్వీనర్ పి.కె. సింగ్ రాథోర్ తెలిపారు. కొంతమంది ఉన్నత స్థాయి అధికారులకు కూడా 3 వేల వరకు మాత్రమే పెన్షన్ లభిస్తున్న సందర్భాలు ఉన్నాయని ఆయన చె

**సిఎంపీఎఫ్ఓ పెట్టుబడులపై వివాదం...!!!!**

పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) నివేదిక ప్రకారం సిఎంపీఎఫ్ఓ సంస్థ డీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (డిహెచ్ఎఫ్ఎల్) డిబెంచర్లలో పెట్టుబడి పెట్టిన కారణంగా 315 కోట్లకు పైగా నష్టం జరిగినట్లు వెల్లడైంది. ఇది సంస్థలో తీవ్రమైన అక్రమాలను సూచిస్తోందని కమిటీ పేర్కొంది.

**జంతర్ మంతర్ వద్ద ధర్నా :** ఈ సమస్యల పరిష్కారం కోసం బొగ్గు పెన్షనర్లు మార్చి 30న న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఏఐఏసీఈ, ఏఐసీపీఏ అలాగే ఇతర పెన్షనర్ల సంఘాలు సంయుక్తంగా నిర్వహించనున్నాయి.

పెన్షనర్ల సంఘాలు తమ డిమాండ్లలో భాగంగా పెన్షన్‌లలో గణనీయమైన పెంపు, ద్రవ్యోల్బణంతో అనుసంధానించిన డైనమిక్ పెన్షన్ విధానం, అలాగే పదవీ విరమణ చేసిన బొగ్గు కార్మికులకు ఆర్థిక భద్రత కల్పించే కొత్త పథకాన్ని తక్షణమే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

వేలాది మంది వృద్ధ బొగ్గు పెన్షనర్లు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులపై దేశవ్యాప్తంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కోల్ ఇండియా యాజమాన్యం కూడా వృద్ధులైన బొగ్గు పెన్షన్ దారుల ఆర్థిక ఇబ్బందులు మనోవేదనను మానవతా దృక్పథంతో అర్థం చేసుకొని త్వరగా పరిష్కరించగలిగితే వారికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ వృద్ధాప్యంలో ఇలాంటి ఒడిదుడుకులు లేకుండా జీవితకాలం వెళ్లడానికి అవకాశం ఉన్నదని చెప్పాలి.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ




**బోథ్, మార్చి 13 (ప్రజాజ్యోతి) :** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నుల ను బి ఆర్ ఎస్ వార్డ్ మెంబర్లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ముఖ్యంగా పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకు మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చోప్డేరాజు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం, రావుల శంకర్, వార్డ్ మెంబర్స్ ఆసాల సదాశివ్ రవీందర్ రాజు జనార్దన్ గంగయ్య గోవర్ధన్ టిఆర్ఎస్ కార్యకర్తలు రమేష్ రెడ్డి గంగయ్య బాపురెడ్డి వీరన్న ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను వేంటనే అమలు చేయాలి

### బిజెపి మండల అధ్యక్షులు రాజశేఖర్



**నేరడిగొండ మార్చి 13 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫసల్ బీమా పథకాన్ని తక్షణమే అమలు చేయాలని బిజెపి నేరడిగోండ మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, బీమా సౌకర్యం లేకపోవడం వల్ల అన్నదాతలు ఆత్మహత్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఫసల్ బీమాను అమలు చేయడంతో పాటు, ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన విధంగా ఎకరాకు 15 వేల రూపాయల రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరిస్తే ఊరుకోబోమని, ఈ డిమాండ్ల సాధన కోసం మండల వ్యాప్తంగా రైతుల మద్దతుతో భారీ ఎత్తున సంతకాల సేకరణ చేపట్టి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు బిజెపి పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశం లో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు ధైర్యం, సాహసంతో ముందుకు సాగాలి

### సింగరేణి భవన్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**మంచిర్యాల, 13, మార్చి (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ లోని సింగరేణి భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం.తిరుమల రావు, ఈడి (కోల్ మూవ్‌మెంట్) అండ్ సీవీఓ బి.వెంకన్న జాధవ్ (ఐఆర్‌టీఎస్), జీఎం (కోఆర్డినేషన్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మహిళా ఉద్యోగినులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, సమాజంలో మహిళలు ధైర్యం, సాహసంతో విపత్తులను ఎదుర్కొని ముందుకు సాగాలని సూచించారు. మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం మహిళలు అంతరిక్ష రంగం నుంచి భూగర్భ గనుల వరకు అన్ని రంగాల్లో ప్రతిభను చాటుతూ విజయాలను సాధిస్తున్నారని అన్నారు. సింగరేణి సంస్థ మహిళలకు అన్ని విభాగాల్లో సమాన అవకాశాలు కల్పిస్తోందని, మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ వృత్తుల్లో మంచి పేరు సంపాదించాలని సూచించారు. అలాగే సింగరేణి నిర్వహించే అంతర్గత ఉద్యోగ నియామక పోటీ పరీక్షల్లో అర్హత సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించి తదుపరి తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సంస్థ మహిళా ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు సాంస్కృతి కార్యక్రమాలు ఆటల పోటీలను నిర్వహించి పూల మొక్కలను ఇచ్చి, శాలువాలతో సన్మానం చేశారు.



# ట్రాక్టర్ల చోరీ కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

- చోరీకి గురైన ట్రాక్టర్లు రికవరి చేసిన మిడ్జిల్ పోలీసులు

మహబూబ్‌నగర్, మార్చి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ) గత నెల మరియు ఈ నెలలో జరిగిన ట్రాక్టర్ల చోరీ కేసును మిడ్జిల్ పోలీసులు ఛేదించినట్లు డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. సీఐ నాగార్జున గౌడ్ ఆధ్వర్యంలో ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు మరియు సిబ్బంది బాలు, వెంకటేష్, రహీం కలిసి ప్రత్యేకంగా దర్యాప్తు చేపట్టి చోరీకి గురైన ట్రాక్టర్లను రికవర్ చేసి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో



నిందితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా రొంపచర్ల మండలానికి చెందిన నందిగాం పాపారావు, చంద్రశేఖర్ రావుగా పోలీసులు గుర్తించారు. గత సంవత్సరం డిసెంబర్ నెలలో పాపారావు కొత్తూరు గ్రామానికి వడ్ల కట్టలు కట్టే పనికి వచ్చాడు. ఆ సమయంలో అక్కడి వ్యవసాయ పొలాల్లో నిలిపి ఉంచిన ట్రాక్టర్లను గమనించాడు. ఈజీ మనీ సంపాదించాలని ఉద్దేశంతో ఆ ట్రాక్టర్లను దొంగతనం చేసి అమ్మాలని యోచించి, రాత్రి సమయంలో ట్రాక్టర్లను ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా మిడ్జిల్ గ్రామ ప్రజలకు పోలీసులు సూచిస్తూ ఇతర రాష్ట్రాల నుండి పనికి వచ్చే వ్యక్తుల పూర్తి వివరాలను తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలని కోరారు. అలాగే రైతులు తమ వ్యవసాయ వాహనాలను పొలాల వద్ద కాకుండా ఇళ్ల వద్ద భద్రంగా ఉంచాలని సూచించారు.

# పదో తరగతి పరీక్షల కేంద్రాల వద్ద నిషేధ ఆజ్ఞలు

- ప్రశాంత వాతావరణంలో పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

మహబూబ్‌నగర్, మార్చి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద నిషేధ ఆజ్ఞలు అమలులో ఉంటాయని జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. పరీక్షల రోజుల్లో ఉదయం 8:30 గంటల





నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష కేంద్రాల వద్ద ప్రజలు గుంపులుగా చేరడాన్ని నిషేధించినట్లు పేర్కొన్నారు. సెక్షన్ 163 బిఎన్ ఎస్ఎస్ యాక్ట్–2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) ప్రకారం పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని సూచించారు. అదేవిధంగా ఆ ప్రాంతాలలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులు, డిజేలు ఉపయోగించి ఊరేగింపులు, ధర్నాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఉన్న ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలను తాత్కాలికంగా మూసివేయాలని సూచించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు మరియు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ నిషేధ ఆజ్ఞలను అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

- పెద్దగూడెంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శ్రీకారం
- విద్యార్థులతో కలిసి శ్రమదానం చేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి 13 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలన్నింటినీ అభివృద్ధి పథంలో నడిపించేందుకు కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు. వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో శుక్రవారం సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. సీసీ రోడ్ల నిర్మాణం నాణ్యవంతంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామంలో అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులను కూడా ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి శ్రమదానం వనపర్తి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్సీసీ క్యాంప్‌లో భాగంగా పెద్దగూడెం గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే మేఘారెడ్డి విద్యార్థులతో కలిసి కొంతసేపు శ్రమదానంలో పాల్గొన్నారు. క్యాంపు ముగిసేలోపు గ్రామం మొత్తం పరిశుభ్రంగా మారాలని, చివరి రోజు తానే వచ్చి విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు. విద్యార్థి దశలో ఇలాంటి శిబిరాలు కొత్త ఉత్సాహాన్ని కలిగిస్తాయని, గ్రామ ప్రజలతో సఖ్యతగా మెలిగి శిబిరం లక్ష్యాలను సార్థకం చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుష్పలత శివకుమార్, శేఖర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శారదమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# వినియోగదారులకు గ్యాస్ కొరత లేకుండా సరఫరా:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల మార్చి 13(ప్రజా జ్యోతి ప్రతినిధి): గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ల ను కొరత లేకుండా వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.గ్యాస్ సిలిండర్ల, రబీ పంటలకు సాగునీరు సరఫరా,వరి



ధాన్యం కొనుగోలు అంశాలపై శుక్రవారం హైదరాబాదు నుంచి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,రబీలో వివిధ ప్రాజెక్టుల పరిధిలో రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.పంటల కోత వరకు లష్కర్ స్థాయి నుంచి సిఈ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సాగునీటి సరఫరా విషయంలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత నీటిపారుదల,వ్యవసాయ,విద్యుత్ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ రైతుల పంటలు చేతికొచ్చేవరకు అప్రమత్తంగా ఉండాలన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,గ్యాస్ సిలిండర్ల సరఫరా విషయంలో కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకుంటూ గృహావసరాలకు వినియోగించే గ్యాస్ సరఫరాలో వినియోగదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో తగు చర్యలు తీసుకోవాలని, పంటల స్టోరేజ్ పాయింట్స్ గుర్తించి రైతులకు ఇబ్బంది లేకుండా



చూడాలన్నారు.ఆయిల్ పామ్, ఉద్యాన పంటలపై రైతులను ప్రోత్సహించాలని పేర్కొన్నారు.సిఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ,గ్యాస్ సిలిండర్ల కొరతపై కొన్ని మీడియా,సామాజిక మాధ్యమంలో వస్తున్న వార్తల పట్ల ప్రజలు అపోహలకు గురికాకుండా సంబంధిత శాఖల అధికారులు గ్యాస్ ఏజెన్సీ లపై పర్యవేక్షణ చేయాలన్నారు.గ్యాస్ నిల్వలు తగ్గిపోతాయనే అపోహతో కొంతమంది వినియోగదారులు ముందుగానే గ్యాస్ బుకింగ్ చేసుకోకుండా బుకింగ్ పీరియడును 15 రోజుల నుంచి 25 రోజులకు పెంచడం జరిగిందన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం 99 రోజులపాటు నిర్విఘ్నంగా కొనసాగించాలని ఆదేశించారు.ఏప్రిల్ రెండవ తేదీన గ్రామ,వార్డు సభలను నిర్వహించి అందులో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా అవగాహన కలిగించాలన్నారు.గద్వాల ఐడిఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధించిన శాఖల అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వీసి అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడారు.జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు గృహ సంబంధ గ్యాస్ సిలిండర్ల సరఫరా లో వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు ఈ విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు.జిల్లాలో వివిధ ప్రాజెక్టుల పరిధిలో రబీలో పంటలు వేసుకున్న రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీటి సరఫరా విషయంలో ఇరిగేషన్ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో పామ్ పంటల సాగును పెంచేందుకు రైతులకు అవగాహన కలిగించాలని ఉద్యానవన శాఖ అధికారికి సూచించారు.రబీ పంటలకు స్టోరేజ్ పాయింట్స్ కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప,పిజెపి ఎస్ఈ రహీముద్దీన్, ఈఈ శ్రీనివాస్,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్,తదితరులు పాల్గొన్నారు.

# తోటి హోంగార్డుల సంఘీభావం – నాగమణి కుటుంబానికి రూ.1.01116 ల ఆర్థిక సహాయం

- ఎస్పీ జానకి చేతుల మీదుగా నగదు అందజేత

మహబూబ్‌నగర్, మార్చి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఇటీవల అకాల మరణం చెందిన మహిళా హోంగార్డు నాగమణి కుటుంబానికి తోటి హోంగార్డులు కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ సహాయాన్ని అందించారు. గత నెల 16న మహిళా హోంగార్డు నాగమణి గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఆమె కుటుంబానికి తోడ్పాటుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న హోంగార్డులు స్వచ్ఛందంగా కలిసి రూ.1,01,116 (ఒక లక్ష ఒక వెయ్యి నూట పదహారు) రూపాయలను పోగుచేసి, ఆమె కుమారుడు శ్రీనివాసులకు అందజేశారు. ఈ మొత్తాన్ని జిల్లా ఎస్పీ దరావత్ జానకి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తోటి హోంగార్డు కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు అందరూ కలిసి పెద్ద మనసుతో సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సంఘీభావం పోలీస్



కుటుంబంలో ఉన్న ఐక్యతను, మానవత్వాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. నాగమణి పోలీస్ శాఖకు అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆమె కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందించేందుకు పోలీస్ శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్ఐ అశోక్ కుమార్, ఎంటీఓ నాగేష్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, స్వామి గౌడ్ తదితర హోంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం చివరలో నాగమణి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు.

# జడ్చర్ల మున్సిపాలిటీ నూతన భవనం ప్రారంభం

- మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం

మహబూబ్‌నగర్, మార్చి 13 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జడ్చర్ల పట్టణంలోని బాదేపల్లి ప్రాంతంలో నూతనంగా నిర్మించిన జడ్చర్ల పురపాలక సంఘం కార్యాలయ భవనాన్ని శుక్రవారం రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జడ్చర్ల పురపాలక సంఘం కౌన్సిలర్లు, ఛైర్‌పర్సన్, మున్సిపల్ అధికారులకు మరియు జడ్చర్ల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. గత పది సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని భారీ అప్పుల భారంలోకి నెట్టారని, ప్రస్తుతం ఆ అప్పులపై ప్రతి సంవత్సరం సుమారు ₹75 వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సి వస్తోందని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి నాణ్యమైన ఉచిత సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, సన్న రకం వడ్లు పండించే రైతులకు క్వింటాల్‌కు రూ.500 ప్రోత్సాహకం, రైతు భరోసా, రైతు బీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రజల మద్దతుతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో పేద ప్రజలకు సంక్షేమ



ఫలాలు అందేలా 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అట్టడుగు వర్గాలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమానికి హాజరైనందుకు మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ కోనేటి పుష్పలత మాట్లాడుతూ మంత్రి, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలియజేస్తూ వారి మార్గదర్శకత్వంలో ప్రజలకు సేవ చేస్తామని పేర్కొన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి (ఇన్‌చార్జ్) మరియు జడ్పి సీఈఓ వెంకట్ రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ వేగవంతం చేయాలి:రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

గద్వాల మార్చి 13(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎన్నికల అధికారులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ,ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా మ్యాపింగ్ ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని సూచించారు.సూపర్వైజర్లు, ఏఈఆర్ఓలు నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఒకే వ్యక్తి పేరుతో రెండు చోట్ల ఓటు ఉండకుండా ఓటర్ల జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు.రాజకీయ పార్టీల ద్వారా బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలన్నారు.అన్ని బూత్ లెవల్ అధికారులకు ఐడీ కార్డులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.అదేవిధంగా మరణించిన ఓటర్ల వివరాలు, పెండింగ్‌లో ఉన్న ఫార్మ్స్,డెమోగ్రాఫిక్




సిమిలర్ ఎంట్రీస్ పై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో మంచి పురోగతి సాధిస్తున్నామని,ఇదే విధంగా కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని అధికారులకు ఆదేశించారు.డీఎస్ఈ (డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్) పెండింగ్‌లో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. జిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సూపర్వైజర్లు,బీఎల్ఓలు అంకితభావంతో పనిచేయాలని,సంబంధిత మండలాల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ఆర్డీఓ శ్రీనివాస రావు,తహసిల్దార్ హరికృష్ణ,సి సెక్షన్ సూపరిడెంట్ మంజుల,ఎన్నికల విభాగం అధికారి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

-అభ్యాస ద స్కూల్ పాఠశాలలో ఘనంగా సెల్ఫ్ గవర్నమెంట్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 13 (ప్రజా జ్యోతి): మఖ్తల్ అభ్యాస ద స్కూల్ పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని అభ్యాస ద స్కూల్ పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ డే సందర్భంగా పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు, కలెక్టర్, డీఈవో, ఎంఈవోలుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే




ఉపాధ్యాయులుగా చక్కటి పాఠశాలను బోధించారు. కలెక్టర్ గా డీఈవోగా అక్షిత, యంఈఓగా మాధిరి పాఠశాలను సందర్శించి పరిశీలించడం, తనిఖీలు చేయడం ఆకట్టుకుంది. అలాగే పాఠశాల పాఠశాల కరస్పాండెంట్ గా ప్రకాష్, ప్రిన్సిపల్ గా సిద్ధార్థ్, తో పాటు ఉపాధ్యాయులుగా హాసిని,మహక్ష్మి, అంకిత, అశ్వని,నవీన్, బానుప్రకాశ్, రాము,నాగరాజ్, వెన్నెల,ప్రేమ్దర్శిని, పిఈటిగా జగన్ వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కర్నె స్వామి విద్యార్థులను అభినందించి ఆయన మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవము జరుపుకోవడం వల్ల విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, బోధనా నైపుణ్యాలు మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు ఉపాధ్యాయుల పట్ల మరించగౌరవం పెరుగుతుందన్నారు. పాఠశాల ప్రిన్స్ పాల్ శేషగిరి మాట్లాడుతూ అంకితభావ,సామాజిక బాధ్యత,వృత్తిధర్మం పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునీల్, జహంగీర్,అగస్టీన్,ముజీబ్, అరుణ,నవిత, శిరీష,తిరుపతమ్మ, థెరిసా,ప్రణీత,లూసీనాయక్, మనీష,సోనీ, ప్రదీప్, మధుసూదన్ రెడ్డి, సూరన్న విద్యార్థులు పాల్గొన్నారు.

# గవర్నర్ ను స్వాగతం పలికిన కలెక్టర్ ఎస్పీ

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా కు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు హైదరాబాద్ నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం



దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్ కు శుక్రవారం సాయంత్రం చేరుకున్న రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.
అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.కాసేపు విరామం తర్వాత నేరుగా శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 13 (ప్రజా జ్యోతి): శనివారం 14వ తేదీ ఉదయం నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు విద్యార్థులకు పరీక్షలు రాయడానికి ఎలాంటి అసౌకర్యం కల్పకుండా ఏర్పాట్లు చేసినట్లు మండలంలో మండల విద్యాధికారి అమీరుద్దీన్ తెలిపారు. మండల కేంద్రంలో ఆరు పరీక్ష కేంద్రాలో1376 విద్యార్థులు పది పరీక్షలు రాస్తున్నారని అందుకు 72 మంది పర్యవేక్షకులు విదులు నిర్వహిస్తారని. 698 మంది అబ్బాయిలు. 678 అమ్మాయిలు పరీక్షలు పది పరీక్షలు రాస్తుఃడగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల్లో 290, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల్లో 280, గవర్నమెంట్ హైస్కూల్లో 240, బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో 195, శ్రీ చైతన్య హై స్కూల్ లో 300, కృష్ణవేణి హైస్కూల్లో 237 మంది విద్యార్థులు పరీక్షలు సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు.పరీక్షల సెంట్రల్ దగ్గర ముందు



జాగ్రత్త చర్యగా వైద్య శిబిరాలను. మంచినీటి వసతి .ప్రతి పరీక్షకేంద్రంలో మౌలికవసతులు ఏర్పాట్లు చేయడం జరిగిందని మండల విద్యాధికారి అమిరోద్దీన్ తెలిపారు. మండల కేంద్రంలో పది పరీక్షలు కొనసాగుతున్న సమయంలో సెంటర్లకు దరిద్రపు లో ఉన్న జిరాక్స్ సెంటర్లు బందు పెట్టాలని సెంటర్ల దగ్గర 144 సెక్షన్ కొనసాగుతుందని మఖ్తల్ సీఐ రాంలాల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

# హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు

- ఫైలేరియా నివారణపై సమీక్ష
- ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి పర్యటన




**హసన్‌పర్తి,మార్చి-13(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ శిరీష శుక్రవారం సందర్శించారు. కుష్టు వ్యాధి గుర్తింపు సర్వే, ఫైలేరియా కేసుల పరిస్థితి, బాధితులకు అందుతున్న వైద్య సేవలు, అనంతర పరీక్షల వివరాలపై ఆమె సమీక్ష నిర్వహించారు.హసన్‌పర్తి 1, 2 పరిధిలో ఉన్న కుష్టు మరియు ఫైలేరియా బాధితులను కలుసుకుని వారికి అందుతున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే బాధితులకు అందిస్తున్న చికిత్స, పర్యవేక్షణ, ఆరోగ్య సిబ్బంది చేస్తున్న సేవలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రామ్‌భార్గవ్, డాక్టర్ భరత్, ఆరోగ్య విస్తరణ విద్యాధికారి సందెల శ్రీనివాస్, జిల్లా కార్యక్రమ నిర్వహణాధికారి రవీందర్, సతీష్‌రెడ్డి, ఉప విభాగాధికారులు ఖాదర్ అబ్బాస్, విప్లవ కుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు కె.రమేష్, లక్ష్మణ్, ఆరోగ్య సహాయకులు సుమన్‌కుమార్, మొహసిన్, ఇంద్రారెడ్డి, సిబ్బంది సులోచన, విజయనిర్మల, సుకన్య, రజితతో పాటు ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు, బాధితులు పాల్గొన్నారు

## పదో తరగతి పరీక్షలకు
# అన్ని ఏర్పాట్లు పూర్తి..!

- ఏంఈఓ ఎస్.నర్సింహాచార్యులు
- మండల వ్యాప్తంగా హాజరుకానున్న 364 మంది విద్యార్థులు
- సంగెం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 124 మంది గవిచర్ల తెలంగాణ మోడల్ పాఠశాలలో 240 మంది పరీక్షలు రాయనున్న విద్యార్థులు



**సంగెం, మార్చి 13 (ప్రజాజ్యోతి) :** నేటి నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు సంగెం మండల విద్యాశాఖ అధికారి ఎస్.నర్సింహాచార్యులు తెలి పారు. శుక్రవారం రోజున మండల విద్యావనరుల కేంద్రంలో ఆయన మాట్లాడారు. మండలంలో మొత్తం 2 పరీక్ష కేంద్రాల్లో 364 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు.సంగెం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో124 మంది,గవిచర్ల తెలంగాణ మోడల్ పాఠశాలలో 240 మంది, విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు వెల్లడించారు. సంగెం ప్రభుత్వ పాఠశాలలో 7 మంది మెడల్ స్కూల్ లో 12 మంది ఇన్విజలెటర్లను పరీక్ష నిర్వహణ విధుల్లో పాల్గొననున్నట్లు వివరించారు.అదేవిధంగా విద్యార్థులకు పరీక్ష కేంద్రానికి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా,ఇంటర్ నెట్‌లో డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్లు కలిగి ఉన్నా అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు.పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిరాక్స్,ఇంటర్నెట్ సెంటర్లు మూసి వేయాలన్నారు.ప్రతి కేంద్రంలో హెల్త్ సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు సంబంధిత అన్ని శాఖల సిబ్బంది సహకరించాలని ఎంఈఓ కోరారు.

## నేటి నుండి పది పరీక్షలు

- మండలంలో 530 మంది విద్యార్థులు..
- పరీక్షలకు పూర్తి ఏర్పాట్లు: ఎంఈఓ బిక్షపతి



**పర్వతగిరి, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నేటి నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా జరిగేలా మండలంలోని పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, వైద్య సహాయం వంటి అవసరమైన సదుపాయాలు కల్పించినట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) బిక్షపతి తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా హాల్‌టికెట్‌తో సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పర్వతగిరి మండల పరిధిలోని ప్రభుత్వ, గురుకుల, ట్రైబల్, కస్తూర్బా బాలికా విద్యాలయాలు మరియు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన మొత్తం 530 మంది విద్యార్థులు ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు. వీరిలో 217 మంది అబ్బాయిలు, 313 మంది అమ్మాయిలు ఉన్నారు. మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు.

**పాఠశాలల వారీగా విద్యార్థుల వివరాలు :** జెడ్పీఎస్ఎస్ పర్వతగిరి -- 81 మంది (52 అబ్బాయిలు, 29 అమ్మాయిలు) జెడ్పీఎస్ఎస్ ఎనుగల్ -- 6 మంది (2 అబ్బాయిలు, 4 అమ్మాయిలు) టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ (గర్ల్స్) జూనియర్ కాలేజ్ పర్వతగిరి -- 75 మంది (అన్ని అమ్మాయిలు) జెడ్పీఎస్ఎస్ కొంకపాక -- 13 మంది (8 అబ్బాయిలు, 5 అమ్మాయిలు) జెడ్పీఎస్ఎస్ గుంటూరుపల్లి -- 10 మంది (7 అబ్బాయిలు, 3 అమ్మాయిలు) జెడ్పీఎస్ఎస్ చింతనెక్కొండ -- 7 మంది (2 అబ్బాయిలు, 5 అమ్మాయిలు) జెడ్పీఎస్ఎస్ చౌటపల్లి -- 11 మంది (7 అబ్బాయిలు, 4 అమ్మాయిలు) లయోలా హైస్కూల్ పర్వతగిరి -- 22 మంది (13 అబ్బాయిలు, 9 అమ్మాయిలు) విజ్ఞాన భారతీ విద్యాలయం -- 15 మంది (7 అబ్బాయిలు, 8 అమ్మాయిలు) జెడ్పీఎస్ఎస్ గోపనపల్లి -- 3 మంది (అన్ని అమ్మాయిలు) కేజీబీవీ పర్వతగిరి -- 38 మంది (అన్ని అమ్మాయిలు) ఆర్డీఎఫ్ రొల్లకల్ హైస్కూల్ -- 25 మంది (14 అబ్బాయిలు, 11 అమ్మాయిలు) టీఎస్ఎంఎస్ పర్వతగిరి -- 55 మంది (38 అబ్బాయిలు, 17 అమ్మాయిలు) ఆర్డీఎఫ్ కల్లెడ హైస్కూల్ -- 70 మంది (48 అబ్బాయిలు, 22 అమ్మాయిలు) ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ (గర్ల్స్) పర్వతగిరి -- 80 మంది (అన్ని అమ్మాయిలు) ప్రభుత్వ టీవీపీహెచ్ఎస్ బాయ్స్ పర్వతగిరి -- 19 మంది (అన్ని అబ్బాయిలు) విద్యార్థులు పరీక్షల సమయంలో నియమ నిబంధనలు పాటించాలని, సెల్‌ఫోన్లు లేదా ఇతర నిషేధిత వస్తువులు తీసుకురావద్దని అధికారులు హెచ్చరించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా విద్యాశాఖ ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఎంఈఓ బిక్షపతి తెలిపారు.

---

కమలాపూర్‌లో..

# గంజాయి మహమ్మారి విజృంభన..!





**కమలాపూర్ మార్చ్ 13 (ప్రజా జ్యోతి) :** నేటి భారతదేశం వివిధ రంగాల్లో దూసుకుపోతుందని పలువురు విశ్లేషిస్తుంటే.. గ్రామాల్లో డ్రగ్స్, గంజాయి యువతకు అలవాటై వారి ఆరోగ్యంతో పాటు కుటుంబాలు చిన్నాభిన్నమయ్యే పరిస్థితులు ఎదురవుతున్నాయి. గంజాయి మత్తు జీవితాన్ని నాశనం చేస్తుందని తెలియక యువత బానిసై.. తల్లిదండ్రులపై, డబ్బులు ఇవ్వని వారిపై విచక్షణా రహితంగా దాడులు చేస్తున్నారు కొందరు ప్రబుద్ధులు. గ్రామాల్లోకి విచ్చలవిడిగా గంజాయి చొరబడి అమ్మకాలు జరుగుతుంటే గ్రామ యువత గంజాయి కొనుగోలు చేసి సేవిస్తుంటే తమ పరువు ఎక్కడ పోతుందోనని తల్లిదండ్రులు విషయం తెలిసిన బయటికి పొక్కనివ్వడం లేదు. యువతను సన్మార్గంలో నడిపించాల్సిన ఇటు తల్లిదండ్రులు అటు అధికారులు విఫలమవుతున్న ఘటనలు హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది.

**ఎంపీ,యూపీ,బీహార్ నుండి కమలాపూర్ కు గంజాయి రవాణా :** పొట్ట చేత పట్టుకొని అన్నమో రామచంద్రా అంటూ.. ఐదు సంవత్సరముల క్రితం కొంతమంది ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్, బీహార్ రాష్ట్రాల నుంచి హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి వలస వచ్చారు. మొదటగా కొంతమంది కూలీలు ఇక్కడ ఉన్నటువంటి తాపీ పనులకు రావడంతో ప్రజలు దళిత బంధు పథకం కారణంగా ఊళ్ళలో డబ్బులు ఉండడంతో వీరికి గిరాకీ పెరిగింది. దీంతో ఒకరోజు జంటకు (మేస్త్రి కూలి) 1500 రూపాయలు డిమాండ్ ఉండడంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వలస కూలీల పరిస్థితులు మారాయి. అయితే ఇక్కడే ఉంది ట్విస్ట్.. ఇతర రాష్ట్రాల్లో క్రైమ్ ఇన్వాల్వ్మెంట్ అయ్యి.. గ్రామాల నుండి వెలివేసిన కొంతమంది కమలాపూర్ కు చేరారు. పొట్టకూటికోసం వచ్చామని ఇక్కడ ఉన్నటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రాంతంలో ఉంటూ.. ఆ రాష్ట్ర పోలీసులకు దొరకకుండా ఇక్కడ తలదాచుకున్నారు. ఈమధ్య కాలంలో పెద్ద ఎత్తున ఉప్పల్, జమ్మికుంట రైల్వే స్టేషన్లో నుండి కేజీల కొద్ది గంజాయి సప్లై కావడంతో నేరుగా వారి ఊరు గ్రామాల్లో ఉన్నటువంటి గంజాయిని తీసుకువచ్చి ఇక్కడ యువతకు విద్యార్థులకు అంటిస్తున్నారు. గంజాయి మత్తులో రోజు బిహారి,ఉత్తర ప్రదేశ్,మధ్యప్రదేశ్ వలసదారులు నిత్యం గొడవలు పెట్టుకుని రక్తాలు వచ్చేలా.. చేతులు కాళ్లు విరిగేలా ఒకరిపై ఒకరు కర్రలతో,పనిముట్లతో దాడులు చేసుకుంటూ సబ్ స్టేషన్ ఏరియాలో బిహారి తరహా పరిస్థితులకు కమలాపూర్ పల్లెను తీసుకువచ్చారు. వారు ప్రవర్తిస్తున్న తీరును చూసి కమలాపూర్ ప్రజలు అటువైపు వెళ్లాలంటే జంకుతున్నారు. ప్రజలు తీవ్రస్థాయిలో భయభ్రాంతులకు గురై రాత్రి సమయాల్లో ఏదైనా జరగరానిది జరిగితే పరిస్థితి ఏంటని అధికారులను ప్రశ్నిస్తున్నారు.

**గంజాయిని అరికట్టకపోతే భారీ నష్టం..! :** యువత గంజాయికి అలవాటై జీవితాలను నాశనం చేసుకుంటూ.. తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలిస్తున్నారు. గంజాయి తాగి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. గంజాయి మత్తులో ఇతర నేరాలకు పాల్పడి కేసులపాలై జీవితాలను ఆగం చేసుకుంటున్నారు. నియంత్రించాల్సిన పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

**నియంత్రించాల్సిన పోలీసుల జోక్యం శూన్యం..! :** బీహార్, చత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల నుండి పని కోసం వలస కార్మికులు రాగా వారితో పాటు గంజాయి విపరీతంగా రవాణా జరుగుతుందని పలువురు చర్చిస్తున్నారు. అయితే రాత్రి సమయాల్లో గంజాయి సేవించి గొడవలు పెట్టుకుని చేతులు కాళ్లు విరిగిన ఉదయం వరకు అసలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చుకోకపోవడం పట్ల పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు. అయితే ఫిర్యాదులు ఇచ్చుకుంటే గంజాయి తాగిన విషయం ఎక్కడ బయటకి వస్తుందోనని లోలోపల దెబ్బలు తగిలిన ఫిర్యాదులు ఇవ్వడం లేదని తెలుస్తుంది. కాళ్లు తలలు పలికిన ఆసుపత్రికి వెళ్తున్నారే తప్ప జరిగిన విషయాన్ని పోలీసులకు తెలపడం లేదు. పోలీసులకు విషయం తెలిసిన ఎక్కడ కూడా తనిఖీలు చేయడం లేదని ఒక్కసారి వలస కార్మికులు ఇండ్లలో తనిఖీ చేస్తే పెద్ద ఎత్తున గంజాయి దొరికే అవకాశం ఉందని తెలుస్తుంది. అలాగే ఇతర రాష్ట్రాల నుండి రైస్ మిల్లుల వద్దకు పని కోసం వచ్చిన వలస కార్మికుల వద్ద కూడా భారీ స్థాయిలో గంజాయి ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

**గంజాయికి ఉప్పల్, జమ్మికుంట రైల్వే స్టేషన్ అడ్డాలు..:** పెద్ద ఎత్తున గంజాయి రవాణా కావడానికి ఇటు ఉమ్మడి కరీంనగర్ ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ప్రధాన కేంద్రంగా ఈ రెండు రైల్వే స్టేషన్లు పనిచేస్తున్నాయని బహిర్గతంగానే తెలుస్తుంది. అయితే ఈ స్టేషన్లో తనిఖీలు పెద్ద ఎత్తున లేకపోవడంతో పెద్ద ఎత్తున గంజాయి చేతులు మారి కరీంనగర్ జమ్మికుంట వరంగల్ హనుమకొండ పరకాల భూపాలపల్లి వరకు ఈ గంజాయి రవాణా జరుగుతుందని దీనికి లోకల్ వ్యక్తులే మధ్యదారితనం చేసి సరఫరా చేస్తున్నట్లు పలువురు తెలుపుతున్నారు.

గంజాయి సేవించి జీవితాలను నాశనం చేసుకోవడమే తప్ప మరేమీ లేదని తెలిసి లోపే వారి జీవితాలు అంధకారంలోకి వెళ్ళిపోతున్న ఘటనలు పునరావృతమై పూర్తిగా గ్రామం గంజాయి మత్తులో ఉండిపోయే పరిస్థితులు ఎదురవుతున్నాయని ఇలాంటి పరిస్థితులు ఇంకొద్ది రోజులు ఉంటే తెలంగాణ గంజాయి వనమైపోతుందని ఆవేదన చెందుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇకనైనా అధికారులు స్పందించి తనిఖీలు కఠిన చర్యలు చేపట్టి గంజాయి మహమ్మారిని రూపుమాపాలని కోరుకుంటున్నారు.

---

# భద్రకాళి చెరువు పూడికతీతకు శ్రీకారం

- రూ.16.10 కోట్లతో పనుల ప్రారంభం
- అభివృద్ధిపై రాజకీయాలు చేయొద్దు
- ప్రతిపక్షాలపై ఎమ్మెల్యే నాయిని ఫైర్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 13, (ప్రజా జ్యోతి) :** వరంగల్ నగర అభివృద్ధిలో కీలకమైన భద్రకాళి చెరువు పునరుద్ధరణకు మరోసారి శ్రీకారం చుట్టామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. గతంలో రూ.9 కోట్లతో ప్రారంభించిన పూడికతీత పనులు పూర్తి స్థాయిలో జరగకపోవడంతో ఇప్పుడు రూ.16.10 కోట్ల నిధులతో సమగ్రంగా చెరువు పూడికతీత పనులను చేపడుతున్నామని చెప్పారు. శుక్రవారం 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా భద్రకాళి సుందరీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, నగర మేయర్ గుండు సుధారాణిలతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో ఎలాంటి అంతరాయాలు లేకుండా చెరువు పునరుద్ధరణ, మాడ విధుల పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా ఓటు బ్యాంకు రాజకీయాలు చూడలేదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు అభివృద్ధి కార్యక్రమాలు జరిగితే తమకు చెడ్డపేరు వస్తుందనే భయంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సమిష్టి నాయకత్వంతో వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.భద్రకాళి చెరువు సుందరీకరణలో భాగంగా ఆలయం నుంచి బండ్ వైపు గ్లాస్ వంతెన ఏర్పాటు చేసే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా భక్తులు వచ్చి దర్శించుకునేలా భద్రకాళి ఆలయాన్ని ప్రధాన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గత పాలకులు అమ్మవారి పేరును రాజకీయ లబ్ధికి వినియోగించుకున్నారని, తమ అనుచరులకు ఆలయ పరిసరాల్లో వ్యాపార సంస్థలు ఇచ్చి రేట్లు పెంచి ప్రజలకు భారంగా మార్చారని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విమర్శించారు.గతంలో 70 ఏళ్ల క్రింద పూడికతీత జరిగిన చెరువును నేడు మళ్లీ మా హయాంలో జరగడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

---

## కవయిత్రి మొల్లమాంబ జయంతిని
# ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

- శాలివాహన సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆవునూరి రవి, కందికొండ మోహన్
- రంగశాయిపేట శాలివాహన సంఘం భవనంలో ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు



**వరంగల్ సిటీ, మార్చి13(ప్రజాజ్యోతి):** తొలి మహిళా కవయిత్రి, కుమ్మరి కుల మహిళా ఆణిముత్యం మొల్లమాంబ 586 వ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని శ్రీ శాలివాహన కుమ్మరి డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ఆవునూరి రవి, కందికొండ మోహన్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని రంగశాయిపేటలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో కవయిత్రి మొల్లమాంబ 586వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15వ శతాబ్దానికి చెందిన కుమ్మరి ముద్దుబిడ్డ తొలి మహిళా కవయిత్రి వాల్మీకి రామాయణాన్ని తెలుగులోకి అనువదించి రచించిన మొల్లమాంబ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. మొల్లమాంబ తెలుగుజాతి గర్వించదగ్గ రచయిత్రి అని, ఆది కవయిత్రి మొల్ల అని కీర్తించారు. సంస్కృతంలోని వాల్మీకి రామాయణాన్ని తెలుగు భాషలోకి అనువదించారన్నారు. మొల్ల రచించిన ఆ రామాయణం మొల్ల రామాయణంగా ప్రఖ్యాతి గాంచిందన్నారు. మన పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో మొల్లమాంబ జయంతి వేడుకలను అధికారుల లాంచనాలతో రాష్ట్ర పండుగగా నిర్వహించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గద్దం కుమారస్వామి, కోశాధికారి ఆవునూరి కుమారస్వామి(ప్రెస్), ఆవునూరి దేవేందర్, రమేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

---

# సిబ్బంది సంక్షేమమే నా లక్ష్యం

అలియాబాద్ సర్పంచ్ సనత్ కుమార్ పటేల్




**పరకాల, మార్చి 13, (ప్రజా జ్యోతి) :** గ్రామపంచాయతీ సిబ్బంది క్షేమమే గ్రామ అభివృద్ధికి మూలమని పరకాల మండలం అలియాబాద్ గ్రామ సర్పంచ్ శాతరాశి సనత్ కుమార్ పటేల్ అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి రెండు నెలల జీతాన్ని అందజేసి వారిని సన్మా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామా భివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని ప్రజలందరూ గౌరవంగా చూడాలని సూచించారు. వారి సేవలకు తగిన గుర్తింపు ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. సిబ్బందికి సహకారం అందిస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా, అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ సిబ్బందిపై సర్పంచ్ చూపించిన ఆదరణకు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## రైతుల పంటలకు
# నీరు అందాలి

సింగారం వద్ద డి-8 కెనాల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, మార్చి 13, (ప్రజా జ్యోతి) :** శుక్రవారం హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం సింగారం గ్రామ శివారులోని డి 8 కెనాల్ ను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. సింగారం వద్ద కెనాల్ గెట్ కిందకు వేసి వెల్డింగ్ చేయడం వల్ల సంగెం మండలంలోని ఆశాలపల్లి, గవిచర్ల, రామచంద్రపురం, షాపురం, కొత్తగూడెం, గ్రామాలకు కెనాల్ నీరు రావడం లేదని ఆయా గ్రామాల సర్పంచులు, రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఆయా గ్రామాల రైతులకు కెనాల్ నీరు అందే విదంగా అదికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## మున్సిపాలిటీలో విలీన గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

మున్సిపల్ చైర్ పర్సన్ పెండం శ్రీ లక్ష్మీ రామానంద్




**నర్సంపేట మార్చి 13 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట మున్సిపాలి టీలో విలీన గ్రామమైన ముగ్ధంపురం 11వ వార్డును మున్సిపల్ యంత్రాంగంతో సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండం శ్రీలక్ష్మీ రామానంద్ స్థానిక వార్డు కౌన్సిలర్ చీకటి స్వరూప ఓదెలు.గ్రామంలోని డంపింగ్ యార్డ్, బతుకమ్మ ఆటస్థలం, పల్లె దవాఖాన,మట్టి రోడ్లను, డ్రైనేజ్ వ్యవస్థను వారు పరిశీ లించారు. విలీనమైన గ్రామ ప్రజల ఫిర్యాదులను పరిష్కరిం చేందుకు పౌర సేవలను సమర్ధవంతంగా అందించేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందిస్తామని పారిశుధ్యం పట్ల ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తామని. 11వ వార్డు అభివృద్ధి కోసం కావాల్సిన నిధులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

---

# ధర పెరిగిన బంగారం.. పెరుగుతున్న నేరాల ముప్పు!

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..
- పర్వతగిరి ఎస్ఐబి.ప్రవీణ్



**పర్వతగిరి, మార్చి 13 (ప్రజాజ్యోతి) :** ఇటీవల బంగారం ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో దొంగతనాలు, గొలుసు లాగుడు వంటి ఘటనలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పర్వతగిరి పోలీసులు ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా పర్వతగిరి ఎస్ ఐ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రజలు తమ భద్రత కోసం కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పిల్లలకు చెవులు, ముక్కుకు బంగారు ఆభరణాలు వేయకుండా ఉండాలని, పిల్లలను ఒంటరిగా బయటకు పంపవద్దని తెలిపారు. మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో భారీ బంగారు ఆభరణాలు ధరించకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో బైక్‌పై బంగారు ఆభరణాలు ధరించి ప్రయాణించడం నివారించాలని పోలీసులు హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో బైక్‌పై వెళ్లాల్సి వస్తే బంగారు ఆభరణాలు ధరించకపోవడం మంచిదని చెప్పారు. అపరిచితులకు లిఫ్ట్ ఇవ్వవద్దని, సాధ్యమైనంతవరకు హైవేలు లేదా రద్దీ రోడ్ల ద్వారానే ప్రయాణించాలన్నారు. నిర్మానుష్య ప్రాంతాల్లో ఆగకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఒంటరిగా ఉండే మహిళలు ఇంటి గేట్లు, తలుపులు ఎప్పుడూ తాళం వేసి ఉంచాలని, అపరిచితులతో ఎక్కువగా మాట్లాడవద్దని తెలిపారు. “ఇంట్లో ఒంటరిగా ఉన్నాను” అనే సమాచారాన్ని ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. అదేవిధంగా ఇంట్లో బంగారం ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని పోలీసులు సూచించారు. గ్రామాల్లో అపరిచితులు అనుమానాస్పదంగా తిరుగుతుంటే వెంటనే పోలీసులకు లేదా గ్రామ గ్రూపులలో సమాచారం ఇవ్వాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసుకోవాలి

## –8,9 వార్డు కౌన్సిలర్లు కోల ఉదయభాను, బొల్లెద్దు ధనమ్మ

హుజూర్ నగర్,మార్చి 13 (ప్రజా జ్యోతి ) ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవాలని 8, 9వ వార్డు కౌన్సిలర్లు కోలా ఉదయభాను బల్లెద్దు ధనమ్మ కోరారు. శుక్రవారం పట్టణంలోని గోవిందపురంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోపరిపాలన దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను పునర్నిర్మాణం చేసుకోవాల్సిన



అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో ప్రభుత్వ పాఠశాల తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు అధికారులుగా మారి స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. అనంతరం నూతనంగా కౌన్సిల్ గా ఎన్నికైన ఉదయభాను ధనములను ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ సైదా నాయక్ హెచ్ఎం గొట్టె శ్రీనివాస్ యాదవ్ చిలక బత్తిని సౌజన్య, గొట్టెముక్కుల రాములు, ఉపాధ్యాయులు బొల్లం వెంకటేశ్వర్లు, సైదులు, వీరస్వామి, చంద్రశేఖర్, జయరాజు, నాగలక్ష్మి పోటు ఉపేందర్ పాల్గొన్నారు.

# ఆలేరు లో మొల్లమాంబ జయంతి వేడుకలు

## కుమ్మరి సంఘం సేవా కార్యక్రమం

ఆలేరు మార్చి 13 ప్రజా జ్యోతి : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో ప్రముఖ తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించరూ. ఈ సందర్భంగా ఆలేరు లోని బస్టాండ్ ముందు సంఘం ఆధ్వర్యంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేసి మొల్లమాంబ చిత్రప





టానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. ఆమె తెలుగు సాహిత్యానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆమె ఆశయాలను కొనియాడారు. అనంతరం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్,మండల ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు శనిగరం హరీష్, కొరటూరి బిక్షపతి, గంగాధరి ఇస్తారి, కొరుటూరి బాలరాజు,గంగాధరి సత్తయ్య, కొరుటూరి నరసింహులు, కట్కూరి సిద్దులు, గంగాధరి సాయికిరణ్, తాడూరి భాస్కర్, కోరుటూరి ఉపేందర్, గంగాధరి శ్రావణ్ కుమార్, గంగాధరి మహేందర్, గ్రామ అధ్యక్షులు గంగాధరి పరమేష్,శనిగరం రవీందర్, తాడూరి గణేష్, నిడిగొండ ఆంజనేయులు, గంగాధరి శ్రీనివాస్,కట్కూరి బాలస్వామి, కొరుటూరి శ్రీనివాస్, కట్కూరి రవి, తేరాల సిద్ధులు, కుమ్మరి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత

హుజూర్ నగర్, మార్చి 13 (ప్రజా జ్యోతి): పట్టణ పరిధిలోని 13వ వార్డు నందు ఇటీవల అనారోగ్యంతో మరణించిన వ్యక్తి కుటుంబ ఖర్చుల నిమిత్తం వార్డు కౌన్సిలర్ చిన్నపంగు



సావిత్రి గోవిందు 25 కేజీల బియ్యం కూరగాయలను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చిన్న సహాయం అయినా అవసరమైన సమయంలో అందిస్తే అది పెద్ద మద్దతుగా మారుతుందని తెలిపారు. కార్యక్రమంలో 13 వ వార్డు సభ్యులు చిన్నపంగు ప్రవీణ్ రాజు కిరణ్ సాయి సతీష్ రమేష్ మాధవ్ నరేందర్ గోపి విజయ్ లక్ష్మణ్ నాగరాజు లెనిన్ పవన్ తదితరులు పాల్గొన్నారు

# నూతన ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటిస్తేనే సమస్యలు తెలుస్తాయి

**వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలి**

**జిల్లాలో ఎలాంటి గ్యాస్ కొరత లేదు**

**ఎంపిడిఓలు లబ్ధిదారుల జాబితా ను రూపొందించాలి**

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

మిర్యాలగూడ, మార్చి 13,( ప్రజాజ్యోతి ): తెలంగాణ ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామాలలో,వార్డులలో పర్యటించినప్పుడే సమస్యలు గుర్తించగలుగుతారని, గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడలో నిర్వహించిన మిర్యాలగూడ నియోజకవర్గస్థాయి ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజులపాటు నిర్వహించవలసిన కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం రూపొందించి పది ప్రధాన అంశాలను తీసుకొని వాటి పై అవగాహనతో పాటు,సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా, ఇప్పటివరకు ప్రభుత్వం సాధించిన అభివృద్ధి పై ప్రజలకుతెలియజేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వెల్లడించారు.







ఇందులో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు అన్నిగ్రామాలు, పట్టణాలు,కార్యాలయాలలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టేందుకు నిర్దేశించడం జరిగిందన్నారు. అంతేకాక అన్ని ప్రభుత్వ సంస్థలు,కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కారం చేపట్టినట్లు తెలిపారు. ఎంపీడీవోలు గ్రామల వారీగా ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారుల జాబితాను రూపొందించి ఏప్రిల్ 2 న నిర్వహించ నున్న గ్రామసభలలో వాటిని చదివి వినిపిం చాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వం అమలుచేసే అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను గ్రామసభలలో,మున్సిపల్ పట్టణాలలో చర్చించా లన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, ఎల్ –3 నుండి ఎల్– 1 కు వచ్చిన కొన్ని ఇండ్ల సాంకేతిక సమస్యలను పరిష్కరి స్తున్నామని,ఉగాదినాటికి సామూహిక ఇందిరమ్మ గృహప్రవేశాలను చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ నెల 14 నుండి జరిగే ఎస్ ఎస్ సి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని,జిల్లా వ్యాప్తంగా విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం ఫలితాలుసాధించాలన్నారు.

ఎలాంటి గ్యాస్ కొరత లేదు :– పశ్చిమాషియా యుద్ధ నేపథ్యంలో నెలకొన్న ఎల్పీజీ గ్యాస్ కొరతపై జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ల కు ఎలాంటి కొరత లేదని, వాణిజ్య పరమైన సిలిండర్లకు మాత్రమే కొరత ఉందని అందువల్ల ప్రజలు అపోహలను నమ్మవద్దని, దళారీల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఎల్పిజి గ్యాస్ సరఫరా విషయమై గురువారమే ఎల్పిజి గ్యాస్ఏజెన్సీలతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో డొమెస్టిక్ ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లను అక్రమంగా కమర్షియల్ కు వాడిన 16 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ ఉద్దేశాలు , మార్గదర్శకత్వాన్ని నెరవేర్చే విధంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రతి ఒక్కరూ పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈసమావేశానికి అధ్యక్షత వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులందరు కలిసి కట్టుగా పనిచేసి మిర్యాల గూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు నిలపాలన్నారు. మిర్యాలగూడ వాణిజ్య పరంగా ముందున్నప్పటికీ అనేక మంది పేదవారు ఉన్నారని, వారికి విద్య ,వైద్యానికి పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. యూరియాకు సంబంధించి మండలాల వారీగా కాకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వారిగా తమకు కేటాయించాలని, వైటిపిఎస్ కు సంబంధించిన సిఎస్ఆర్ నిధులను అభివృద్ధి పనులకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంపాటుపడుతున్నదని,పేదలు, అట్టడుగు వర్గాల అభివృద్ధికి తమ ప్రభుత్వం గతం నుండి ఎన్నో. సంస్కరణలు తెచ్చిందన్నారు.మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధబాలకృష్ణ ,వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ ప్రాధామ్య అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రజాప్రతినిధులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డిసిసి ప్రెసిడెంట్ పున్నా కైలాష్ నేత, డీఎస్పీ కే.రాజశేఖర్ రాజు, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, అధికారులు,ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# పేదల ఇండ్లు ,భూములను పిఓటి నిషేధిత జాబితా నుండి తొలగించాలి

## మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆలేరు మార్చి 13 ప్రజా జ్యోతి: పేదల ఇండ్లుకు భూములకు కాంగ్రెస్ ప్రభుత్వం పిఓటి ఏర్పాటుచేసి ప్రజల





గుండెల్లో గుబులు పుట్టిస్తున్న పిఓటిని నిషేధిత జాబితా నుండి తొలగించి పేదలకు న్యాయం చేయాలని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ పిఓటి పెట్టడం వల్ల పేద ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు కలుగుతుంటే అప్పు తెచ్చుకుందామని బ్యాంకు దగ్గరకు వెళితే అక్కడ ఆ ప్రాపర్టీ అమ్మడానికి కానీ కొనడానికి కానీ వీలు లేకుండా ఉందని గుర్తించి వారికి లోను ఇవ్వలేక పోతారు. ఇలాంటివి కొత్తవి పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని తొందర్లోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. అనంతరం తాసిల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కుండీ సంపత్, మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య, కౌన్సిలర్లు పాకాల మౌనిక హరీష్, యటా శివ, గ్రామ సర్పంచులు జూకటి అనిల్, మొగుల గాని నరసయ్య, వద్ద శోభన్ బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు జంగా స్వామి, బండ మహేందర్, భాకి శ్రీనివాస్, సంచు మహేందర్, అంగడి బిక్షపతి, మాజీ సర్పంచులు పండరి, లక్ష్మి ప్రసాద్ రెడ్డి, కందుల శంకర్, మాజీ ఉపసర్పంచ్లు మహేందర్, సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి గ్రామములో బిఆర్ఎస్ నాయకులు కిరణ్ నూతన "శైలజ భోజనం హోటల్"ను ఘనంగా ప్రారంభించిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ

వేములపల్లి మార్చి 13(ప్రజా జ్యోతి) : శుక్రవారం వేములపల్లి గ్రామములో





ఏర్పాటు చేసిన 'నూతన శైలజ భోజనం' హోటల్ను బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు మరియు ప్రయాణీకులకు నాణ్యమైన, రుచికరమైన మరియు శుచికరమైన ఇంటి భోజనాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ హోటల్ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. స్వయం ఉపాధి దిశగా యువత అడుగులు వేయడం సంతోషకరమని, హోటల్ నిర్వాహకులకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిద్ధార్థ జ్యోతి ప్రజ్వలన చేసి హోటల్ కార్యకలాపాలను ప్రారంభించారు. హోటల్లో అందించే ఆహార పదార్థాల నాణ్యతను, కిచెన్ పరిసరాలను ఆయన పరిశీలించారు. హోటల్ నిర్వాహకులు మాట్లాడుతూ.. తమ హోటల్లో అతి తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందిస్తామని, కస్టమర్ల సంతృప్తియే తమ ప్రథమ ప్రాధాన్యత అని తెలిపారు. తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన నల్లమోతు సిద్ధార్థ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిర్ర మల్లయ్య యాదవ్, పుట్టల సందీప్, దైద జాన్సన్,జడ మట్టయ్య, నాగవెల్లి శంకర్, పుట్టల పౌల్,పుట్టల రవి, గుందేబోయిన మల్లయ్య,మాతంగి సుదీర్,రాచూరి శివ,ఉగ్గే మునిస్వర్,మాతంగి విజయ్ కుమార్,దామోదర్ రెడ్డి,మాలి శంకర్ రెడ్డి,పగిల్ల శ్రీను, చందు, స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు, హోటల్ యజమాన్యం మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ లో సివిల్ సప్లై అధికారుల విస్తృత దాడులు

## 36 సిలిండర్లు సీజ్, కేసు నమోదు

మిర్యాలగూడ, మార్చి 1 మిర్యాలగూడ పట్టణంలో శుక్రవారం సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్,టాస్క్ ఫోర్స్ అధికారులు సంయుక్తంగా దాడులు







చేసి వ్యాపార అవసరాలకు అక్రమంగా వినియోగిస్తున్న డొమెస్టిక్ సిలిండర్లను సీజ్ చేసి యజమానులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ ఆర్.సైదులు గౌడ్ మాట్లాడుతూ జిల్లా పౌర సరఫరా అధికారి పి. వెంకటేష్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ పట్టణంలో హోటల్స్, ధాబాలు, రిఫీలింగ్ కేంద్రాలలో కమర్షియల్ సిలిండర్లకు బదులుగా అక్రమంగా డోమెస్టిక్ సిలిండర్స్ వినియోగిస్తున్నవారి పలు హోటళ్లు,రెస్టారెంట్లు, దాబాలు, కర్రీ పాయింట్స్ పై దాడులు చేసి 36 సిలిండర్లను సీజ్ చేసినట్లు తెలిపారు. ఆయా షాపుల నిర్వాహకులపై 6ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యాపారం కోసం డొమెస్టిక్స్ సిలిండర్లను వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ దాడులలో పాల్గొన్న సివిల్ సప్లయ్స్ డిప్యూటీ తాహసిల్దార్స్ ఎండీ ముక్తార్,ఏ. దీపక్, ఆర్.జ్యోతి, రెవిన్యూ ఇన్స్పెక్టర్స్,ఎస్. రవీందర్ రెడ్డి, ఏ.సైదులు, కుమార్ రెడ్డి, టాస్క్ఫోర్స్ సిబ్బంది వి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గాయపడిన కార్యకర్తని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ

వేములపల్లి మార్చి 13(ప్రజా జ్యోతి) : వేములపల్లి మండల కేంద్రానికి చెందిన నకిరేకంటి కిషోర్ గత నెల తన పంట పొలం దగ్గర వ్యవసాయ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ క్రింద పడిపోవడంతో తన ఎడమ



కాలు మోకాలి దగ్గర విరిగడం జరిగింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువ నాయకులు ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ తన ఇంటికి చేరుకొని కోశోర్ ను పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పడం జరిగింది.తనకు అవసరమైతే పార్టీ నుండి ఏమైనా సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకుడు చిర్ర మల్లయ్య యాదవ్, స్థానిక సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్, టిడిపి రాష్ట్ర నాయకుడు జడ రాములు యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగవెల్లి శంకర్, వార్డు మెంబర్ మాతంగి సుధీర్, యూత్ నాయకుడు దైద జాన్సన్, పుట్టల పౌలు,పుట్టల రవి, పుట్టల శ్రీను(కల్లు ), పుట్టల సతీష్, నవీన్, పగడాల చందు, రమణపల్లి సంజయ్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అవగాహన





**మెండోరా:మార్చి /13 (ప్రజా జ్యోతి):** మెండోరా మండలంలోని వెల్గటూర్ గ్రామంలో ఉన్న లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో శుక్రవారం టీచర్--పేరెంట్స్ సమావేశంలో హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెండోరా మండల వైద్యాధికారి డాక్టర్ స్వాతి వినూత్న మాట్లాడుతూ 14 సంవత్సరాలు పూర్తిచేసుకున్న బాలికలు తప్పకుండా హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల సర్వికల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ వంటి కొన్ని ప్రమాదకర క్యాన్సర్ల నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్య రక్షణలో తల్లిదండ్రులు ముఖ్యపాత్ర పోషించాలని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ శారద, హెల్త్ సూపర్వైజర్ భీమన్న, ఏఎన్ఎమ్ ప్రమీల, ఆశా కార్యకర్తలు మరియు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం నలుగురు దుర్మరణం





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) మార్చ్. 13** ఇందల్వాయి మండలంలోని గన్నారం వద్ద జాతీయ రహదారి 44పై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి బోల్తా పడటంతో నలుగురు ప్రయాణికులు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. గన్నారం గ్రామం సమీపంలోని జాతీయ రహదారి 44పై ఈ ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి మహారాష్ట్రలోని అకోలా వైపు 22 మంది ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు రాత్రి రెండు గంటల సమయంలో ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో నలుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందగా, మిగతా ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని గాయపడిన వారిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరికొందరిని ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా

# కొట్టాలపల్లి గ్రామంలో డ్రైనేజీ శుభ్రత పనులు

– సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ – గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలు





**కామారెడ్డి రూరల్, మార్చి 13 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రత మరియు సంక్షేమ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడానికి చేపట్టిన "ప్రజా పాలన ప్రణాళిక" కార్యక్రమం భాగంగా కామారెడ్డి మండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో డ్రైనేజీ శుభ్రత పనులను గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామంలో పరిశుభ్రతను మెరుగుపరచడం, దోమలు మరియు వ్యాధులు వ్యాపించకుండా నిరోధించడం లక్ష్యంగా ప్రధాన వీధులు, కాలనీలు, గల్లీలలో ఉన్న డ్రైనేజీలను శుభ్రం చేయిస్తూ చెత్తను తొలగిస్తున్నారు. గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు పరిశుభ్రత చాలా అవసరమని సర్పంచ్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమం మార్చి 6 నుండి జూన్ 12 వరకు మొత్తం 99 రోజుల పాటు నిర్వహించబడుతుంది. ఈ 99 రోజుల కాలంలో గ్రామాల్లో ప్రతిరోజు పరిశుభ్రత కార్యక్రమాలు, చెత్త తొలగింపు, డ్రైనేజీ శుభ్రపరిచే పనులు, గ్రామ అభివృద్ధికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని సర్పంచ్ ఆకుల శ్యామ్ కుమార్ పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతులంటే ఆ.. ఎమ్మెల్యేకు ప్రాణం

యువ నాయకులు మీయపురం శశి కాంత్



**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 13 ప్రజా జ్యోతి** బీర్కూర్ మండలం బీర్కూర్ గ్రామ పెద్ద చెరువు పారకం కింద ఉన్న రైతులకు చివరి ఆయకట్టు రైతులకు పంటకు నీరు అందక పోవడంతో 2 రోజుల క్రితం రైతులు బీర్కూర్ యువ నాయకులు శశికాంత్ కు కలిశారు ఆయన వెంటనే స్పందించి స్థానిక శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన స్థానిక ఎమ్మెల్యే వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి సంబధిత ఎ ఇ తో మాట్లాడి రైతుల పొలాలకి నీరు చివరి ఆయకట్టు వరకు నీరు అందాలని సూచించారు. రాత్రికి రాత్రి సంబంధిత ఏఈకి ఫోన్లో మాట్లాడి బీర్కూర్ పెద్ద చెరువు కింద ఉన్న రైతుల పొలాలకు నీరందించాలని చెప్ప డముతో ఏఈ సంబంధిత అధికారులకు చెప్పి నీళ్లు విడిపించారు. సమస్య తిరిపోవడముతో రైతులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కి సహకరించిన మియాపురం శశికాంత్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

### తిరుమన్‌పల్లి కేజీబీవీ

# పాఠశాలలో విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చ్. 13** ఇందల్వాయి మండలంలోని తిరుమన్ పల్లి కస్తూర్బా గాంధీ బా లిక విద్యాలయం (ఖ+దీఎ)లో విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించేందుకు ప్రత్యేక హెల్త్ స్కానింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా దంత వైద్యుడు విద్యార్థినుల పళ్ల ఆరోగ్యాన్ని పరిశీలించగా, హాయ్ టెన్షన్ శారీరక అభివృద్ధిని పరిశీలించేందుకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా మానసిక ఒత్తిడి, డిప్రెషన్ సమస్యలు ఉన్న విద్యార్థినులను గుర్తించేందుకు ప్రత్యేకంగా మానసిక నిపుణుడు (సైకాలజిస్టు) ద్వారా కౌన్సిలింగ్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఏఎన్ఎం శారద మాట్లాడుతూ విద్యార్థినుల సమగ్ర అభివృద్ధి కోసం ఇలాంటి ఆరోగ్య పరీక్షలు తరచుగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భానుప్రియ ఆశ వర్కర్ జ్యోతి ప్రియాంక పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణి

– వైఎస్ జగనన్న యువ సేన



**కమ్మర్‌పల్లి మార్చ్ 13,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ లో జిల్లా పరిషత్ పాఠశాల లో 10 వ తరగతి విద్యార్థులకు వై ఎస్ జగనన్న యువసేన ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్ ,పెన్నులు' స్కేల్స్ అవారి సుభాష్ పంపిణి చేశారు. విద్యార్థులకు ఎగ్జామ్స్ కోసం ట్రాన్స్ పోర్ట్ ఆటో చార్జీలు కూడ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చోటు, అనిరుధ్, అఖిలేష్., అనోజ్. సందీప్, అక్షయ్, అజయ్, సాయి, అర్షిత్, అక్షయ్, అరవింద్ పాండా,వెంకీ, విష్ణు. వాసు. లోకేష్ నితిన్,రక్షిత్,మహేశ్. శశి, దయానందు లు పాల్గొన్నారు.

### విద్యార్థుల

# మానసికాభివృద్ధికి ఆటబొమ్మల పంపిణీ





**కామారెడ్డి రూరల్, మార్చి 13 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండల కేంద్రంలోని ఇస్రోజీవాడి ప్రభుత్వ పాఠశాలలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల మానసికాభివృద్ధి, సృజనాత్మకత పెంపొందించేందుకు ఆటబొమ్మలను పంపిణీ చేసింది. చిన్నారులు ఆటల ద్వారా నేర్చుకునే విధానాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. పాఠశాల స్థాయిలో విద్యార్థులలో ఆనందభరితమైన విద్యా వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఆటబొమ్మలను అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులకు వివిధ రకాల ఆటబొమ్మలను పంపిణీ చేశారు. ఆటల ద్వారా పిల్లల్లో చురుకుదనం, సృజనాత్మకత, ఆలోచనా శక్తి పెరుగుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అలాగే చిన్నారులు చదువుతో పాటు ఆటలలో కూడా పాల్గొనడం ద్వారా వారి మానసిక, శారీరక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆటబొమ్మలు చిన్నారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. విద్యార్థులు పాఠ్యాంశాల పట్ల ఆసక్తి పెంచుకోవడంలో కూడా ఆటబొమ్మలు సహాయపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, రంజిత, మౌనిక, జ్యోతి పాల్గొన్నారు. అలాగే అమ్మ ఆదర్శ కమిటీ సభ్యురాలు కవిత హాజరై విద్యార్థులకు ఆటబొమ్మలను అందజేసి వారిని ప్రోత్సహించారు. విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం చిన్నారుల అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా, సామూహిక భావన, నాయకత్వ లక్షణాలు కూడా ఆటల ద్వారా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు మరియు ఇతరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు మరింతగా కొనసాగించాలని కోరారు.

### కామారెడ్డిలో ఘనంగా తొలి తెలుగు మహిళా

# కవయిత్రి కుమ్మర మొల్ల మాంబ 586వ జయంతి

– మొల్ల మాంబ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

– టీఆర్‌కేఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 13. (ప్రజాజ్యోతి)** తెలుగు సాహిత్యంలో అపూర్వమైన స్థానం సంపాదించిన మహా తొలి తెలుగు కవయిత్రి ఆత్మకూరి కుమ్మర మొల్ల మాంబ 586 వ జయంతిని కామారెడ్డి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం (టీఆర్‌కేఎస్) కామారెడ్డి జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఆర్‌కేఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమార్ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాకూరి మోహన్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సాధారణ కుమ్మరి కుటుంబంలో జన్మించిన మొల్ల తన ప్రతిభతో తెలుగు సాహిత్యానికి విశిష్టమైన సేవలందించారని తెలిపారు. ఆమె రచించిన మొల్ల రామాయణం తెలుగు భాషకు గొప్ప గౌరవాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. సమాజానికి ఆదర్శంగా నిలిచిన మహాకవయిత్రి మొల్ల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. మొల్ల జయంతి సందర్భంగా శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆమె సేవలను స్మరించుకుంటూ కుమ్మరి సంఘం నాయకులు మొల్ల జీవితం, సాహిత్య సేవలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సత్తయ్య, సంతోష్ కుమార్, భూమయ్య, విట్టల్, సత్యనారాయణ, బిక్షపతి, రమేష్, సత్యం, అంజయ్య, కిషన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే భూపతి రెడ్డిని కలిసిన

# ఇందల్వాయి నూతన తహసీల్దార్

– నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యేతో భేటీ

– ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించిన తహసీల్దార్ ఆర్ఐ పలు అంశాల చర్చ



**ఇందల్వాయి (ప్రజాజ్యోతి న్యూస్) మార్చ్.13** ఇందల్వాయి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన బాలయ్య శుక్రవారం నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డా.ఆర్.భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం మండలంలోని పలు అంశాల పై ఎమ్మెల్యే తో చర్చించారు. ఎటువంటి ఇబ్బందులకు తావులేకుండా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. స్థానిక ఆర్ఐ గంగాప్రసాద్ ఉన్నారు.

# పరీక్షలు సజవుగా జరిగేందుకు చర్యలు



**కమ్మర్‌పల్లి మార్చ్ 13,ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్సి పరీక్షా కేంద్రలను,ఎస్ఎస్సి పరీక్షలు రాయబోయే విద్యార్థుల హాల్ టికెట్ నంబర్లను పరిశీలిస్తూ, పరీక్షలు సజావుగా మరియు క్రమబద్ధంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్ కె,గంగాధర్ డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ కృష్ణ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పసుపుల సాయన్న , అలాగే ఇన్విజిలేషన్ బృందం సభ్యులు సమగ్రంగా పర్యవేక్షణ నిర్వహించారు. వారి పర్యవేక్షణలో పరీక్షా కేంద్రంలో అన్ని ఏర్పాట్లు సక్రమంగా జరిగి, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోబడినట్లుతెలిపారు .

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 108 మంది

# రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేత: సీతాలే రమేష్



**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 13ప్రజా జ్యోతి** బీర్కూరు మండల కేంద్రంలో108 రక్త దాతలకు భిర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ అందజేత కార్యక్రమం ఏర్పాటు చేశారు రక్త దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడంతో వారికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్ సీతాలే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలె రమేష్,సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు మేకల విఠల్ ,కందకుర్తి సంతోష్ ,వీరయ్య మరియు యువకులు పాల్గొన్నారు.

### అయ్యప్ప ఆలయ

# నిర్మాణానికి విరాళం అందజేత



**నాగిరెడ్డిపేట్,మార్చి13(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయానికి నిర్మాణానికి చినుర్ గ్రామానికి చెందిన కొండ మీరాతాయి రూ.21 వేల 111 విరాళాన్ని అందజేశారు.శుక్రవారం అయ్యప్ప సేవా సమితి సభ్యులకు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్,ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,గోపాల్ పేట్ గ్రామ సర్పంచ్ వంశీ గౌడ్, అయ్యప్ప సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాల అడ్మిషన్లు

– ఎంఈఓ ఆనంద్ రావు



**రామారెడ్డి మార్చ్ 13 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని క్రీడా పాఠశాలల అడ్మిషన్ల జరుపబడునని నాలుగవ తరగతి విద్యార్థులు ఆన్లైన్లో అప్లై చేసుకున్న విద్యార్థులకు సోమవారం 16వ తేదీన ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామారెడ్డి ప్రాంగణంలో విద్యార్థులకు క్రీడలు నిర్వహించి సెలక్షన్ చేయబడుతుందని ఇట్టి పోటీలోని విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని ఆయా పాఠశాలల నుండి అప్లై చేసుకున్న విద్యార్థులు ఈనెల 16వ తేదీ న రామారెడ్డి పరేడ్ గ్రౌండ్ కు ఉదయం 9 గంటల వరకు చేరుకోవాలని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

# గృహ గ్యాస్ హోటల్లోపాలు

టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు!





**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పట్టణంలోని పలు వాణిజ్య సముదాయాలపై సివిల్ సప్లై స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు శుక్రవారం మెరుపు దాడులు నిర్వహించారు. గృహ అవసరాలకు వినియోగించాల్సిన గ్యాస్ సిలిండర్లను హోటళ్లు, రెస్టారెంట్లలో అక్రమంగా వాడుతున్నారన్న పక్కా సమాచారంతో ఈ తనిఖీలు చేపట్టారు. పట్టణంలో సుమారు 29 హోటళ్లు, టీ స్టాళ్లు మరియు ఇతర వ్యాపార సంస్థల్లో అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో వివిధ కంపెనీలకు చెందిన మొత్తం 46 సిలిండర్లను అధికారులు పట్టుకున్నారు. 38 హెచ్ పి గ్యాస్, 6 భారత్ గ్యాస్, 2 ఇండియన్ గ్యాస్ సిలిండర్లు ఉన్నట్లు గుర్తించి, స్థానిక హెచ్.పి గ్యాస్ గోదాముకు తరలించారు.

**అక్రమ వినియోగదారులపై కేసులు: డీఎస్పీ**

డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్ అవసరాలకు వాడటం చట్టరీత్యా నేరమని ఉమ్మడి మెదక్ - మహబూబ్ నగర్ జిల్లాల సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ డీఎస్పీ వెంకటేశం పేర్కొన్నారు. గ్యాస్ కొరతను దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ దాడులు చేశామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పట్టణంలో ఇలాంటి తనిఖీలు ఇకపై నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ సీఐ పండరి, ఏఎస్ఓ నిసార్, జిల్లా సివిల్ సప్లై ఇన్‌స్పెక్టర్ నరసింహులు, డీటీలు నాగరాజు, గణేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్ ది బెస్ట్



పదవ తరగతి విద్యార్థులకు శుభాశీస్సులు
- మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్ధిపేట , మార్చి 13 ,(ప్రజాజ్యోతి) :** నేటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థినీ, విద్యార్థులకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సందేశం ఇస్తూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సంవత్సరం పొడవునా కష్టపడి చదివిన పాఠాలు ఇప్పుడు ఫలితాల రూపంలో బయటపడే సమయం వచ్చిందన్నారు. భయపడకుండా, ఏకాగ్రతతో పరీక్షలు రాస్తే విజయం తప్పకుండా సాధ్యమవుతుందని చెప్పారు. విద్యార్థులు తమ చదువు ద్వారా చదివిన పాఠశాలకు, సిద్దిపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ఆశలు ఎంతో కీలకమని ఆయన తెలిపారు. వారి ఆశయాలను నెరవేర్చేలా ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థుల ఫలితాల్లో సిద్దిపేట జిల్లా అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. విద్యా శాఖ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించామని తెలిపారు. సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అలాగే డిజిటల్ కంటెంట్ పుస్తకాలు అందజేసి, విద్యార్థులు పరీక్షలకు మరింత సన్నద్ధం అయ్యేలా చర్యలు చేపట్టామని వివరించారు.విద్యార్థులు తమ భవిష్యత్తుకు బలమైన పునాది అయిన పదవ తరగతి పరీక్షలను ఎంతో ముఖ్యంగా భావించి కృషి చేయాలని సూచించారు. గతంలో మంచి మార్కులు సాధించిన పలువురు విద్యార్థులు రాజీవ్ గాంధీ యూనివర్సిటీ అఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ లో ప్రవేశాలు పొంది ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని గుర్తుచేశారు. విద్యార్థులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించడంతో పాటు వారికి ఉత్తరాలు పంపించి ప్రోత్సాహం అందించానని తెలిపారు. ఈ కార్యక్రమాలకు విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన రావడం ఆనందంగా ఉందన్నారు.

## మాజీ సర్పంచ్ రేవప్ప మనవడి పుట్టినరోజు వేడుకల్లో రాజకీయ ప్రముఖులు ఎమ్మెల్యే, సోదరుడు చంద్రశేఖర్ రెడ్డి కర్నె శ్రీనివాస్



**నారాయణఖేడ్ మార్చి 13 ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం మయి కోడ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బిరంధర్ కౌసల్య రేవప్ప దంపతుల కుమారుడు శివకుమార్ దంపతుల ఏకైక పుత్రుడు పుట్టినరోజు వేడుకలు కర్ణాటక రాజధాని బీదర్ కాడ్ వాద్ చాత్ నల్లి లోని ప్రసిద్ధి చెందిన వింటేజ్ రిసార్ట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రముఖులు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సోదరుడు పి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ శెట్కార్ అల్లుడు టి పి సి సి సభ్యులు కర్నె శ్రీనివాస్, ప్రముఖులు, బంధుమిత్రులు భారీ ఎత్తున హాజరై చిన్నారి తత్విక్ చంద్ర అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పలు గ్రామాలకు
# రూ.2 కోట్ల ఎన్ఆర్ ఇజిఎస్ నిధులు

– సీసీరోడ్ల నిర్మాణానికి శ్రీకారం



**జహీరాబాద్, మార్చ్ 13(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధుల ద్వారా రూ. 2 కోట్లు మంజూరు అయ్యాయని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావుతెలిపారు .మంజూరైన ఈ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు రేపటి నుంచే ప్రారంభం కానున్నాయని ఆయన చెప్పారు. రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని, ముఖ్యంగా వర్షాకాలంలో మట్టి రోడ్ల వల్ల ఎదురయ్యే ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించే దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.ఇదిలా ఉండగా, నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ. 2 కోట్లు నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన ఎమ్మెల్యే మాణిక్ రావుకి స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

– ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పిలుపు




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-2 వాలంటీర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో భాగంగా శిబిర ఇన్‌చార్జ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెండోవ రోజు 50 మంది వాలంటీర్లు గ్రామ పరిసరాల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, బట్ట సంచుల వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా.రమేష్, హేమంత్ కుమార్, రాజు, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మన్నాపూర్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా అధికారుల బృందం తనిఖీ





**జహీరాబాద్, మార్చ్ 13(ప్రజా జ్యోతి న్యూస్)** మన్నాపూర్ పాఠశాలలో శుక్రవారం జిల్లా అధికారుల బృందం తనిఖీ చేయడం జరిగింది, పాఠశాలలో అన్ని రికార్డులు పరిశీలించడం, ఎఫ్ ఎల్ ఎస్, ఎఫ్ ఎల్ ఎన్, ఉపాధ్యాయుల తరగతి అబ్జర్వేషన్, టిఎల్ఎం పరిశీలించడం జరిగింది. ఆ పాఠశాల పట్ల జిల్లా అధికారులు సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవంతో పాటు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి, ప్రధానోపాధ్యాయు లుగా 5వ తరగతి నందిని, ఉపాధ్యాయు లుగా అభిలాష్, అవిలాష్, చంద్రకళ, వివేక్ నంద పాత్రలు ధరించి, పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, జిల్లా టీం అధికారులు వహబోద్దీన్, నిమ్మల కిష్టయ్య విద్యార్థులను అభినందించి, మెడల్స్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి పద్మ, ఉపాధ్యా యులు యేసయ్య, స్కావెంజర్ సంజు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

# చెరువుకు నీటి విడుదల చేయాలని రైతుల ధర్నా



**సిద్ధిపేట రూరల్ , మార్చి 13 ,(ప్రజాజ్యోతి) :** చింతమడక చెరువు నుంచి తూము ద్వారా నీటిని విడుదల చేసి అంకంపేట చెరువుకు పంపించాలని కోరుతూ రైతులు లక్ష్మీదేవిపల్లి స్టేజ్ వద్ద శుక్రవారం రైతులు ధర్నా నిర్వహించారు. సీతారాంపల్లి , అంకంపేట, లక్ష్మీదేవిపల్లి గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వ్యక్తం చేశారు.రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం సాగు చేసిన పంటలు నీటి కొరతతో ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లన్నసాగర్ నుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని పెంచి దమ్మచెరువు మీదుగా చింతమడక పెద్ద చెరువులోకి నీటిని విడుదల చేస్తే దిగువ ప్రాంతాల్లో ఉన్న పంట పొలాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి చెరువుకు నీటి ప్రవాహాన్ని పెంచాలని రైతులు కోరారు.ధర్నా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చించారు. రైతుల సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు తమ ఆందోళనను విరమించారు.

## గ్యాస్ కొరతపై
# వెంటనే చర్యలు తీసుకోవాలి




**సిద్దిపేట రూరల్ , మార్చి 13,( ప్రజాజ్యోతి) :** జిల్లాలో పెరుగుతున్న ఎల్పీజీ గ్యాస్ కొరతను నియంత్రించి, దాన్ని ఆసరాగా చేసుకుని బ్లాక్ మార్కెట్ దందా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన లెఫ్ట్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా బీఎల్పీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తలారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలను ముందుగానే అంచనా వేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇరాన్ ఇజ్రాయిల్ అమెరికా మధ్య యుద్ధ పరిస్థితులు తలెత్తే అవకాశాలు ఉన్నప్పటికీ, దేశంలో మూడు నెలలకు సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రులు ప్రకటించారని గుర్తుచేశారు.యుద్ధ పరిస్థితులు ప్రారంభమై రెండు వారాలు కూడా గడవకముందే గ్యాస్ కొరత ప్రభావం సామాన్య ప్రజలపై పడుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ కొరతతో పాటు భవిష్యత్తులో పెట్రోల్, డీజిల్ ఇతర నిత్యావసర వస్తువుల ధరలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరాను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన కోరారు. అలాగే నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిస్థితి కొనసాగితే దేశం, రాష్ట్రం, జిల్లాలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే అవకాశముందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీడీఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దబ్బెట ఆనంద్, బీఎల్టీయూ నాయకుడు ర్యాకం మహేష్, బీఎల్పీ జిల్లా నాయకులు దబ్బెట భగవాన్, సడిమెల బాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో
# సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

– ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**కొండాపూర్ ప్రజాజ్యోతి** కొండాపూర్ మండలంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నేడు శంకుస్థాపన పర్యటన చేయనున్నారు. పలు గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన సీసీ రోడ్ల పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శంకుస్థాపన చేస్తారని పార్టీ అధ్యక్షులు విట్టల్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు.పర్యటన వివరాలు. మొదట అనంతసాగర్ 07:35,సైదాపూర్ 08:30, మారేపల్లి 09:00, శివన్నగూడెం 10:30, హరిదాస్‌పూర్ 11:00, తమ్మలిభాయి తండా 11:25, మునిదేవునిపల్లి మధ్యాహ్నం 12:00 గంటలకు, గుంతపల్లి మధ్యాహ్నం 12:30 గంటలకు, గిర్మాపూర్ మధ్యాహ్నం 01:00, కొండాపూర్ 01:30, భూమి పూజ కార్యక్రమం ఉంటుందని కావున పార్టీ కార్యకర్తలు నాయకులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఆధ్యాత్మిక కేంద్రాలే ఆలయాలు

- పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలి
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన
- అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తాం
- మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరామ్ సంగీత
- రవీందర్









**దుబ్బాక ప్రతినిధి , మార్చి 13 (ప్రజా జ్యోతి)** ఆలయాల అభివృద్ధి చెందినప్పుడే పట్టణం బాగుంటుందని, అలాంటి ఆలయాలకు ప్రతి ఒక్కరు తమ వంతుగా కృషి చేసినప్పుడే మరింత అభివృద్ధి జరుగుతుందని దుబ్బాక మున్సిపల్ చైర్పర్సన్ శ్రీరామ్ సంగీత - రవీందర్ అన్నారు. శుక్రవారం రోజున దుబ్బాక పట్టణంలోని 19 వ వార్డులోని వితలేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో, మరియు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకే పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ప్రతి ఒక్కరు కృషి చేస్తున్నందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో పారిశుద్ధ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. అంతేకాకుండా డబుల్ బెడ్ రూమ్ వద్ద పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని తోటి కౌన్సిలర్లతో కలిసి అధికారులకు సూచించారు. పరిశుభ్రమైన వాతావరణ కోసం ప్రజలు అధికారులు కలిసి పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్, ఆయా వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు





**రాయికోడ్ మార్చి 13 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని బస్టాండ్ పరిసరాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్ఐ చైతన్య కిరణ్ తెలిపారు. మొట్లకుంట సంగమేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విట్టల్, ఎస్ఐ చైతన్య కిరణ్, వరం మాజీ వైస్ చైర్మన్ తుకారం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవికాలంలో తీవ్ర ఎండల కారణంగా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, వారికి తాగునీరు అందించేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ఒక గొప్ప ప్రజా సేవ అని తెలిపారు. సమాజంలో మానవ సేవే మాధవ సేవ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లేశం, గ్రామ పెద్దలు విట్టల్‌రావు కులకర్ణి, సంసాన్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామ పరిశుభ్రతకు శ్రీకారం

పజాపాలన ప్రగతి ప్రణాళికలో అవగాహన



**కొమురవెల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి):-** గ్రామంలో వ్యాధుల నివారణకు పరిశుభ్రత ఎంతో అవసరమని గ్రామ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 8వ రోజు శుక్రవారం రసులాబాద్ గ్రామంలో "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం గ్రామ ప్రజలు తమ ఇళ్లలో ఉన్న వాటర్ ట్యాంకులు, డ్రమ్‌లు, నీటి తొట్టిలలో నీటిని నిల్వ ఉంచకుండా పూర్తిగా శుభ్రం చేసి ఎండలో ఆరబెట్టిన తర్వాత మరుసటి రోజు నీరు నింపుకోవాలని సూచించారు. ఇలా చేయడం వల్ల దోమలు పెరగకుండా ఉండి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్, మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, వార్డు సభ్యులు మల్లేశం, బౌదుర్ పరశురాములు, శ్రీకాంత్, లక్ష్మి, వెంకటేశం, గ్రామ సిబ్బంది, మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బొట్లొని తండా గిరిజన ఆశ్రమ పాఠశాలలో షీ టీం అవగాహన కార్యక్రమం






**కొడంగల్ మార్చ్ 13 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్నేహా మెహ్రా అలాగే పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కొడంగల్ నియోజకవర్గం బొంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొట్లొని తండా గిరిజన ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం పరిగి సబ్‌డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్రమ్‌సింగ్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, డయల్ 100, షీ టీం సహాయ నంబర్ 181, సీసీ కెమెరాల ప్రాముఖ్యత, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాలపై (హెల్ప్‌లైన్ నంబర్ 1930) విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, షీ టీం సభ్యురాలు బి. సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో హెచ్‌పీ గ్యాస్ సెంటర్‌పై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- వినియోగదారులకు ఇబ్బంది లేకుండా గ్యాస్ సరఫరా చేయాలి
- నిర్వాహకులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 13 (ప్రజా జ్యోతి):** జిల్లాలో గృహ వినియోగ హెచ్‌పీ గ్యాస్ సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని హెచ్‌పీ గ్యాస్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్యాస్ సిలిండర్ల నిల్వలు, పంపిణీ విధానం, బుకింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సరఫరా జరుగుతున్నదా అనే అంశంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్యాస్ బుకింగ్ నుంచి డెలివరీ వరకు నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు. గ్యాస్ సెంటర్‌లో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా, అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయా అనే అంశాలను కూడా పరిశీలించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని, ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ పరిశీలనలో డీఎంసీఎస్ మురళీకృష్ణ, డీఎస్ఓ సుదర్శన్, సంబంధిత శాఖ అధికారులు, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం సోదరీ సోదరీమణులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన బొబ్బ నవత రెడ్డి



**శేరిలింగంపల్లి,మార్చ్13 (ప్రజాజ్యోతి):** చందానగర్ డివిజన్ భావనిపురం వీకర్ సెక్షన్ బస్తి లో ఉన్న మజీద్ ఏ గౌసియా మజీద్, వేముకుంట బస్తీలో లో ఉన్న మోహమ్మదీయా మజీద్ లో బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్,మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో 2 బస్తిల లో ఉన్న మొత్తం ముస్లిం మైనారిటీ సోదరులకు, సోదరీమణులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి పండగ శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మొయినుద్దీన్, అల్తాఫ్, అఖిల్, శభనా, బాబా, ప్రకాష్, గౌస్, ప్రమోద్, అంజి, శేఖర్, మల్లేష్ యాదవ్, ఉపేందర్, బాల కృష్ణ యాదవ్,అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

- నల్లచెరువు దగ్గర ప్రజలకు ఉపయోగపడే విధంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి
- మున్సిపల్ కమిషనర్ జి. శ్రీజన, ఐఏఎస్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, మార్చి 13 (ప్రజాజ్యోతి) :** సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి.శ్రీజన, ఐఏఎస్‌ని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మర్యాద పూర్వకముగా కలిసి కూకట్ పల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని వినతి పత్రాన్ని అందించారు. అలాగే కూకట్ పల్లి నల్ల చెరువు ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయడం జరిగింది కానీ చెరువు దగ్గర పలు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఇందులో భాగంగా మహిళలకు, పురుషులకు, చిన్న పిల్లల పార్కు ఆట పరికరాలు, వాకింగ్ ట్రాక్, యోగ, ఇండోర్ స్టేడియం, పార్కులో 30 బెంచీలు, లైబ్రరీ మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. అలాగే రామారావు నగర్ నాలా పనులు చేపట్టడం జరిగింది ఇట్టి నాలాపై సుమారుగా 500 ఫీట్లు పనిచేయవలసిందే కావున నాలాపై స్లాబ్ ఏర్పాటుకి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాల్సిందిగా కోరారు. అలాగే మూసాపేట చౌరస్తా నుండి ఆంజనేయ నగర్ వరకు రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని, బాలానగర్ గత కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజలకు ఉపయోగపడుతున్న రాజు కాలనీ కమ్యూనిటీ హాలు ఈఎస్ఐ డిస్పెన్సరీగా కేటాయిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదు అని, స్థానిక పేదల అవసరాల కోసం నిర్మించిన కమ్యూనిటీ హాలు ను ఈఎస్ఐ కి అప్పగించారు అన్న నిర్ణయాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే కమ్యూనిటీ హాల్ను యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు, పండాల సతీష్, మందాడి శ్రీనివాస రావు, సబిహా గౌసుద్దీన్, మాధవరం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సక్రమంగా సన్న బియ్యం పంపిణీ చేయాలి





**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 13 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగా సన్న బియ్యం లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశించారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని చౌక ధరల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రేషన్ షాప్‌లో బియ్యం, చక్కెర తదితర అవసరమైన సరుకుల నిల్వలను ఆయన పరిశీలించారు. లబ్ధిదారులకు సరుకులు సమయానికి అందుతున్నాయా అనే విషయాన్ని డీలర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే వేయింగ్ మిషన్‌లో బరువులను పరిశీలించి కొలతలు సరిగా ఉన్నాయా అని తనిఖీ చేశారు. ఇప్పటి వరకు ఎంత స్టాక్ వచ్చింది, ఎంత వరకు పంపిణీ జరిగింది, ఇంకా ఎంత నిల్వలో ఉందన్న వివరాలను డీలర్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆయన సూచించారు. సరుకుల బరువుల విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీనారాయణ, డీఎంసీఎస్ మురళీకృష్ణ, డీఎస్ఓ సుదర్శన్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలి

– పత్లావత్ గోవింద్ నాయక్ – భారత్ ముక్తి మోర్చా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం



**పరిగి, మార్చి 13 (ప్రజాజ్యోతి) :** దేశంలో నిర్వహించబడుతున్న జనగణనలో ఓబీసీ కులాల కోసం ప్రత్యేక కాలమ్‌ను చేర్చాలని భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పత్లావత్ గోవింద్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కుల ఆధారిత ఓబీసీ జనాభా గణనకు క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నప్పటికీ, జనాభా గణన నోటిఫికేషన్‌లో ఓబీసీ కులాల కోసం కాలమ్ ఇవ్వకపోవడం ఓబీసీలకు ద్రోహం చేయడమేనన్నారు. అందువల్ల ఈ సంవత్సరం నిర్వహిస్తున్న జనగణనలోనే ఓబీసీ కులాల కోసం ప్రత్యేక కాలమ్ ప్రవేశపెట్టి, వారి జనాభా ప్రతిపాదికన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రక్షణకు ఉన్న యూజీసీ చట్టాన్ని దేశవ్యాప్తంగా కచ్చితంగా అమలు చేయాలని, వారికి అనుకూలంగా కఠినమైన యూజీసీ బిల్లును తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక 2011 సంవత్సరానికి ముందు నియమించబడిన ఉపాధ్యాయులను ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుండి మినహాయించాలని కూడా వినతిపత్రంలో పేర్కొన్నారు.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం దేశవ్యాప్తంగా 725 జిల్లాల్లో నిరసనలు, ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోర్ బంజారా హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వేరేందర్ నాయక్, భారత్ ముక్తి మోర్చా నాయకులు భీమ్లా నాయక్, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రతకు ప్రతి పౌరుడు బాధ్యత వహించాలి

– మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి – చేవెళ్ల మున్సిపల్ 12వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం



**చేవెళ్ల, మార్చి 13 (ప్రజా జ్యోతి) :** పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి పౌరుడు బాధ్యతతో వ్యవహరించాలని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశం వార్డు కౌన్సిలర్ అతెల్లి మనీషా అనంత్ రెడ్డితో కలిసి కాలనీలో పర్యటించి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. వీధుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని మున్సిపల్ కార్మికులతో తొలగింపజేసి పరిసరాలను శుభ్రపరిచారు. అలాగే స్థానికులతో మాట్లాడి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ సమతా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టణ పరిశుభ్రతకు ప్రతి పౌరుడు బాధ్యత వహించాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్త బండ్లలో వేయాలని ప్రజలకు సూచించారు. పరిశుభ్రతపై ప్రజలు అవగాహనతో సహకరిస్తేనే పట్టణం స్వచ్ఛంగా, ఆరోగ్యకరంగా ఉంటుందని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు బండారు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, కృష్ణా నాయక్, వార్డు ఆఫీసర్ చంద్రకాంత్, భాజపా నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, అశోక్, గణేష్, ప్రశాంత్ రెడ్డి, కాలనీ వాసులు టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, సాయి కిరణ్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐరిష్ పబ్ సంస్కృతిని ప్రతిబింబించేలా ఐరిష్ ట్రయల్

- ఒక సరికొత్త వేడుకను ప్రారంభించిన రాయల్ ఛాలెంజ్
- హైదరాబాద్ మాదాపూర్‌లో కాక్ అండ్ బుల్ వేదికగా ఐరిష్ పబ్ అనుభవానికి ప్రతీకగా నిలిచే
- స్నేహం, అనుబంధం, సంగీతం వంటి అంశాలను ఈ వేడుక ప్రతిబింబించింది







**శేరిలింగంపల్లి,మార్చ్ 13 (ప్రజాజ్యోతి):** రాయల్ ఛాలెంజ్ తన సరికొత్త విస్కీ బ్లెండ్ ఐరిష్ ట్రయల్‌ను ఒక అద్భుతమైన బార్ అనుభవంతో ప్రారంభించింది. హైదరాబాద్ మాదాపూర్‌లో కాక్ అండ్ బుల్ వేదికగా ఐరిష్ పబ్ అనుభవానికి ప్రతీకగా నిలిచే స్నేహం, అనుబంధం, సంగీతం వంటి అంశాలను ఈ వేడుక ప్రతిబింబించింది. ఈ ప్రారంభ వేడుకలో ఐరిష్ ట్రయల్‌ను వివిధ రకాలుగా ప్రదర్శించారు. ఇంటరాక్టివ్ షోకేస్ జోన్‌లు, బ్రాండెడ్ పబ్ గేమ్‌ల నుండి లైవ్ ఐరిష్ సింగాలాంగ్ ప్రదర్శనలు, ప్రత్యేకమైన కాక్టెయిల్స్ వరకు అనేక అంశాలు ఇందులో ఉన్నాయి. అతిథులు ఆవిష్కరణ క్షణాన్ని వీక్షించడమే కాకుండా ఐరిష్ కాఫీ, ఐరిష్ ఓల్డ్ మెయిడ్, ఐరిష్ బక్, ఐరిష్ సోర్, పికిల్డ్ ట్రయల్ వంటి రకరకాల కాక్టెయిల్స్‌ను రుచి చూశారు. ఈ డ్రింక్స్ బ్లెండ్ వైవిధ్యతను, దానిలోని మృదుత్వాన్ని చాటిచెప్పాయి. రాయల్ ఛాలెంజ్ ఐరిష్ ట్రయల్ ప్రస్తుతం తెలంగాణలో మాత్రమే అందుబాటులో ఉంది. దీని ధరలు 750 మి.లీకి 1360 రూపాయలు, 375 మి.లీ కి 680 రూపాయలు, 180 మి.లీకి 340 రూపాయలుగా ఉన్నాయి.మరింత విస్తరిస్తోంది. దయాజియో ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రుచిరా జైట్లీ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ప్రస్తుతం వినియోగదారులు మద్యం విషయంలో కొత్త రకమైన, అంతర్జాతీయ స్థాయి అనుభవాలను కోరుకుంటున్నారు. విస్కీ విభాగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అసలైన రుచి, మృదుత్వం, కొత్తదనం ఉండేలా చూసుకుంటున్నారు అని పేర్కొన్నారు. దయాజియో ఇండియా రాయల్ ఛాలెంజ్ ఐరిష్ ట్రయల్‌తో తన ప్రీమియం ఉత్పత్తులను అంతర్జాతీయ విస్కీ శైలులను భారతీయ వినియోగదారులకు పరిచయం చేస్తూనే, నేటి కాలపు వేడుకలకు తగినట్లుగా సులభంగా నచ్చే మృదువైన రుచిని ఇది అందిస్తోంది. భారతదేశంలో ఐరిష్ విస్కీని ఆస్వాదించే విధానంలో ఈ బ్లెండ్ ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది.

## చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం

ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువు, కుమ్మరికుంట చెరువుల్లో పేరుకుపోయిన గుఱ్ఱపుడెక్క ఆకును పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వాకర్స్ మాట్లాడుతూ ఇక్కడికి వాకింగ్ రావాలంటే దోమల వల్ల మాకు ఎక్కడ విషరోగాలు వస్తాయో అని బయపడుతున్నామని అన్నారు. ఇట్టి దోమల ప్రభావం వల్ల చాలామంది ఉదయం మరియు సాయంత్రం పూట వాకింగ్ రావడానికి జంకుతున్నారు అని అన్నారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత భారస ప్రభుత్వంలో ప్రజ సమస్యల మీద ఎంతో చిత్తశుద్ధితో ముందుచూపుతో ఆలోచించి నియోజకవర్గ పరిధిలోని చెరువుల్లో గుఱ్ఱపుడెక్క ఆకు పేరుకొనిపోకుండా కాలనీవాసుల సౌలభ్యం కోసం దోమల నివారణకు డ్రోన్స్ సహాయంతో ప్రయోగాత్మకంగా పరీక్షలు నిర్వహించి సఫలీకృతం కావడం జరిగింది. అలాగే చెరువుల్లో దోమల వల్ల ఉత్పన్నం అయ్యే లార్వాను అరికట్టడానికి వేలాది గంబూజియా జాతికి చెందిన చేప పిల్లలను చెరువులోకి వదలడం వల్ల అవి లార్వాను మింగేయడం జరిగింది. తద్వారా దోమల వ్యాప్తి అరికట్టడం జరిగింది. అలాగే డ్రోన్ పరిజ్ఞానం ఉపయోగించి చెరువు మధ్యలోకి వెళ్లడం సాధ్యం కాని చోట్ల కూడా దోమల నివారణకు మందులు చల్లడం జరిగింది అని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ఇట్టి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యాల మీద దృష్టి పెట్టకుండా చెరువుల్లో పెరుకుపోతున్న గుఱ్ఱపుడెక్క ఆకును తొలగించకుండా నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తుంది. ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్న హులుకులేదు పలుకులేదని అన్నారు. ప్రస్తుతం ఉదయం మరియు సాయంత్రం పూట వాకింగ్ కోసం రావాలంటే దోమల దండయాత్ర వల్ల ఎక్కడ మలేరియా,డెంగీ జ్వరాలు వస్తాయో అని ప్రజలు భయపడుతున్నారు అని అన్నారు. కొందరు కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తూ తమ పబ్బం గడుపుతున్నారు అని విమర్శించారు. ఇట్టి ప్రభుత్వం ఫోర్త్ సిటీ అని గొప్పలు చెప్పుకుంటు ప్రస్తుతం ఉన్న సీటీని కాపాడుకోలేక తంటాలు పడుతుంది అని అన్నారు. జంటనగారాల అభివృద్ధి గాలికి వదిలారని అన్నారు. సాయంత్రం పూట వాకింగ్ పోతే పక్కవారితో మాట్లాడితే వారి నోట్లోకి దోమలు దూరుతున్నాయి అని అన్నారు. కావున ఇప్పటిఅయిన ఇట్టి ప్రభుత్వం ప్రజా ఆరోగ్య సమస్యల మీద దృష్టి సారించాలని కోరుతున్నాము. అలాగే ప్రస్తుతం నియోజకవర్గ పరిధిలో చెరువుల్లో పేరుకుపోయిన గుఱ్ఱపుడెక్క ఆకును రెండు,మూడు రోజుల్లో తొలగించి అనంతరం చుట్టుపక్కల కాలనీల దోమల స్ప్రే చేయించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, సామ తిరుమల రెడ్డి, చెన్నగొని శ్రీధర్ గౌడ్, జగదీష్ యాదవ్, టంగు టూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి, భాస్కర్ సాగర్, గోరిగే ప్రదీప్ తదితర నాయకులు, చుట్టుపక్కల కాలనీ వాసులు, పలువురు వాకర్స్ పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సీ పరీక్షల నేపథ్యంలో 163 బిఎన్ఎస్ సెక్షన్ అమలు

**పరిగి, మార్చి 13 (ప్రజాజ్యోతి) :** పరిగి మండల పరిధిలో నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద శాంతి భద్రతల పరిరక్షణ కోసం 163 బిఎన్ఎస్ సెక్షన్ అమలు చేయాలని అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పరిగి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్, తహశీల్దార్ ఎం. వెంకటేశ్వరి ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు మార్చి 14 నుండి ఏప్రిల్ 13 వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరిగి మండలంలోని అన్ని ఎస్ఎస్‌సీ పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి. పరీక్షా కేంద్రాల ప్రాంగణంలో ఈ నిబంధనలు అమలు చేయనున్నారు. పరీక్షా సమయాల్లో పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమి గూడటం నిషేధించబడిందని తెలిపారు. పరిగి మండలంలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత సబ్ఇన్‌స్పెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## వికారాబాద్‌లో ఎరువుల దుకాణాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**వికారాబాద్ ప్రతినిధి, మార్చి13 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో ఉన్న ఎంఎస్ గుల్షన్ బ్రదర్స్, ఎంఎస్ శ్రీ లక్ష్మీ నారాయణ ఏజెన్సీస్ ఎరువుల దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లో ఉన్న యూరియా, డి.ఏ.పీ, పొటాష్ ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్ తో పాటు విక్రయాల రికార్డులను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలని, ప్రతి విక్రయాన్ని ఈ-పాస్ యంత్రంలో నమోదు చేయాలని దుకాణదారులకు సూచించారు. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం, రెగ్యులర్ ఎడిఏ సందీప్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్



**చేవెళ్ల మార్చి 13 (ప్రజా జ్యోతి):** రైతు భరోసా రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసా రెండో విడత నిధులు ఇప్పటివరకు విడుదల కాకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొన్నదన్నారు. ఎన్నికల ముందు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం పలు హామీలు ఇచ్చిందని, అయితే కనీసం సరైన సమయంలో రైతు భరోసా నిధులు కూడా విడుదల చేయకపోవడం రైతులను మోసం చేయడమేనని విమర్శించారు. రైతులు పంటల సాగుకు, వ్యవసాయ ఖర్చులకు ఈ నిధులపై ఆధారపడుతున్నారని, ఆలస్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ముస్లిం మైనార్టీల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది

ఈద్ కా తుఫాను అందజేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, మార్చి 13 (ప్రజాజ్యోతి) :** ముస్లిం మైనార్టీల పట్ల సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈద్ కా తోఫా కానుకను శుక్రవారం మోతీనగర్ బబ్బుగూడలోని ముస్లిం మహిళలకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతియుత వాతావరణంలో ప్రజల అందరితో కలిసి రంజాన్ ఉత్సవాన్ని జరుపుకుంటున్న ముస్లిం సోదరులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి రాఘవేందర్, మజీద్ కమిటీ సభ్యులు, ఇమ్రాన్, ఇస్మాయిల్, సలీం, నయీం, బకరం బుచ్చయ్య, సుదాకర్ రెడ్డి, సలీం, రాజేష్, శ్రీను, ఇర్ఫాన్, వసీం, గోపాల్ చౌదరి, కమ్మర్ ఉద్దీన్, ఆనంద్ రెడ్డి, కోటిరెడ్డి, గోపాల్ చౌదరి వెంకటేష్ గౌడ్, షకీర్, రంగప్ప, కురువ రాజు, ప్రసాద్, శివ, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా గ్యాస్ సిలిండర్ల నిల్వలు

## రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, మార్చి 13 (ప్రజాజ్యోతి ): ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రంలో ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, నీటిపారుదల, సంబంధిత శాఖల అధికారులతో ఎల్ పి జి సిలిండర్ల నిల్వలు, సాగునీటి ప్రాజెక్టులలో నీటి నిల్వలు, రబీ పంటల సాగు, ధాన్యం కొనుగోలు కార్యాచరణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఈ కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అధికారులు ఆయిల్ కంపెనీలలో ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. జిల్లా స్థాయిలో



ఎల్ పి.జి డీలర్లతో సమావేశం నిర్వహించి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులలో సాగునీటికి, త్రాగునీటికి సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని, సక్రమంగా వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు.
రబీ పంటల సాగులో భాగంగా వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు సాగు చేస్తున్నారని, ఈ క్రమంలో రైతులకు ఇబ్బందులు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పంట మార్పిడి విధానంలో భాగంగా వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని, ఆ దిశగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులకు పంటల సాగుకు అవసరమైన మెలకువలను అందించి పంట దిగుబడి పెంపొందించేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఎల్ పి జి సిలిండర్లపై మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలపై జిల్లాల కలెక్టర్లు వెంటనే స్పందించాలని తెలిపారు. రబీ సీజన్ ధాన్యం కొనుగోలుపై ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, అవసరమైన గోనె సంచుల నిల్వలు, గోదాముల వివరాలు సమర్పించాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో శాఖల వారీగా చేపట్టే కార్యక్రమాలపై ప్రతిరోజు సమీక్షించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో




కరీంనగర్ కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పదో తరగతి పరీక్షలు

### జిల్లా వ్యాప్తంగా 34 పరీక్షా కేంద్రాలు
### 7,317 మంది హాజరు కానున్న విద్యార్థులు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి,మార్చి 13 (ప్రజాజ్యోతి): జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం అధికారులు 34 పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలని విద్యాశాఖ అధికారులు సూచించారు. నిర్ణీత సమయం తర్వాత ఐదు నిమిషాల వరకు మాత్రమే విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి




స్తారు.జిల్లాలో మొత్తం 7,317 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో 3,511 మంది బాలురు, 3,806 మంది బాలికలు ఉన్నారు. పరీక్షా కేంద్రాల్లో డెస్కులు, తాగునీరు, టాయిలెట్లు, ట్యూబ్‌లైట్లు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.పరీక్షల సందర్భంగా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని అధికారులు స్పష్టం చేశారు.
పరీక్షల పర్యవేక్షణ కోసం వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో 34 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 34 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 34 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు, అదనపు డిపార్ట్‌మెంటల్ అధికారులు, స్టేట్ లెవెల్ అబ్జర్వర్లు, కస్టోడియన్ అధికారులను నియమించారు.
ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షల మధ్య ఉన్న విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పరీక్షా సమయానికి ముందే కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.

## పెంబట్ల-కొనాపూర్ బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయాలి

### గ్రామస్తుల ఆందోళన.. హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

బీర్ పూర్, మార్చి 13 (ప్రజా జ్యోతి): సారంగాపూర్ మండలంలోని పెంబట్ల – కొనాపూర్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో జరుగుతున్న జాప్యంపై శుక్రవారం గ్రామస్తులు, ప్రయాణికులు బ్రిడ్జి వద్ద నిరసన చేపట్టారు. అసంపూర్తిగా ఉన్న అప్రోచ్ రోడ్డు పనుల వల్ల రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.





అదే సమయంలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అటుగా వెళ్తున్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గ్రామస్తుల ఆందోళనను గమనించి అక్కడ ఆగారు. నిరసనకారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన వెంటనే స్పందిస్తూ.. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు కాంట్రాక్టర్‌తో ఫోన్లో మాట్లాడారు. పెంబట్ల – కొనాపూర్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. రాయికల్ మండలంలోని రామాజీపేట, మహితాపూర్ బ్రిడ్జిల వద్ద కూడా ఇలాంటి సమస్యలే ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, పనులు త్వరగా పూర్తి చేయిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు తమ ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ

కథలాపూర్, మార్చి 13(ప్రజాజ్యోతి): మండల పరిధిలోని గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు నిర్వహించిన శిక్షణ



కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం నిర్వహించిన ఈ శిక్షణలో గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రజాపాలన, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై అధికారులు సభ్యులకు అవగాహన కల్పించారు. వార్డు సభ్యులు గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చురుకుగా పనిచేయాలని అధికారులు సూచించారు. గ్రామాభివృద్ధికి వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. శిక్షణ అనంతరం సభ్యులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు తమ అనుభవాలను పంచుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్, పంచాయతీ అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది, వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా ముస్తాబాద్‌లో ఘన నివాళులు

ముస్తాబాద్, మార్చి 13 ( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో శాలివాహన యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ కవయిత్రి మొల్లమాంబ (కుమ్మర) జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మొల్లమాంబ సాహిత్య సేవలను స్మరించుకుంటూ ఆమె తెలుగు సాహిత్యానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాలివాహన యువజన కమిటీ సభ్యులు, పట్టణ యువజన సంఘం సభ్యులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వివో భవనాలకు భూమి పూజా

తంగళ్ళపల్లి మార్చి 13 (ప్రజా జ్యోతి): మండేపల్లి గ్రామం లో మహిళా స్వశక్తి సమాఖ్య నూతన భవనాలకు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. గ్రామం లోని ప్రియదర్శిని,శ్రీ చైతన్య,ఉజ్వల మహిళా



గ్రూప్ లకు ఒక్కొకటి 10 లక్షల రూపాయలతో మంజూరు కాగా నేడు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నేరెళ్ళ నరసింహ గౌడ్,సర్పంచ్ సాగర్ గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ చేతుల మీదుగా భూమి పూజా చేయడం జరిగింది. అనంతరం మహిళలందరూ ప్రజా పాలన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు హారికా రెడ్డి,జిల్లా యూత్ నాయకులు మునిగేల రాజు,గ్రామ ఉప సర్పంచ్ మరియు పాలక వర్గ సభ్యులు,సిఏ లు,మహిళా సంఘాల సభ్యులు, అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు గ్రామంలో డ్రై డే కార్యక్రమం – ప్రజలకు అవగాహన

ముస్తాబాద్, మార్చి 13 ( ప్రజా జ్యోతి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం రోజున గ్రామంలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు.



గ్రామంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని నివారించాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండే పాత్రలు, పాత టైర్లు, కుండీలు వంటి వాటిని తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మురికి నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకుంటే దోమల వల్ల వచ్చే వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, గ్రామ కార్యదర్శి నవ్య , ఏఎన్ఎం ప్రమీల , ఆశా వర్కర్లు శైలజ , కర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్సరీ మొక్కల సంరక్షణ కార్యక్రమం

ముస్తాబాద్, మార్చి 13 ( ప్రజా జ్యోతి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం రోజున గ్రామంలోని నర్సరీ వద్ద ఉన్న సుమారు 2000 మొక్కలకు సరిపడా నీరు అందేలా చర్యలు తీసుకున్నారు. అలాగే మొలకలు రాని చోట్ల



మళ్లీ విత్తనాలు వేయడం జరిగింది. గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, గ్రామ కార్యదర్శి నవ్య , వార్డ్ మెంబర్ శరత్ , తుపాకుల శ్రీనివాస్ , పద్మ , సౌమ్య సురేష్ , యాదగిరి గౌడ్ , మారెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట డే కేర్ సెంటర్ లో వృద్ధులకు పండ్లు పంపిణీ

ఎల్లారెడ్డిపేట మార్చ్ 13 ప్రజా జ్యోతి: ఎల్లారెడ్డిపేట మండలంలో కేంద్రంలో తెలంగాణ జాగృతి రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ వరద సతీష్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను స్థానిక ఎల్లారెడ్డిపేట డే కేర్



సెంటర్లో వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో వరద సతీష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భగవంతు ని ఆశీస్సులతో ఎల్లవేళలా క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నానని రాబోయే కాలంలో తెలంగాణలో కొత్త పార్టీ పెడుతుంటే సందర్భంగా కవితక్క గారికి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేస్తూ జాగృతి జిల్లా నాయకులు కదిర భాస్కర గౌడ్ ,బాయికాడ ఆంజనేయులు ,తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి కేంద్రం సందర్శన – 99 రోజుల ప్రణాళికలో క్లీనింగ్ కార్యక్రమం

ముస్తాబాద్, మార్చ్ 13( ప్రజా జ్యోతి ): గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. 99 రోజుల ప్రణాళికలో భాగంగా అంగన్వాడి కేంద్రంలో పరిశుభ్రతను మెరుగుపరచేందుకు క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రం పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు చిన్నారులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, సీడీపీఓ ఉమారాణి , సూపర్వైజర్ , వార్డ్ మెంబర్లు యాదగిరి గౌడ్, శరత్ గౌడ్, అంగన్వాడి టీచర్, అలాగే శ్రీనివాస్ గౌడ్ మరియు నరసింహులు పాల్గొన్నారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేలా అందరూ కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

## చర్లపల్లి లో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

ఎండపల్లి,మార్చి 13, (ప్రజా జ్యోతి) ఎండపల్లి మండలంలోని చర్లపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పడిదం లావణ్య మొగిలి ఆధ్వర్యంలో, పశు వైద్యాధికారిని డాక్టర్ సుప్రియ



సమక్షంలో పశువులకు శుక్రవారం గాలి కుంటు నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారిని డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ,పశువుల ఆరోగ్యం కోసం ముందు జాగ్రత్తగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. వ్యాధి లక్షణాలు,చికిత్స గురించి కూడా ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆలుగం తిరుపతి పశు వైద్య సిబ్బంది,పాలక వర్గం సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## ల్యాబ్ టెక్నీషియన్ ల సేవలు అభినందనీయం

రాయికల్, మార్చి 13 (ప్రజా జ్యోతి) రాయికల్ పట్టణంలోని ప్రపంచ టెక్నీషియన్ దినోత్సవం సందర్భంగా



ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ విధులు నిర్వహిస్తున్న సంతోష్ గౌడ్ ను సామాజిక సేవకులు బత్తిని నాగరాజు చేతుల మీదుగా ఘనంగా శాలువ తో సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్ ల సేవలు అభినందనీయం అని రోగా నిర్ధారణ లో ల్యాబ్ టెక్నీషియన్ ల కీలకంగా మారాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు బోద్దులశివ కుమార్, సంజీవ్ రాచకొండ వెంకటేష్, బాపురపు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి మండలంలో ఎస్సెస్సీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

మేడిపల్లి,మార్చి13 (ప్రజా జ్యోతి ) మేడిపల్లి మండల కేంద్ర పరిధిలోని రెండు పరీక్షా కేంద్రాలలో మార్చి 14, 2026 నుండి ప్రారంభమయ్యే ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాశాఖ అధికారి ఆకుల లక్ష్మీనర్సయ్య తెలిపారు.



పరీక్షలు సజావుగా మరియు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి కేంద్రంలో ఫర్నిచర్, విద్యుత్, సీసీ కెమెరాలు, సీటింగ్ ప్లాన్ ప్రదర్శన, సరిపడ లైటింగ్, ఫ్యాన్లు మరియు తాగునీటి సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రాథమిక సౌకర్యాలు సిద్ధం చేసినట్లు తెలిపారు.అలాగే పరీక్షల నిర్వహణలో పాల్గొనే చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు మరియు ఇన్విజిలేటర్లు తమ విధులను కచ్చితంగా పాటిస్తూ సమయానికి హాజరై పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు మాల్ ప్రాక్టీసులను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకువచ్చి పరీక్షా నియమాలను పాటిస్తూ ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు.

## ఖమ్మంలో మాంగళ్య

# షాపింగ్ మాల్ 30వ శాఖ ఘన ప్రారంభం







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** 2012లో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోంది. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య, ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన ఉనికిని చాటింది. ఈ క్రమంలో ఖమ్మం లో 30 వ శాఖను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ వస్త్ర వ్యాపార రంగంలో దశాబ్దాల అనుభవం తో నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ మూడు రాష్ట్రాల ప్రజలకు విశేష సేవలందిస్తున్న మాంగళ్య యాజమాన్యం పిఎన్ మూర్తి, కాసం నమఃశివాయ బ్రదర్స్ కలిసి కృష్ణార్జునుల లాగా వ్యాపారం చేస్తున్నా వారికి మా ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుతూ త్వరలో తమిళనాడు రాష్ట్రంలో విస్తరించనున్నారని పేర్కొన్నారు,ఆ తర్వాత ప్రముఖ సినీ నటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై, దీప ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, అభిమానులతో సంతోషంగా మమేకమయ్యారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. రిబ్బన్ కటింగ్ అనంతరం నటి శ్రీలీల మాట్లాడుతూ,ఖమ్మం ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుంది" అని అన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున,కాసం కేదారినాథ్,కాసం శివప్రసాద్,పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం అని తెలిపారు. మా స్వంత హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆధునిక మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా డిజైన్ చేసి, వస్త్ర వ్యాపారంలో ముందంజలో కొనసాగుతున్నాం" అని పేర్కొన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్‌లో మహిళలు, పురుషులు,యువత,పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, అలాగే వివాహాలు,శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ మాల్ ప్రారంభంతో ఖమ్మం జిల్లా ప్రజలు ఇకపై పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతంలోనే నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు కొనుగోలు చేయవచ్చు. రూ. 99 నుంచి ప్రారంభమై రూ. 1 లక్ష వరకు ధరల శ్రేణిలో వస్త్రాలు అందుబాటులో ఉండటంతో పాటు, మాంగళ్య ఒక సంపూర్ణ ఫ్యామిలీ షాపింగ్ మాల్ గా ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య షాపింగ్ మాల్, రాబోయే రోజుల్లో ఈ మూడు రాష్ట్రాల్లోనే 9--10 కొత్త ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, భవిష్యత్తులో తమిళనాడు రాష్ట్రానికి కూడా విస్తరించనున్నట్లు డైరెక్టర్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వినియోగదారుల విశ్వాసాన్ని పొందిన మాంగళ్య షాపింగ్ మాల్, పాన్ ఇండియా స్థాయిలో నంబర్ వన్ షాపింగ్ మాల్‌గా నిలుస్తోంది. ఖమ్మం జిల్లా ప్రజలు తమ తమ శుభ కార్యక్రమం ఏది ఉన్న ఒకసారి మాంగళ్య షాపింగ్ మాల్ కు సకుటుంబ సపరివారంగా విచ్చేసి ఒక నూతన షాపింగ్ ఒరవడి సృష్టించాలని యాజమాన్యం తెలిపింది, ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు విశాల్,వరుణ్,కార్తిక్,అరుణ్,పనీత్,సాయి కృష్ణ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదు

### రాష్ట్ర సాగు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని రాష్ట్ర సాగు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్. పి. జి. గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి. ఆర్. అంబెద్కర్ సచివాలయంలో,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్. పి. లు,పోలీస్ కమిషనర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,ఎల్. పి. జి. గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్. పి. జి. డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్. పి. జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం, అక్రమంగా మళ్లించడం, బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు. ఎల్. పి. జి. డిస్ట్రిబ్యూటర్లు ఇదే విధంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు, ఎస్. పి. లు, పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్. పి. జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగదారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని, ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పంటలు ఎండి పోకుండా సాగునీరు సరఫరా పై ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,యాసంగి ధాన్యం సేకరణకు గన్నీ లు, ధాన్యం నిల్వ కు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాల్లో వరి సాగు పెరిగిందని,పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు. రాష్ట్రంలో పామాయిల్ సాగుకు జిల్లాలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో 4.96 లక్షల ఎల్. పి.జి. కనెక్షన్లు ఉన్నాయన్నారు. ఆదేశాల మేరకు అన్ని చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో 2.48 లక్షల ఎకరాల్లో వరి సాగు ఉందని, సాగునీరు సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని అన్నారు. ధాన్య సేకరణ సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. సాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఇర్రిగేషన్ ఎస్ఇ లు ఎం. వెంకటేశ్వర్లు,వాసంతి, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, ఇర్రిగేషన్ ఇ ఇ అనసీయ, హార్టికల్చర్ అధికారిణి అనిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన గౌసిద్దీన్



**కారేపల్లి,మార్చి 13, ప్రజా జ్యోతి:** రంజాన్ పండగను ను పురస్కరించుకొని సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన మైనార్టీ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్ పేద ముస్లిం కుటుంబాలకు శుక్రవారం రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని,అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసంలో మతసామరస్యానికి ప్రతీక,మత సామరస్య భావం పెంపొంది,ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ ఆరాధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని,ఆర్థిక ఇబ్బందుల కారణంగా చాలా మంది నిత్యావసర సరుకుల సేకరణకే ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తోందని వాపోయారు. అటువంటి వారికి కొంత ఉపశమనం కలిగించేలా తాను వివిధ రకాల నిత్యావసర సరుకులు గల కిట్లును అందజేస్తున్నామన్నారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి. ఖలీల్ ఉల్లా ఖాన్,మోషిన్, షేక్ సద్దాం, షేక్ అజార్,షేక్ పేరోజ్, షేక్ ముస్తాన్, ఎండి రియాజ్,షేక్ ఫకీరమ్మ,షేక్ అబ్దుల్ వాహబ్,షేక్ తోహిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో గ్రాఫర్‌కు ఆర్థిక సాయం అందజేత



**రఘునాథపాలెం ప్రజాజ్యోతి** ఖమ్మం టౌన్ ఫోటోగ్రాఫర్,రోడ్డు ప్రమాదంలో ఫోటోగ్రాఫర్ యూనియన్ సభ్యుడు రాము,వ్యక్తికి యాక్సిడెంట్ అయ్యి ఫేస్ కి సర్జరీ చేయటం కోసం అతని ఆర్థిక పరిస్థితి బాగా లేనందువల్ల ఫోటోగ్రాఫర్లు వారి వంతుగా తోచనా సహాయంతో ఫోన్ పే ద్వారా మిత్రులందరినీ సహాయం కోసం అర్థించడం జరిగింది... జమ చేసినటువంటి తోటి ఫోటోగ్రాఫర్ కి ఆపద అనే తెలియగానే సకాలంలో స్పందించి, సహాయం చేయడం జరిగింది. రాము సర్జరీ అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం 66000 వేల రూపాయలు ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ సంఘం ఐక్యతతో సహాయం పెద్ద మనసుతో స్పందించి సహాయం చేసిన ఫోటోగ్రఫీ మిత్రులు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అండగా ఉంటారని. ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ది ఫోటోగ్రాఫర్లు ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసుకుంటూ ఆపదలో ఉన్న తోటి ఫోటోగ్రాఫర్లను ఆదుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకట .కోశాధికారి తిరుపతిరావు ఖమ్మం జిల్లా గౌరవ సలహాదారులు రఘు, టౌన్ అధ్యక్షులు శ్రీనివాసరావు ,సుధాకర్ రావు బండారి శేషగిరి,(ఖమ్మం టౌన్ సలహాదారులు)తిరుపతి రావు ఫోటోగ్రాఫర్ మిత్రులు పాల్గొన్నారు.

### బొడ్రాయి మరియు ముత్యాలమ్మ

## అమ్మవారి బోనాల పండుగకు

### హాజరైన మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ



**కామేపల్లి ప్రజాజ్యోతి** కామేపల్లి మండలంలోని ముచ్చర్ల గ్రామపంచాయతీలో గల బొడ్రాయి మరియు ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగకు హాజరైన శ్రీమతి బానోతు హరిప్రియ నాయక్ మరియు ముచ్చర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ జాటోతు లూసి ముచ్చర్ల గ్రామంలో బొడ్రాయి ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ ప్రజల సహకారంతో భారీ ఎత్తున బోనాల పండుగను జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ప్రజలు ముఖ్యంగా ఆడవాళ్ళు అధిక సంఖ్యలో పాల్గొని పండగను ఘనంగా బోనాలనుఅమ్మవారికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజించడం జరిగింది మరియు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు మరి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్లీం మహిళలకు చీరలు పంపిణీ చేసిన కొనకళ్ళ సుధ



**సత్తుపల్లి మార్చి13(ప్రజా జ్యోతి)** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని,సత్తుపల్లి లోని గాంధీనగర్ కాలనీలో పేద,వృద్ధ మహిళలకు సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ కొనకళ్ళ సుధారాణి శుక్రవారం 60 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధ మహిళ లు చీరలు కొనుక్కో లేని స్థితిలో సాధారణంగా ఉంటుంటారు, కాబట్టి పండుగకు తమ ట్రస్ట్ తరపున చీర ఇస్తే వారికి కాస్తంత సంతోషాన్ని అందించిన వారము అవుతాము అని అన్నారు. పేద వృద్ధ మహిళలంతా సుధారాణికి కృతజ్ఞతలు తెలిపారు.

### సఫాయిలు మున్సిపాలిటీని

## నిత్యం పరిశుభ్రంగా ఉంచాలి

– చైర్ పర్సన్ చంద్రకళ

**ఖమ్మం వైరా: మార్చి 13 ప్రజాజ్యోతి** వైరా మున్సిపాలిటీలో సఫాయి కార్మికులు తమ సొంత పనిలాగా ప్రతి వార్డుని పరిశుభ్రంగా ఉంచాలని, పురపాలక చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ పారిశుద్ధ కార్మికులకు సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా కార్మికుల పాత్ర ప్రధానమైనదని ఆమె అన్నారు. సఫాయిలు అశ్రద్ధ చేయకుండా తమ విధులను శ్రద్ధతో నిర్వహించాలని కోరారు. రోడ్ల శుభ్రతతో పాటు డ్రైనేజీల మురికిని శుభ్రం చేయడంలో సఫాయి కార్మికులు ఎంతో శ్రమించి పనిచేయాలని తెలిపారు. మున్సిపాలిటీని ప్రతిరోజు శుభ్రంగా ఉంచుతు, ఏ వార్డులో కూడా నిర్లక్ష్యం చేయకూడదన్నారు. కేటాయించిన సమయాన్ని వృధా చేయకుండా తమ విధులను నెరవేర్చాలని అన్నారు. తమ వృత్తిని ఇష్టంగా కష్టపడి పనిచేసే కార్మికులను గుర్తిస్తామని, భవిష్యత్తులో వారికి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. గతంలో తాము ఎంత కష్టపడ్డా తగిన గుర్తింపు రాలేదని కొంతమంది కార్మికులు వాపోయారు. అందుకు బదులుగా తన పాలనలో కచ్చితంగా కార్మికులకు ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. డాక్టర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ, కార్మికుల కష్టసుఖాల్లో అండగా ఉంటామని తెలిపారు. పురపాలక పరిశుభ్రతకి కార్మికులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గురులింగం, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వీరన్న, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

### సఫాయిలు మున్సిపాలిటీని

## నిత్యం పరిశుభ్రంగా ఉంచాలి

– చైర్ పర్సన్ చంద్రకళ



**ఖమ్మం వైరా: మార్చి 13 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీలో సఫాయి కార్మికులు తమ సొంత పనిలాగా ప్రతి వార్డుని పరిశుభ్రంగా ఉంచాలని, పురపాలక చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ పారిశుద్ధ కార్మికులకు సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా కార్మికుల పాత్ర ప్రధానమైనదని ఆమె అన్నారు. సఫాయిలు అశ్రద్ధ చేయకుండా తమ విధులను శ్రద్ధతో నిర్వహించాలని కోరారు. రోడ్ల శుభ్రతతో పాటు డ్రైనేజీల మురికిని శుభ్రం చేయడంలో సఫాయి కార్మికులు ఎంతో శ్రమించి పనిచేయాలని తెలిపారు. మున్సిపాలిటీని ప్రతిరోజు శుభ్రంగా ఉంచుతు, ఏ వార్డులో కూడా నిర్లక్ష్యం చేయకూడదన్నారు. కేటాయించిన సమయాన్ని వృధా చేయకుండా తమ విధులను నెరవేర్చాలని అన్నారు. తమ వృత్తిని ఇష్టంగా కష్టపడి పనిచేసే కార్మికులను గుర్తిస్తామని, భవిష్యత్తులో వారికి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. గతంలో తాము ఎంత కష్టపడ్డా తగిన గుర్తింపు రాలేదని కొంతమంది కార్మికులు వాపోయారు. అందుకు బదులుగా తన పాలనలో కచ్చితంగా కార్మికులకు ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. డాక్టర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా చైర్మన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ, కార్మికుల కష్టసుఖాల్లో అండగా ఉంటామని తెలిపారు. పురపాలక పరిశుభ్రతకి కార్మికులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గురులింగం, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వీరన్న, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి కథనానికి స్పందన

చెత్త సేకరణ ట్రాక్టర్‌కు సౌండ్ సిస్టం ఏర్పాటు



**అన్నపురెడ్డిపల్లి, మార్చి 13, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి గ్రామంలో చెత్త సేకరణ ట్రాక్టర్‌కు సౌండ్ సిస్టం లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఇటీవల ప్రచురితమైన ప్రజా జ్యోతి కథనానికి పంచాయతీ అధికారులు స్పందించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది వెంటనే చర్యలు తీసుకుని చెత్త సేకరణ ట్రాక్టర్‌కు సౌండ్ సిస్టంను ఏర్పాటు చేశారు. గ్రామంలో ప్రతి రోజు చెత్త సేకరణ సమయంలో ప్రజలకు ముందుగా సమాచారం చేరే విధంగా ట్రాక్టర్‌లో సౌండ్ సిస్టం అమర్చారు. దీంతో ట్రాక్టర్ గ్రామంలో తిరిగే సమయంలో ప్రజలకు సమాచారం చేరి తడి, పొడి చెత్తను వేరు చేసి అందించేందుకు వీలు కలుగుతోంది. ప్రజా జ్యోతి పత్రికలో వచ్చిన కథనం అనంతరం అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించడంతో గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై చెత్త సేకరణ కార్యక్రమం సక్రమంగా కొనసాగుతుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# గ్యాస్ కొరత లేదు

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72శాతం బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యాసంస్థలకు,వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్టిబ్యూట్రర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం



వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్టిబ్యూట్రర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం



మొదటిపేజీ తరువాయి..

ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి. ప్రపంచ పరిణామాలు, పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏమైనా తప్పులు చేస్తే సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం అని బిఆర్ఎస్‌ను ఉద్దేశించి అన్నారు. మూసీ, ఈసీ సంగమ స్థానం లంగర్ హౌస్ వద్ద బాపూ ఘాట్‌ను పర్యాటక కేంద్రం చేస్తాం అన్నారు. కృష్ణా, గోదావరి జలాలతో ప్రజల దాహార్తి తీర్చాలని ప్రయత్నించాం. గోదావరి జలాలు 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టామని అన్నారు. మూసీలో నిరంతరం 2.5 టీఎంసీల గోదావరి జలాలు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నాం. మిగతా 17.5 టీఎంసీల గోదావరి జలాలతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేయత్నం చేస్తున్నాం. ఎంతో ఘనమైన మూసీ చరిత్ర కాలగర్భంలో కలిసిపోతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను కాలగర్భంలో కలిపేద్దామా అని ప్రశ్నించారు. మేం చేపడుతున్న ప్రాజెక్టు ఎవరికీ వ్యతిరేకం కాదు. పాతబస్తీలో మెట్రో, రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అభివృద్ధి పనుల కోసం రూ. వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ నగరంలోని చెరువులను పునరుద్ధరిస్తున్నాం. అందుకు ప్రజలు మాకు ఘన స్వాగతం పలుకుతున్నారు. మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నవాళ్లు.. మూసీ పక్కన నివసిస్తారా? అలాంటి వాళ్లకు కంటెయినర్ హౌస్‌లు ఇస్తా.. అక్కడ నివసిస్తారా? మూసీకి వరదలొస్తే వేలాదిమంది నిరాశ్రయులవుతున్నారు. నీళ్లు ప్రవహించే ప్రాంతాలను మనం ఆక్రమించుకోవడం వల్లే వరదలొస్తున్నాయి. మూసీ ప్రక్షాళన చేయకపోతే నల్గొండ ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. భవిష్యత్ తరాలకు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. వారి బాధల్ని కూడా పరిగణలోకి తీసుకొని ప్రాజెక్టుపై ముందుకు వెళ్తున్నాం. దీనికి అందరి సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు.మూసీ ప్రాజెక్టుపై కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రజల్ని ఆందోళనకు గురి చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మరికొందరు అసంపూర్తి సమాచారంతో తప్పుడు ప్రచారం చేశారన్నారు. ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఇతర దేశాలు వేగంగా అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని తెలిపారు. మనం కూడా అభివృద్ధి వైపు పయనించాలనే మూసీ పునరుజ్జీవం చేస్తున్నట్లు సీఎం రేవంత్ వివరించారు. ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం ఇచ్చారన్నారు. వారికి తాము కాపాలదారులుగా ఉంటామని స్పష్టం చేశారు. సింగపూర్, దుబాయ్, లండన్, సియోల్ నగరాలలో తాను పర్యటించానని చెప్పారు. మనకు ఏం అవసరమో అక్కడ స్టడీ చేసి వచ్చామన్నారు. నదీ పరీవాహక ప్రాంతాల్లోనే ఆర్థిక వ్యవస్థ విరాజిల్లిందన్నారు. గొప్ప నగరం హైదరాబాద్‌ను నిజాం రాజులు మనకు అందించారని తెలిపారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని చెప్పారు. మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. తమకు పొలిటికల్ డిఫరెన్స్ ఉండొచ్చు.. కానీ పొలిటికల్ పెరాలసిస్ లేదని కుండబద్దలు కొట్టారు. మూసీ పునరుజ్జీవనాన్ని బీఆర్ఎస్, బీజేపీలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వ్యతిరేకించడం కాదు.. ఎలా చేద్దామో సలహా ఇవ్వండంటూ ఆయా పార్టీల అధినేతలు, అగ్రనేతలకు సీఎం రేవంత్ సూచించారు. మీ సలహాలు స్వీకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూ అభివృద్ధి జరగొద్దా? అని ఆయా పార్టీల నేతలకు సీఎం రేవంత్ ఈ సందర్భంగా చురకలంటించారు. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టుల్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. పాలసీలు, వర్కింగ్ స్టైల్ మార్చుకున్నామని చెప్పారు. కొద్దిమంది ముఖ్యమంత్రులే ప్రజలకు గుర్తున్నారని పేర్కొన్నారు. వారు వేసిన పునాదులే అలా గుర్తుంచుకునేలా చేశాయని చెప్పారు. ఎంతసేపు రంగారెడ్డి జిల్లా గురించే ఆలోచిస్తున్నారన్నారు. నల్గొండ జిల్లా గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించారు. మేం తెచ్చే ప్రాజెక్ట్ ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. బుల్‌డోజర్లతో కూల్చేస్తున్నారని అంటున్నారని చెప్పారు. అవి చదువుకున్నవాళ్లు మాట్లాడే మాటలా అని ప్రతిపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టును అడ్డుకునే వాళ్లు మూడు నెలలు అక్కడ నివసిస్తారా? అంటూ ప్రతిపక్ష పార్టీలకు చెందిన అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కన్యాకుమారి లాగా బాపూఘాట్ కూడా రెండు నదుల సంగమం అని ఎంతమందికి తెలుసునని ప్రశ్నించారు. గోదావరి జలాల్లో 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టినట్లు తెలిపారు. గాంధీ విగ్రహానికి సుమారుగా రూ.75 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ వాళ్లు అంబేద్కర్ విగ్రహానికి కోట్లు ఖర్చు చేస్తే తాము వ్యతిరేకించలేదని సీఎం రేవంత్ చెప్పారు.

**భారతి బిల్డర్స్ సంస్థకు రూ. 4,74,17,729కోట్ల**

# భారీ జరిమానా

మొదటిపేజీ తరువాయి..

అవసరం లేదని అథారిటీ స్పష్టం చేసింది. బాధితులు చెల్లించిన పూర్తి మొత్తాన్ని తెలంగాణ రియల్ ఎస్టేట్ రూల్స్–2017 (రూల్ 15) ప్రకారం వడ్డీతో కలిపి 60 రోజుల్లో వాపసు చేయాలని ఆదేశించింది. ఈ ప్రాజెక్టు అభివృద్ధిలో భాగస్వాములైన మరో శ్రీ భారతి అనే సంస్థను సైతం ప్రమోటర్లుగా పరిగణిస్తూ, ఈ సంస్థలన్నీ ఉమ్మడిగా ఈ నగదును చెల్లించాలని తీర్పునిచ్చింది. ఈ వ్యవహారంలో చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను భారతి బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను 'డిఫాల్టర్ ప్రమోటర్'గా ప్రకటించడమే కాకుండా, రూ. 3,55,63,297 భారీ జరిమానాను కూడా విధించింది. గతంలో ఇవే ఉల్లంఘనలకు సంబంధించి విధించిన రూ. 1,18,54,432 కోట్ల జరిమానాకు ఇది అదనమని పేర్కొంది.రెరా రిజిస్ట్రేషన్ లేని ప్రాజెక్టులలో 'ప్రీ–లాంచ్' ఆఫర్లు లేదా స్కీమ్‌లు చట్టం ప్రకారం పూర్తిగా నిషేధమని, అటువంటి పథకాల్లో పాల్గొనవద్దని కొనుగోలుదారులను తెలంగాణ రెరా హెచ్చరించింది. ఇటువంటి స్కీమ్‌ల ద్వారా రియల్ ఎస్టేట్ చట్టం ద్వారా లభించే కీలక రక్షణలను కొనుగోలుదారులు కోల్పోతారు. ముఖ్యంగా, రిజిస్ట్రేషన్ లేని ప్రాజెక్టు నిర్మాణంలో అథారిటీ పర్యవేక్షణ ఉండదు. ఎ÷–లానింగ్ అథారిటీ వద్ద ప్రాజెక్టు విస్తీర్ణంలో 10? విస్తీర్ణాన్ని మార్టిగేజ్ (తనఖా) చేయడం ద్వారా లభించే నియంత్రణ రక్షణలు, మరియు రెరా రిజిస్టర్డ్ ప్రాజెక్టులకు వర్తించే 'ఎస్క్రో' ప్రత్యేక బ్యాంకు ఖాతా నిబంధనల వంటి ఆర్థిక భద్రతలను కూడా కొనుగోలుదారులు పొందలేరని పేర్కొన్నది. అందువల్ల, కొనుగోలుదారులు ఏదైనా లావాదేవీ చేసే ముందు, సదరు ప్రాజెక్టు యొక్క రిజిస్ట్రేషన్ ను అధికారిక పోర్టల్ లో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని అథారిటీ స్పష్టం చేసింది.

# మూసీ ప్రక్షాళనకు ముందే పేదలను ఖాళీ చేయిస్తారా

మొదటిపేజీ తరువాయి..

పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, మూసీ పేరిట రేవంతు చేస్తున్న లూటిఫికేషన్ కు మాత్రమే వ్యతిరేకమని ,సుందరీకరణ పేరిట వేలాది మందిని నిరాశ్రయులుగా చేస్తుండటానికి వ్యతిరేకమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో మొదట మూసీ బ్యూటిఫికేషన్ కు శ్రీకారం చుట్టామని, రూ. 4వేల కోట్లతో 32 ఎస్టీపీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, గోదావరి నీళ్లను తెచ్చి మూసీలో పోసి శుద్ది చేయాలనీ ప్రణాళికలు వేశామని వెల్లడించారు. ఇవాళ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు చూస్తే తుగ్లన్ పాలన గుర్తుకు వస్తున్నదని ఆరోపించారు. కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి పథంలో నడిపిస్తే.. రేవంతు తన తుగ్లక్ పాలనతో అధోగతి పాలు చేస్తున్నడని దుయ్యబట్టారు. . ఒకసారి మూసీ సుందరీకరణ అంటడు, మరోసారి మూసీ ప్రక్షాళన అంటడు, ఇంకోసారి మూసీ పునరుజ్జీవం అంటడు. పూటకో పేరు మార్చుతూ, రోజుకో చోట ప్రజల ఇండ్లు కూల్చే హక్కు మీకు ఎవరు ఇచ్చారని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.

## శ్రీరామనవమి వేడుకల ఆహ్వాన పత్రాలు ఆవిష్కరించిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి , మార్చి 13,ప్రజాజ్యోతి : భద్రాచలంలో ఈ నెల 27, 28 తేదీలలో నిర్వహించనున్న శ్రీసీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగమైన శ్రీరామనవమి, స్వామివారి పట్టాభిషేక మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలు, కరపత్రాలు మరియు వాల్‌పోస్టర్లను రాష్ట్ర దేవాదాయ శాఖ



మంత్రి కొండా సురేఖ శుక్రవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భద్రాచలం దేవస్థానం వేద పండితులు మంత్రికి వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లు, ఆహ్వాన కరపత్రాలను మంత్రి ఆవిష్కరించారు.

అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ శ్రీరామనవమి ఉత్సవాలకు దేశం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, భద్రాద్రి దేవస్థానం ఈవో కె. దామోదర్‌రావు, ఏఈవో భవానీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నా అనే పదానికి "జీజుల మల్లేశం" నిలువెత్తు నిదర్శనం..!

సంగెం,మార్చి13(ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు సంగెం గ్రామ మాజీ అధ్యక్షుడు జీజుల మల్లేశం శుక్రవారం రోజున స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే



టి.రాజేశ్వర్ రావు,వరంగల్ జిల్లా మాజీ జిల్లా అధ్యక్షుడు దొంతి దేవేందర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి మల్లేశం పార్ధివాదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడొద్దు అండగా ఉంటామని తెలిపారు.పరామర్శించిన వారిలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి(సి.యం),ఎల్గూర్ రంగంపేట గ్రామ సర్పంచ్ బెజ్జంకి శేషాద్రి,నాయకులు చేరాలు,రాజు,నరేష్, కుమారస్వామీ,తదితరులు ఉన్నారు

## గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరా

**ఇక్కట్లు లేకుండా.. బ్లాక్ మార్కెట్ జరక్కుండా చర్యలు**

**పెట్రో డీలర్లతో సిఎస్ రామకృష్ణారావు సమీక్ష**

హైదరాబాద్,మార్చి13(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో గృహ వినియోగదారులకు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల పంపిణీలో ఇబ్బంది లేకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్యాస్ కంపెనీలను సిఎం రామకృష్ణారావు ఆదేశించారు. రోజువారి సమీక్ష, బ్లాక్ మార్కెటింగ్ లేకుండా చర్యలు, డిస్టిబ్యూటరీలు, ఏజెన్సీల దగ్గర పోలీస్ నిఘా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇంధన నిల్వలు, గ్యాస్ వినియోగదారులకు పంపిణీ, ప్రస్తుత పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.



రామకృష్ణారావు శుక్రవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు, సివిల్ సప్లై విభాగం అధికారులతో సమీక్ష చేశారు. మావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ సరఫరా, నిల్వలు, రవాణా వ్యవస్థ, భవిష్యత్ అవసరాలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో 1.29 కోట్ల గృహ వినియోగదారుల కనెక్షన్లు ఉన్నాయని, ప్రస్తుత డిమాండ్ కు సరిపడా నిల్వలు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఆసుపత్రులు, ప్రభుత్వ హాస్టళ్లు కు డిమాండ్ మేరకు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. గృహ వినియోగదారులకు ఎల్పీజీ సిలిండర్ల సరఫరా విషయంలో ఎలాంటి ఆందోళన చేందాల్సిన అవసరం లేదని ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, శాఖ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 810 డిస్టిబ్యూటరీ కేంద్రాలు ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరా చేస్తున్నాయని అన్నారు. వినియోగదారులకు సకాలంలో డెలివరీ జరిగేలా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చర్యలు తీసుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమయానికి సరఫరా అందేలా సంబంధిత శాఖలతో సమన్వయం పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ వాసులకు మరో అర్బన్ పార్క్


మొదటిపేజీ తరువాయి..

ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న న్యాయ పోరాటానికి తెరదించుతూ, ఆమన్‌గల్ డివిజన్ పరిధిలోని గుర్రంగూడ అటవీ భూములను 'రిజర్వ్ ఫారెస్ట్'గా మారుస్తూ తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నగర పర్యావరణానికి పెద్ద పీట వేయనుంది. సుమారు 424 ఎకరాల 31 గుంటల భారీ విస్తీర్ణంలో ఈ అటవీ భూభాగం విస్తరించి ఉంది. తెలంగాణ ఫారెస్ట్ చట్టం–1967లోని సెక్షన్ 15 ప్రకారం.. పర్యావరణ, అటవీ శాఖ ఈ హోదాను కల్పించింది. ఈ భూముల్లోని సాహెబ్‌నగర్ కలాన్ గ్రామానికి చెందిన 102 ఎకరాలపై సుదీర్ఘ కాలంగా కోర్టులో వివాదం నడిచింది. దీనిని 'సాహెబ్‌నగర్ కలాన్ కేసు'గా పిలుస్తారు. చివరకు సుప్రీంకోర్టు అటవీ శాఖ వాదనను సమర్థిస్తూ తీర్పు ఇవ్వడంతో ఆక్రమణదారుల నుంచి ఈ భూమికి విముక్తి లభించింది. నగరం కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్న తరుణంలో? ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించే 'గ్రీన్ లంగ్ స్పేస్'గా దీనిని తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది. పర్యాటకుల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ కుటుంబాలతో కలిసి వారాంతాల్లో సమయాన్ని గడిపేలా విశ్రాంతి ప్రదేశాలు, చిన్నారుల కోసం ప్లే ఏరియాలు రానున్నాయి. అడవుల ప్రాముఖ్యతను వివరించేలా నాలెడ్జ్ సెంటర్లను ఇక్కడ నిర్మించే అవకాశం ఉంది. రిజర్వ్ ఫారెస్ట్ హోదా రావడం వల్ల ఇక్కడ ఉన్న స్థానిక వృక్ష సంపద, జీవవైవిధ్యానికి చట్టపరమైన రక్షణ లభిస్తుంది. ఇకపై ఇక్కడ ఎలాంటి అనధికారిక నిర్మాణాలు లేదా ఆక్రమణలకు తావు ఉండదు. హైదరాబాద్ చుట్టుపక్కల ఇప్పటికే ఉన్న గజ్వేల్, శామీర్‌పేట వంటి అర్బన్ పార్కుల తరహాలోనే.. గుర్రంగూడ పార్క్ కూడా బిఎన్ రెడ్డి నగర్, హస్తినాపురం, సాగర్ రోడ్ ప్రాంతాల వారికి ప్రధాన పర్యాటక కేంద్రంగా మారనుంది.

## ట్రిపుల్ ఐటి ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

కోర్సుల్లో ప్రవేశాల షెడ్యూల్‌ను ఆర్జీయూకేటీ బాసర వీసీ గోవర్ధన్ శుక్రవారం విడుదల చేశారు. దీని ప్రకారం.. మార్చి 16న నోటిఫికేషన్, మార్చి 18 నుంచి మే 10వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తుల పక్రియ కొనసాగనుంది. అర్హులైన అభ్యర్థులు టీజీఆన్‌లైన్ సెంటర్లు/మీసేవ/యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రొవిజినల్ జాబితాను మే 30న ప్రకటించి తొలి విడత కౌన్సెలింగ్‌ను జూన్ 5న నిర్వహించనున్నట్లు వీసీ తెలిపారు. ఈ షెడ్యూల్ విడుదల కార్యక్రమంలో ఓఎస్‌డీ ప్రొఫెసర్ ఈ. మురళీ దర్శన్, ప్రవేశాల కన్వీనర్ శీలం శేఖర్, కో-కన్వీనర్ బండి హరికృష్ణ, అసోసియేట్ డీన్‌లు డా.మహేష్, డా. విఠల్, డా.దేవరాజ్, సునీత తదితరులు పాల్గొన్నారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967